మహాకాలుని నిర్ణయానుసారం జరుగుతున్న ఈ దేవ సంస్కృతి దిగ్విజయ యాత్రలో పాలువంచుకోవాలనే ఆర్తి కలిగిన ప్రతి వ్యక్తి తమ జీవితాలను యజ్ఞమయము చేసుకొనుటయే గాక, తమ పరిధిలోకి వచ్చే బంధు మిత్ర వర్గములో కూడా యజ్ఞమయ జీవితాన్ని జీవించమని ప్రేరణ నివ్వాలి. దీని కొరకు యజ్ఞము అనే పదము యొక్క కర్మకాండపరమైన అర్థము గాక, ఆ పదము వెనుక ఉన్న ఋషుల దర్శనాన్ని అర్థము చేసుకోవాలి.

యజ్ఞము అనే పదము మూడు అర్థాలలో ఉపయోగించబడుచున్నది. 1. దేవ పూజనము, 2. సంగతీకరణము. 3. దానము. అనగా ఆదర్శాలను జీవితములో నింపుకుంటూ, ఆ ఆదర్శాలకు అనువైన ప్రదేశాలతో, వ్యక్తులతో సంగతీకరణము చెందుతూ, తద్వారా లభించిన శక్తిసామర్థ్యాలను తనకంటే తక్కువ స్థాయిలో ఉన్న వారికి పంచి పెడుతూ జీవించటము. ఇదే ఋషులు చెప్పిన యజ్ఞమయ జీవితము. పై మూడు భావనలు లేకుండా జరిగే ఏ ఆధ్యాత్మిక కర్మకాండయైన కాలయాపన, అనవసరమైన మానసిక క్షోభకు కారణమౌతుంది.

- డా॥ ఎం. శ్రీరామకృష్ణ

## *Printed Book Packet*

*To*

mission R.K
...d.
Phone: 23334474

Printed & Published by Editor, P. Sita Ramudu,
Swarna Yugam, Gayatri Building Constructions,
Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.

# స్వర్ణ యుగము

సంపుటి - 1 మే 1997 సంచిక - 4

## భగవాన్ శంకర భగవత్పాదులు



శ్రుతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం।
నమామి భగవత్పాద శంకరం లోక శంకరం ॥

రూ 10-00

Mission R.K
SSC-Hyderabad.
Phone: 23334474

# విషయ సూచిక

1. ఆర్.కె. లెటర్

2. గోవర్థనగిరి ఉత్థాన శిబిరము

3. దేవమాత గౌతమి సమాఖ్య - లక్ష్యము, ఉద్దేశ్యము

4. ఉపాసన, సాధన, ఆరాధన

5. ఆలోచనా విధానములోని మార్పు పరిస్థితులను మారుస్తుంది

6. 21వ శతాబ్ది ఎలా ఉండాలి?

7. కామధేనువు - కల్పవృక్షము - పరసువేది

8. ప్రాణవంతులైన ప్రతిభావంతులకై అన్వేషణ

9. ప్రతిభయొక్క బీజాంకురములు ప్రతి ఒక్కరిలోను ఉన్నాయి.

*From :-* ☏ 231755.
P. SITA RAMUDU,
8-3-7, R.T.C. Depot Back Road,
BHIMAVARAM

శాశ్వత సభ్యత్వ చందా రూ. 40/-లు ఎం.ఓ. ద్వారా
**పి. సీతారాముడు**
ఎడిటర్, స్వర్ణయుగము
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202 :: ప॥గో॥ జిల్లా.

## మహాకాలునకు సమర్పణ చేసిన సాధకులకు

హైద్రాబాద్ కేంప్
బేగంపేట.
తే. 7-4-97
సమయం 10.30 ని॥లు

...rabad.
Phone: 23034474

ఆధ్యాత్మిక ముసుగులో ఈనాడు ప్రచారంలో ఉన్న ప్రచ్ఛన్న భౌతికతకు స్వస్తి చెప్పే కాలము ఆసన్నమైనది. ఆధ్యాత్మికత పేరుతో ప్రచారంలో నున్న అనేక సంఘటనలు అనుభూతులు జాగ్రత్తగా పరిశీలిస్తే వాటిలో ఆధ్యాత్మికతకాక భౌతిక లాలనల తృప్తి మాత్రమే కన్పిస్తుంది.

నిజమైన ఆధ్యాత్మికత పూర్తిగా అంతరించకముందే దానిని ప్రజల ముందు పెట్టకపోతే "భారతీయత" తన అసలైన సిసలైన వారసత్వాన్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదముంది..

వైజ్ఞానికులు ప్రకృతిలోని జడ పదార్థాలు, శక్తుల యొక్క నియమాలను అవగాహన చేసుకుని, ఆ నియమాలకు అనుగుణ్యంగా తమ క్రియాకలాపాలను రూపొందించుకుంటారు. వారు ప్రకృతిలోని శక్తులుకాని, పదార్థాలు కాని తమ ఇష్టానుసారము ప్రవర్తించాలని కలలో కూడా అనుకోరు. ఆధ్యాత్మికత అనగానే, సమస్త సృష్టికి నియామకమైన అద్భుతశక్తి అసలు దాని నియమాలు తెలియని దాని గురించి ఏవిధమైన అవగాహన లేని వ్యక్తి కూడ "అది" పాత్రత లేని, అర్హతలేని, జంతుస్థాయికికూడ దిగజారిన తన ఇంద్రియ లిప్స తృప్తి కొరకు ఉపయోగపడుతుందని అనుకుంటే ఆ మూర్ఖత్వాన్ని ఏమనుకోవాలి?

అందువల్ల మన ప్రాచీన ఋషులు, భక్తులు, నేటి గురువులు అందిస్తోన్న టువంటి ఆధ్యాత్మిక విజ్ఞాన నియమావళిని కూలంకషంగా అర్థము చేసుకొని, దానిని ఉపయోగించుకొనే విధానాన్ని అర్థము చేసుకొని నేటి వైజ్ఞానికుల వలె ప్రయోగశాలలో సామూహిక ప్రయోగాలు జరిపి ఆ ప్రయోగ ఫలితాలను సమస్త మానవాళికి అందజేయాలనే ఆవేదన ఉన్నవారికి మా ఆహ్వానము.

ఆధ్యాత్మిక విజ్ఞానములో సామూహిక ప్రయోగాలు జరుపదలచినవారు ప్రయోగశాలలు నిర్మించుకోవాలి. ప్రయోగశాలలోని అన్ని పరికరములు పరిపూర్ణమైనటువంటి వర్కింగ్ కండిషన్‌లో ఉన్నప్పుడే జరిపిన ప్రయోగాలు Reproducible ఫలితాలను ఇవ్వగలుగుతాయి. లేకపోతే ఒక ప్రయోగశాలలోని ఫలితాలను వేరొక ప్రయోగశాలలో పొందలేము. ఇంతకీ ఆధ్యాత్మిక విజ్ఞాన ప్రయోగశాల అనగానేమి? మానవ శరీరమే! ఈ మానవ శరీరము అనే ప్రయోగశాలలో ఉన్న 24 తత్వాలు. షోడశ కళలు పరిపూర్ణమైన వర్కింగ్ కండిషన్‌లో ఉండక పోతే ఆ శరీరము ద్వారా జరిపిన ఆధ్యాత్మిక క్రియాకలాపాల ద్వారా వచ్చిన విలువలు ప్రామాణికము (Authentic) కాజాలవు.

ప్రామాణికమైన వేద వాఙ్మయము, అపౌరుషేయము, సనాతనము, శాశ్వతము, నిత్యనూతనము. మంత్రద్రష్టాఋషులు అందించిన వేదాలను తిరిగి మనము అర్థము చేసుకోవాలి, అంటే మన శరీరాలు కూడ ఋషుల శరీరాలవలె పరిపూర్ణమైన సంతులన (Harmony) పొంది ఉండాలి. దాని కొరకు చేసే ప్రయత్నాలే ఋషులు అందించినటువంటి 48 సంస్కారాలు. మెల్లిమెల్లిగా ఈనాడు 16 సంస్కారాలు మాత్రమే నామ మాత్రంగా మిగిలాయి. సంస్కారాల ద్వారా సంస్కరింపబడిన వ్యక్తులు కనిపించుట లేదు. కారణమేమిటంటే సంస్కారాలలో ఉపయోగించే అగ్ని విద్యను భౌతిక అగ్నిగా రాజేస్తున్నాము తప్ప దానియొక్క సూక్ష్మ, కారణ లక్షణాలను సంస్కరింపజేసేందుకు ఉపయోగించుటలేదు.

జంతువులలో సర్వశ్రేష్ఠ ప్రాణి అయిన మానవ శరీరములో పిండాండ బ్రహ్మాండ "సమన్వయము" అత్యంత అద్భుతమైన రీతిలో జరిగినది. ఋషులు జ్యోతిశ్శాస్త్రము ద్వారా మానవ శరీరములో బ్రహ్మాండాన్ని దర్శించడానికి "దివ్యచక్షువులు" ప్రసాదించారు. ఈ దివ్యచక్షువులు సంపాదించుకున్న ప్రతిసాధకుడు "విశ్వరూపాన్ని " దర్శించగలడు.

ఈ విరాట్ దర్శనాన్ని సాధించటానికి, శరీరమును మంత్ర దర్శనమునకు అనుకూలముగా సంతులనము చేయటానికి, ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్ర పాద మహాకాల యజ్ఞము మరియు అనుగ్రహ పీఠ స్థాపనలు చేయబడుచున్నవి.



## అనుగ్రహ పీఠములు

మానవ శరీరము మనకి ప్రకృతి ద్వారా అందివ్వబడ్డ 'అనుగ్రహము.' ఈ అనుగ్రహాన్ని సంపూర్ణముగా ఉపయోగించుటకు ప్రతి వ్యక్తి రోజుకు కనీసము 6 గంటలపాటు విశిష్టమైన సాధనా కార్యక్రమములు చేయవలసి ఉన్నది. ఈ సాధనా కార్యక్రమములు గురు సంరక్షణలో జరగాలి కనుక సాధకుడు ప్రతీరోజు 18 గురు సమర్పణా ప్రదక్షిణలులేక దత్త ప్రదక్షిణలు జరపాలి. ఈ సాధన ద్వారా సాధకునికి సర్వజ్ఞుడు. సర్వవ్యాపి. సర్వసమర్థుడు అయిన అఖండ మండలాకారుడైన గురువు అనుగహము లభిస్తుంది.

ప్రకృతిలో ఉన్న యోగ విద్యకు మూలాధారమైన సూర్యుని యొక్క శక్తిని ఉపయోగించటానికి వీలుగా తనకు తాను మలచుకొనుటకు సాధకుడు నవగ్రహ ప్రదక్షిణములు, షట్చక్ర జాగరణా విధానము, సూర్య విజ్ఞానము. గురుపాదుకాస్తవము ద్వారా, నవగ్రహ ఉపాసన ద్వారా సౌందర్యలహరిలోని మంత్రముల ద్వారా సాధిస్తాడు.

ప్రకృతిలో ఉన్న అనంతవిజ్ఞానాన్ని తనసొంతము చేసుకొనుటకై విభిన్న ప్రాణాయామ పద్ధతులను ఉపయోగించు కుంటాడు. పైకార్యక్రమాలన్నిటిని సామూహికముగా ఒకచోట చేసుకోటానికి వీలుగా అనుగ్రహ పీఠ స్థాపన జరుగుచున్నది.

## ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శతనక్షత్ర పాద మహాకాల యజ్ఞము

ప్రకృతిలోని శక్తులకు సాధకుని అవసరాలకు మధ్య సమన్వయ కర్తగా యజ్ఞ విద్య ఉపయోగపడుతుంది. మనిషి ఉపయోగించే అతి ప్రముఖమైన శక్తులన్ని ద్వాదశ రాశులలో ఉంటే 27 నక్షత్రముల యొక్క 108 పాదములనుండి నవగ్రహముల ద్వారా లభిస్తాయి. అంతే గాక మనకాల గణన (టైమ్) కూడ వీటిమీదే ఆధారపడి ఉన్నది. అందువల్ల వీటన్నిటి మీద ఒక సమగ్రమైన అవగాహన పొంది, అవసరాన్నిబట్టి. సమయానుకూలమైన, ప్రకృతి గత మార్పులను చేసుకొనుటకు, ఈ యజ్ఞవిధానము ఉపయోగపడుతుంది.

ఈ యజ్ఞ విధానములో అతికీలకపాత్ర వహించేవి- 12 ఇటుకలు. ఇవి ద్వాదశ రాశులకు సంకేతాలేగాక, మానవ శరీరంలో ద్వాదశ రాశులకు సంకేతాలయిన విభిన్న అంగములకు ప్రతీకలు.

యజ్ఞకుండములో రాజేసే అగ్ని లేక వెలిగించే జ్యోతి సూర్యుడు లేక ఆత్మకు ప్రతీక. ఈ Symbolismను ఉపయోగించుకొని ద్వాదశ రాశులలో ప్రతిష్ఠితమై ఉన్న అష్టోత్తర శతనక్షత్ర పాదముల ద్వారా సూర్యుని యొక్క "హరికేశ" కిరణము ద్వారా మరియు నవగ్రహముల ద్వారా మానవుడు పొందే శుభాశుభ కర్మల ఫలితములను వృద్ధి పరచుకునే లేక క్షీణ పరచుకునే విధానమే ఈ యజ్ఞ విద్య.

యజ్ఞ విద్య ద్వారా అననుకూలమైన పరిస్థితులను సూర్యుడు, చంద్రుడు యొక్క సమ్మిళిత ప్రభావమువల్ల మార్చవచ్చును. దీనికొరకు సూర్యుడు, చంద్రుడు ఒకే రాశిలో ఉండే అమావాస్యనాడు, 180 డిగ్రీలు దూరముగా ఉండే పూర్ణిమనాడు, 1000 మంది తమ ఉపాసనా బలాన్ని, భావనా బలాన్ని యజ్ఞ విధానముతో పాటు గురుసత్తా యొక్క అనుగ్రహముతో జోడించటమే ప్రతి అమావాస్య, పౌర్ణమికి జరిగే సహస్ర కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్ర పాద మహాకాల యజ్ఞము.

ఇట్లు,

దేవమాత గౌతమి ట్రస్ట్

ఓం

# గోవర్ధనగిరి ఉత్థాన శిబిరము

(ది 11-5-97 నుండి 15-5-97 వరకు నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో ఉన్న కాకివాయి గ్రామమునకు సమీపములో గల స్మర్తుగామి సిద్ధ దివ్యక్షేత్రము నందు దేవమాత గౌతమి సమాఖ్య వారిచే ఏర్పాటు చేయబడిన శ్రీ హంస రామాశ్రమము నందు నిర్వహించబడిన "గోవర్ధనగిరి



ఉత్థాన శిబిరము" యొక్క ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ డా॥ యమ్. శ్రీరామకృష్ణ గారిచే యివ్వబడిన ప్రసంగ సారాంశము)

ఈ శిబిరము యొక్క ముఖ్యోద్దేశ్యము 'గిరి' అంటే వాక్కును ఉపయోగించుకుని 'గో' అంటే ఇంద్రియాల యొక్క శక్తిని 'వర్ధనము', Magnifying పెంచుకోవటం. 'గో' అంటే ఇంద్రియాలు అనే కాకుండా సూర్య కిరణాలు అనే ఇంకొక అర్థం కూడా ఉంది. యోగి అరవిందో 'గో' అనే పదానికి 172 రకాల అర్థాలు యిచ్చారు. గోపాలుడు అంటే ఈ 172 రకాల సూర్య కిరణాలను ఉపయోగించుకునేటటువంటి వ్యక్తిత్వము.

కృష్ణుడు గోపబాలకుల చేత 'ఇంద్ర పూజను' మాన్పించి గోవర్ధనగిరికి పూజ చేయిస్తాడు. తమ జీవనానికి ఆధారమైన నీళ్ళు, ఫలాలు మరియు పశువులకు మేత ఇస్తున్న గోవర్ధనగిరికి పూజ చేయించటం ద్వారా ప్రకృతికి దగ్గరగా జీవించడం నేర్పిస్తాడు. తనను ఉపయోగించుకోవటానికి గాని, జయించటానికి గాని ప్రయత్నిస్తే ప్రకృతి ఎదురు తిరుగుతుంది. అందువల్ల కుండపోతగా వర్షం కురుస్తుంది. మీకు వీలైన సహాయం ఆసరాగా తీసుకోమని కృష్ణుడు చెప్పటం వలన చేతకర్రల సహాయంతో గోపబాలకులు గోపాలునితో కలిసి గోవర్ధనగిరిని ఎత్తుతారు.

మనసు కూడా ఇంద్రుని యొక్క శక్తికి బానిసలమే. ఇంద్రియాలకు బానిసలమే. ఈ 5 రోజుల సాధనా శిబిరములో మనము ఇంద్రుని యొక్క శక్తిని ఎదిరించటానికి ప్రయత్నిస్తాం. ఇందుకుగాను మనం మంత్రాలను సహాయంగా తీసుకుంటాం. How to Depend on Montros ? జీవితంలో ఏ Problem వచ్చినా మంత్రాలమీద ఎలా ఆధారపడగలమో మనము నేర్చుకుందాం.

మంత్రాలన్నిటిలోను విశిష్టమైన గాయత్రీ మంత్రము ఇంకొక విధంగా కూడ విశిష్టమైనది. ఏమిటా విశిష్టత? మనమేదైనా మంత్రాన్ని అనుష్ఠానం చేసిన తర్వాత ఆ మంత్రాధిదేవత ప్రత్యక్షమవుతుంది. కాని గాయత్రీ మంత్రం విషయంలో మంత్రాధిదేవత అయిన సూర్యుడు ప్రత్యక్షమైన తర్వాత మనం సాధన మొదలు పెడతాం. ఎండాకాలంలో, ఇక్ష్వాకు వంశపు ఉపాస్య దేవత, సూర్యుడు ఈ 2 1/2 నెలలు దగ్గరగా ఉంటాడు. ఆయన యొక్క స్పర్శను ఎక్కువగా అనుభవిస్తూ, జగద్గురువు

ఆది శంకరాచార్యుల యొక్క జన్మదినపు ఈ రోజులలో ఆయనంతటిస్థాయికి మనల్ని తీసుకెళ్ళటానికి ఉపయోగపడే సూర్యకిరణాలు ఈ 5 రోజులలో ఎక్కువగా ఉంటాయి కాబట్టి, ఉక్కపోత అనుకోకుండా ఆ సూర్యుని యొక్క అనుగ్రహంగా భావించి ఆయన అనుగ్రహపు స్పర్శను మౌనంగా ఉంటూ పొందుదాం.

సూర్యుడే దత్తాత్రేయుడు. వేదాలలో ఉదయించే సూర్యుణ్ణి సృష్టికర్తగా, మధ్యాహ్నపు సూర్యుణ్ణి స్థితికారునిగా, అస్తమించే సూర్యుణ్ణి లయకర్తగా వర్ణించారు. ఇవే దత్తాత్రేయుని యొక్క, గురువుయొక్క లక్షణాలు. గురుర్బ్రహ్మ గురుర్విష్ణుర్ గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః గురువు అంటే అంధకారాన్ని పోగొట్టేవాడు అని అర్థం. ఆది భౌతిక, ఆది దైవిక, ఆధ్యాత్మిక అంధకారాన్ని పోగొట్టేవాడే ఆ భాస్కరుడు. వేదాలను మనలో పలికించు కోవాలంటే ఆ సూర్యుణ్ణి ఉపయోగించుకోవాలి. తపించటానికి, తపస్సు చేయటానికి సహజ సిద్ధంగా ఉన్న ఈ ఎండాకాలాన్ని పూర్తిగా ఉపయోగించుకుందాం.

## దేవమాత గౌతమి సమాఖ్య - లక్ష్యము, ఉద్దేశ్యము

భౌతిక, మానసిక శక్తులకంటే ఆధ్యాత్మిక శక్తి గొప్పది అని నిరూపించటం మన సంస్థయొక్క లక్ష్యం. వశిష్ఠ, విశ్వామిత్రుల కాలం నుండీ ఇది నిరూపించబడుతోంది. మన జీవితాలలో కూడ ఇది నిరూపించడమే మన సంస్థయొక్క ఉద్దేశ్యము.

ఆధునిక విజ్ఞానము మొత్తము ఒక తప్పు నుండి ఇంకొక తప్పు వైపు ప్రయాణిస్తోంది. ఉదాహరణకు రసాయన శాస్త్రంలో 1904లో డాల్టన్ చెప్పిన పరమాణు సిద్ధాంతాన్ని 1919లో థాంప్సన్ తప్పని నిరూపిస్తే, 1920 లో రూథర్ ఫర్డ్, థాంప్సన్ సిద్ధాంతాన్ని తప్పని నిరూపిస్తాడు. ఆ తరువాత బోర్స్, రూథర్‌ఫర్డ్ సిద్ధాంతాన్ని తప్పని నిరూపిస్తాడు.భౌతిక విజ్ఞానపు ప్రతి రంగములోను ఇదే పరిస్థితి ఉంది. కాని ఈ తప్పుల నడకలో ప్రయాణం చేస్తూ కూడా ఆధునిక శాస్త్రవేత్తలు అనేక రకాలైన అద్భుతమైన సుఖ సామగ్రిని మానవ జాతికి అందివ్వగలిగారు.



ఈ విధంగా భౌతిక విజ్ఞానపు ఒక రంగంలో ఉదాహరణకు కెమిస్ట్రీలో శాస్త్రజ్ఞులు ఒక చరమ సత్యానికి చేరుకున్నారని భావిస్తే, అలాంటి చరమ సత్యాలను చదవటానికి మనకు అవకాశం లభిస్తే, ఆ చరమ సత్యాలను చదువుతామా లేక సైన్సును చదువుతామా? వేదాలలో ఉన్న విషయాలన్ని కూడ అలాంటి చరమ సత్యాలే.

వేదాలు శాశ్వత, నిత్యనూతన, సనాతన సత్యాలే, మనము ఇలాంటి చరమ సత్యాలను అర్థం చేసుకోకుండా తప్పుల తడకల సైన్సును చదివితే, ఆ ఋషుల యొక్క బాధను అర్థం చేసుకోండి.

సత్యాన్ని అర్థం చేసుకోవటానికి మనం రెండు తప్పులు చేస్తాం. అవి, (1) యాంత్రిక లోపం (2) అవగాహన లోపం. ఉదాహరణకు న్యూటన్ తర్వాత 300 సం॥లకు పుట్టిన అంతటి మేధావియైన ఐన్ స్టీన్‌ని కొంత మంది ఇంటర్వ్యూ చేస్తూ, మీరు ఇంత గొప్పవారు ఎలా అయ్యారని ప్రశ్నిస్తే దానికి ఆయన సమాధానమిస్తూ "న్యూటన్ కూడా తప్పుగా విషయాన్ని అర్థం చేసుకోగలడేమో అనుకున్నాను" అని చెప్తాడు. Spectrum, వర్ణపటములో ఒక సూర్య కిరణం నుండి ఏడు రంగులు పుడతాయి అని న్యూటన్ చెప్పాడు అని చెప్తాం. మొదట 5 రంగుల కిరణాలే వస్తాయని చెప్పి తర్వాత 7 రంగుల కిరణాలు వస్తాయని సవరించుకుంటాడు. కొన్ని పాత కెమిస్ట్రీ పుస్తకాలలో ఈ సవరణ మనం చూడవచ్చు. కాని కృష్ణ యజుర్వేదంలో, మనం శాశ్వత సనాతనమైనవని అనుకుంటున్నప్పటికి ఈనాటి శాస్త్రవేత్తలు కూడ కనీసం 95,000 సం॥ల క్రిందట వ్రాసినవి అని ఒప్పుకుంటున్న కృష్ణయజుర్వేదంలో "సూర్యకిరణం వర్షపు నీటి బిందువు గుండా ప్రయాణించినపుడు అది 7 రంగుల కిరణాలుగా మారుతుంది. అంతే కాకుండా వాటి యొక్క వ్యాధి నివారణ శక్తిని బట్టి వాటికి ఆయా పేర్లు పెట్టబడ్డాయి " అని వ్రాసి చెప్పబడి ఉంది.

కొన్ని రకాలైన కాంతులను మనం డైరెక్ట్‌గా కళ్ళతో చూడ లేమని ఈనాటి సైన్సు చెబుతోంది. అలాంటి 9 రకాలైనా కంటికి కనిపించని కాంతులు ఉన్నాయి. యాంత్రిక లోపం, మనం చూసే విషయం మనం చూడటానికి వాడబడే యంత్రంపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు కలర్ T.V. ట్రాన్స్ మిషన్ వస్తున్నప్పటికి మన T.V, Black & White

అయితే కలర్ పిక్చర్‌ని చూడలేం . ఇది యాంత్రిక లోపం ఇంకొక లోపం ఉంది, అవగాహన లోపం మనకు అర్ధంకాని బాషలో చెప్పిన విషయాన్ని మనం అర్థం చేసుకోలేం. ఉదాహరణకు తెలుగు బాష మాత్రమే వచ్చిన వారికి జపాన్ బాషలో ఏదైనా విషయం చెబుతే అర్థం కాదు.

వేదాలలోని బుక్కులకు ఈ రెండు లోపాలు లేవు. మంత్రాలకు బాష తెలియాల్సిన అవసరం తేదు. అర్థం తెలియాల్సిన అవసరం లేదు. వేద మంత్రాలను మీకు చెప్పేటప్పుడు మీకు సంస్కృతం వచ్చా రాదా అనేది అనవసరం. ఋషులు ఉపయోగించుకున్న యంత్రాలు - అంతః కరణము In-tuition. అంతః కరణాన్ని ఎలా ఉపయోగించు కుంటాం ? బాష ద్వారా కాకుండా ధ్వని ద్వారా ఆ మంత్ర భావాన్ని ఎలా పట్టుకుంటాం అనేది ఈ 5 రోజుల Comp లో నేర్చుకుందాం. మీ మనస్సుల్ని ఋషుల స్థాయి మనస్సుకి తేసుకెళ్ళటానికి ప్రయత్నిస్తాను.

దీనికి కొంచెం ఆర్తి, కొంచెం జిజ్ఞాస, చాలా ఓపిక కావాలి. ఓపిక మాత్రం ఎక్కువ కావాలి.

( ది 11 - 5 -97 సాయంత్రం 6 గంటలకు డా॥ M. శ్రీరామకృష్ణ గారిచే యివ్వబడిన ప్రవచన సంక్షిప్తరూపం)

## ఉపాసన - సాధన - ఆరాధన

(ది. 13 - 5 - 97 సాయంత్రం 6 గంటలకు డా॥ M. శ్రీరామకృష్ణ గారిచే యివ్వబడిన ప్రవచన సంక్షిప్తరూపం)

నేను ఏ సాధన గురించి చెప్పినా. ఏ విషయం గురించి చెప్పినా ఋషులు చెప్పినటువంటి ఫలితాలు మనకు ఎందుకు రావటం లేదు అనేది తెలియజేయటానికే.

మధుసూదన సరస్వతి అనే ఆయన మధురలో గురువు ఆదేశంతో నంవత్సరానికి 24 లక్షలు చొ॥న 13 నంవత్సరాలు గాయత్రీ జపం చేసినా ఫలితాలు రాక విసుగెత్తి ఒదిలేసి కాశీకి వెళతాడు. , నిరాశగా కాశీలోని మణికర్ణికా ఘాట్ దగ్గఱ కూర్చునుంటే ఒక తాంత్రికుడు వచ్చి విషయం ఏమిటని ప్రశ్నిస్తాడు. చెప్తాడు, మధుసూదన సరస్వతి గాయత్రీ విషయం



తెలీదు కాని, నేను చెప్పిన కాలభైరవ ఉపాసన 1 సం॥ రానికి సిద్ధిస్తుందని చెప్పి, ఆ విధానాన్ని చెప్తాడు. అప్పటికే సాధనామార్గంలో మంచి పట్టు ఉన్న మధుసూదన సరస్వతి దగ్గఱకు సాధన మొదలు పెట్టిన 7,8 నెలలకే పులులు, సింహాలు, అందమైన నర్తకీ మణులు, ధనముతో వ్యక్తులు వస్తారు. లొంగలేదు ఆయన. కాలభైరవుడు తప్ప ఇంకేమీ అక్కర్లేదంటాడు. ఉపాసనా మార్గంలో ఏదైనా ఒక ఆకర్షనీయమైన లక్ష్యం వస్తే 99% అటువైపు వెళ్ళిపోతారు. మధుసూదన సరస్వతి ఆ తప్పు చేయలేదు.

క్రమ క్రమంగా ఒక సం॥ పూర్తయింది. కాలభైరవుని కోసం ఆశగా ఎదురు చూస్తున్నాడు. సంవత్సరం పూర్తయిన తర్వాత పూర్ణాహుతి కూడా పూర్తి చేసి కూర్చుంటాడు. ఇంతలో వెనకాల నుంచి శబ్దం విన్పిస్తుంది, "నాయనా! నీ ఉపాసన పూర్తయింది. ఏం కావలి అని అడుగుతాడు. ముందుకు రమ్మంటాడు. రాలేనంటాడు అద్భుతమైన శక్తులు గలవాడవు ఎందుకు రాలేవంటే. నువ్వు గాయత్రీ ఉపాసకుడివి. నీ ముందుకు రాలేనని కాలభైరవుడు సమాధానమిస్తాడు. మరి నా గాయత్రీ సాధన ఎందుకు ఫలించలేదో చెప్పమని మధుసూధన సరస్వతి అడగ్గా, ఎదురుగా నున్న ఒక మఱ్ఱి చెట్టును చూడమని చెప్పి, అందులో అతని క్రిందటి 13 సంవత్సరాల సాధన, అతను చేసిన కర్మలను ఎలా నాశనం చేసింది చూపించి, ఇప్పుడు మొత్తం Clean అయ్యింది కాబట్టి, నువ్వు వెంటనే పురోగమిస్తావు అని కాలభైరవుడు చేప్తాడు.

ఏదైనా మంత్రాన్ని అనుస్టానం చేస్తే ఆ మంత్రము సఫల మవటానికి కావలసిన నియమావళిని ఉపయోగించుకోకుండా చేస్తే సఫలము కాదు. మీకు తేలీదు దీని విలువ. గురువుకు తెలుస్తుంది. 1974 అగష్టు 15, శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజున గురుదేవులు (పండిత శ్రీ రామ శర్మ ఆచార్యా) మాచేత ఈ జన్మలో మేము చేసిన తప్పులు గుర్తున్నవన్ని వ్రాసి ఇమ్మన్నారు. నేను కూడ ఓ 300 పేజిల లిష్టు మాత్రమే ఆయన చేతికిచ్చాను. వాటన్నిటిని ఆయన కడిగేస్తున్నాని అభయమిచ్చారు. గది నుండి బయటకు వచ్చిన వెంటనే నేను చేసిన పనేమిటంటే, సిగరెట్ కాల్చటం.ఆశ్రమంలో సిగరెట్ కాల్చటం. మనం చేసే ఉపాసన వల్ల అంతకు ముందు చేసిన తప్పులు

పోతున్నప్పటికి, మళ్ళీ మనం అవే తప్పులు చేస్తున్నాం. అందుకే సాధనలు ఫలించటం లేదు.

బింబిసార చక్రవర్తి బుద్ధుణ్ణి చాలా సార్లు ఇంటికి బిక్షకు పిలుస్తాడు. ఈయన వెళ్ళేవాడు కాదు. అందరింటికి వెళ్లేవాడు ఈయనింటికి మాత్రం వెళ్ళేవాడు కాదు. ఒకరోజు ఒప్పుకుంటాడు. బింబిసారుడు సంతోషంతో రకరకాల పిండివంటలు చేయించి, బుద్ధుడి రాక కోసం ఘనంగా ఏర్పాట్లు చేయిస్తాడు.చివరకు బుద్ధుడు ఆలస్యంగా వచ్చి భిక్షాపాత్ర పడతాడు - ఆహర పదార్ధాలను అందులో వేయబోయిన బింబిసారుడు, భిక్షాపాత్రలోని చెత్తా, చేదారాలను చూసి ఆగిపోయి, ప్రశ్నిస్తాడు. చెత్తా చెదారంతో ఉన్న భిక్షాపాత్రలో నువ్వు ఎలా ఆహరాన్ని వేయలేక పోయావో రకారకాల చెత్త చెదారంతో నిండి ఉన్న నీకు జ్ఞాన మెలా ఇవ్వమంటావు అని అడుగుతాడు.

మనం చేసేటటువంటి తప్పులు ఋషులు చెప్పిన ఫలితాలు రాకపోవటానికి  కారణం. ఉదాహరణకు విష్ణు సహస్రనామ ఫలశృతి, లలితా సాహస్రనామ ఫలశృతి. లలితా సహస్రనామ ఫలశృతిలో ఏం చెప్తారంటే, వెన్నముద్ద చేతిలో  పెట్టుకొని లలితా సహస్రనామాలు చదివి పిల్లలు లేని వారికి ఇస్తే, పిల్లలు పుడతారని, పౌర్ణిమ నాడు విషజ్వరంతో ఉన్న వ్యక్తి తలపై చేయిపెట్టి పారాయణ చేస్తే విషజ్వరం తగ్గుతుందని, కోరికలు లేకుండా చదివితే ఎడారిలో  కోటి బావులు తవ్వితే వచ్చే పుణ్యానికి కోటి రేట్లు పుణ్యం వస్తుందని చెప్తారు. ఆశ్చర్యంగా లేదు? ఆ పుస్తకం మన దగ్గఱఉంది. మరి ఎందుకు ఆ ఫలితాలు మనకు రావటంలేదు? మన భిక్షాపాత్రలో రకరకాల కుళ్ళు వేసుకుని లలితా దేవిని అడిగితే ఏమిస్తుందావిడ?

మన మాటల ద్వారా, ఆచరణ ద్వారా ఇతరులను ఎంతగా బాధ పెడుతున్నామో పట్టించుకోం. మనకు తెలియక పోవచ్చు. అందుకే దత్త ప్రదక్షణలు చేయమని చెప్పిండేది. మాటలు తెలియ కుండా మాట్లాడతాం. తెలిసి కూడా మనం మాట్లాడే మాటల బాధలు, చేసిన ఆచరణ బాధలు గుర్తించి దత్త ప్రధక్షణలతో కడిగేసుకోండి. ఆ రోజు 1974 ఆగష్టు 15న ఒక విధమైన గర్వం నాలో వచ్చింది, మాగురువు గారి శక్తి గురించి, అంతటి



ఆయనకు శిష్యుణ్ణి అనే అహంకారం. ఇలాంటి పాపపంకిలాన్ని కడిగేయటానికే వచ్చానని చెప్తున్న ఆ దత్తునికి ప్రదక్షణలు చేస్తూ కూడ ఫలితాలు రావట్లేదంటే కారణం ?

దత్త ప్రదక్షణలు మానివేయకండి. మన ఆ రోజు పాపాలు కడిగేస్తుంది.మళ్ళీ చేయకండి. చేస్తాం, మానవ సహజం. కాని తప్పులు గుర్తించకుండా చేసుకుంటూ పోతే కష్టం. చేస్తూ, కడిగేసుకుంటూపోతే ఉపాసనా మార్గంలో పడతాం. కంగారు పడకండి. కొంచెము ఓపిక, కొంచెము సాహసము. కొంచెము నిష్ఠ. షిర్డిసాయి కూడ అదే చెప్పారు. క్లీన్ చేయగలిగే గురువు ఆయన.

ఉపాసన, దీని గురించి 3,4 రకాల సాధనలు చెప్తాను, ఉపయోగించుకోండి.కుంపటి ముందు కూర్చోండి. శరిరం వెడెక్కుతుంది. ఎవరి దగ్గరయితే కూర్చుంటామో ఆయన లక్షణాలు మీలో రావాలి. ఇంగువతో పెట్టబడిన గుడ్డ నుండి ఇంగువ తీసివేసిన తర్వాత కూడ ఇంగువ వాసన వస్తూనే ఉంటుంది. సినిమా అయిపోయిం తర్వాత బయటకు వస్తున్న వారి నడక హీరో, హిరోయన్ల నడకను అనుకరిస్తూ ఉండటం మనం స్పష్టంగా గమనించవచ్చు. మరి భగవంతుని ముందు కూర్చుంటే మీ నడవడిక మారకపోతే ఎలా? అది Try చేయండి. ఉప + ఆసన, ఏ శక్తిని మీరు ఆరాధిస్తున్నారో, చాలా ఉదాహరణలు ఇవ్వొచ్చు గోరింటాకు నూరుతూ ఉంటే ఆ రంగు చేతులకు అంటుకుంటుంది. భగవంతుని వద్ద కూర్చుంటే మరి ఆ కళ్యాణ గుణాలు ఏవి? భగవంతుని ముందు, షిర్డిసాయి ముందు, వెంకయ్యస్వామి ముందు కూర్చొని ఏది అనుకరిస్తున్నారు.

రామాయణం చూస్తే మీకు బోర్ కొట్టదు, రామాయణాన్ని అనేక సార్లు చూడగలిగినప్పుడు, ఆ రామ విగ్రహాన్ని ఎందుకు చూతలేక పోతున్నారు? ఆ రామ ఘట్టంలోకి వెళ్ళిపోవచ్చు కదా ! మీకు ఎవరు నచ్చితే వాళ్ళు. గుర్తు తెచ్చుకోండి వాళ్ళ లీలలను. ఏ భగవత్ శక్తిని మీరు పూజిస్తే ఆ భగవంతుని ఘట్టాన్ని తిరిగి తిరిగి గుర్తు తెచ్చుకొండి. అదే ఉపాసన. ఉపసనొక్కటే సరిపోదు. సాధన కావాలి. ఉపాసన దేవత యొక్క రెండు మూడు గుణాలు గుర్తుకు తెచ్చుకొండి. [illegible] సాధన

చేయండి. గురుదేవులు రోజుకు ఒక 24 గంటలు మాత్రమే సాధన చేయ్యమనేవారు. అంతకంటె ఎక్కువ వద్దనేవారు.సాధన, నిరంతర సాధన చేయండి. గమనించుకోండి, నేనూ ఆ భగవంతుని స్థాయికి తగ్గట్టు జీవిస్తున్నానా లేదా అని . మీరు గాయత్రీ ఉపాసకులని, దత్తుని శిష్యులని గుర్తుంచుకోండి.

రామకృష్ణ పరమహంస జీవితంలో ఈ ఉపాసనా లక్షణాలను మనం బాగా గమనించగలం. ఆయన హనుమంతుని ఉపాసన చేసేటప్పుడు చెట్టెక్కి కూర్చుండేవాడు. గదిలో ఉండలేక పోయేవాడు. ఆయన సాధన తీవ్రత ఎంత ఎక్కువగా ఉండేది అంటే అయనకు 6 అంగుళాల తోక కూడ వస్తుంది. ఆయన క్రైస్ట ఉపాసన చేసేటప్పుడు కాళికామాత అంటే అసహ్యించుకునేవాడు. సాధనలో అంత నిమగ్నత కావాలి.

ఇలాంటి సాధనలు చేస్తూ, చేస్తూ ఈ ఉపాసన, సాధన ఆరాదనగా మారాలి. సాధన ద్వారా మీరు పొందిన అనుగ్రహము, ప్రతిఫలము కోరకుండా ఇతరులకు పంచిపట్టండి. ఇది ఆరాదన.

## ఆలోచనా విధానములోని మార్పు పరిస్థితులను మారుస్తుంది. :

బాల్యావస్థలో  కుట్టించుకొన్న బట్టలు యువావస్థలో సరిపోవు. కిశోర వయస్సులో కుట్టించుకొన్న బట్టలు ప్రౌడస్థితిలో పనికిరావు. ఆయు వృద్ధితో బాటు పరివర్తన తప్పనిసరిగా జరుగుతుంది. పెద్ద తరగతులలోకి చేరుతున్నపుడు ఆ స్థాయి పుస్తకములు సమకూర్చుకోవాలి.

సమయము ఎల్లప్పుడూ ఒకేలాగ ఉండదు. ప్రాచీన కాలములో వర్ణాశ్రమాల మీద అధారపడి అన్ని విధములైన క్రియాకలాపములు ఉండేవి. ఇప్పుడు వాటిస్థానే క్రొత్తవ్యవస్థ జన్మిస్తుంది. అతి ప్రాచీన కాలములో రాళ్ళతో ఆనాటి  మానవుడు అయుధాలు సమకూర్చుకొనేవాడు. మధ్యకాలములో ధనుర్బాణములు, ఖడ్గములు, డాళ్ళు యుద్ధము యొక్క ప్రముఖ ఉపకరణములు. ఈనాడు ఆగ్నేయాస్త్రాలు లేకుండా ఏపనీ జరగదు.



నమ్మకాలు, ఆలోచనలు, నిర్ధారణలు, క్రియా కలాపాలు సమయము యొక్క పరివర్తనవల్ల ప్రభావితము చెందకుండా ఉండవు. ధర్మశాస్త్ర రచయితలు కూడా మారేకాలముతో పాటు నూతన నియమాలు ప్రతిపాదించారు. ఉపయోగపడని పనికి రాని ప్రాచీన అలవాట్లను పూర్వజుల ప్రతిష్ఠను నిలబెట్టటానికి మొండిగా పాటించటము తెలివి అనిపించుకోదు,

## నిర్ధనులు ధనవంతులమనే ఆడంబరము ప్రదర్శించుట :

వ్యక్తియొక్క వాస్తవిక సంపద అతని వ్యక్తిత్వము. మన దేశములో ధనవంతులుగా నుండుట అంటే బద్ధకము, అపవ్యయము చేయుట అనే రెండు దుర్గుణాలు ఉన్నట్లే. ఈ రెండింటివల్ల దుర్వ్యసనముల ఒక పూర్తి బెటాలియన్ వెంటబడుతుంది. పెళ్ళిళ్ళలో, ఇతరత్రా తిండికి వీరు చేసే ఖర్చులు చూసే వారికి కుబేరుని ధనము ఎక్కడ నుంచో లభించిందనిపిస్తుంది. ఈవిధమైన అనవసర ఖర్చులను అనేక కార్యక్రమాలలో చూడవచ్చు. సగటు భారతీయుని బద్ధకము ఎంత ఎక్కువ అంటే రోజుకి ఒక గంట కష్టపడి పనిచేయలేడు. మిగతాకాలమంతా సినిమాలు చూచుట. ఆవారాలవలె తిరుగుటయే. పనిలేని మస్తిష్కములో ఏర్పడిన ఆలోచనల వల్ల పనికిరాని పనులు చేస్తాడు. సర్వనాశనము అవుతున్న ఈ కాలమును ఏ మాత్రము సదుపయోగము చేసుకోగలిగినా అనంత సామర్థ్యము, విపుల ధనరాశులు వర్షిస్తాయి.

చిల్లు పన్న బిందెలోని చిల్లులను మూయగలిగితే నీరును నిలవ ఉంచుకొని దాహము తీర్చుకొనగలము. కాని శ్రమను సమయముతో కలుపని దౌర్భాగ్యమును ఏమనుకొనవలెను? అనవసర ధనమును ప్రదర్శించుటకు ప్రేతపిశాచస్థాయి ఉన్మాదము శిరస్సునకెక్కి దిగకపోయిన ఏమి చేయగలము?

## మూడు రకముల ఉద్యాసవన నిర్మాణములు :

శరీరము యొక్క కణకణములో సంపన్నత నిండి ఉన్నది. కాలమును, శ్రమను ఉపయోగించి శరీరములో ఉన్న అద్భుత సామర్థ్యమును వెలికి తీయవచ్చును. సువ్యవస్థిత, సర్వాంతపూర్ణమైన పనిచేయుట వలన శ్రమయొక్క మూల్యము పెరుగుతుంది, స్థాయి

పెరుగుతుంది. సంపన్నత పొందుటకు కృషి చేయవలసిన ఇంకొక క్షేత్రము - విద్య. విద్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని దానిని సంపాదించుటకు ఉత్సాహము పెంచగలిగితే భౌతిక దృష్టిలో సమున్నతము చెందటానికి అవసరమైన వీలు సునాయాసముగా కలుగుతుంది. వ్యక్తి కృషిచేయవలసిన మూడవ క్షత్రము అంతః కరణము. మానస సరోవరములోని జలములో మెదిలే తరంగాల వంటి భావసంవేదనలు, గంగా భాగీరదిలో ఏర్పడే ఉత్తుంగ తరంగాల వంటి ఆలోచనలు ప్రతి అంతఃకరణములోనూ ఉంటాయి. కఠోరత అనే బండరాయి అడ్డముగా ఉండుట వలన ఆ భావసంవేదనలు వెలికి రాలేక పోతున్నాయి. సంకీర్ణ పరిధిని దాటి ఈ భావసంవేదనలు బహిర్గతమయితే మనిషి ఉదారుడై, ఉచ్చస్థాయి సేవాసాధనాలు చేయడానికి తగిన శక్తిని పుంజుకొని ఋషివలె రూపొందుతాడు.

నిజానికి మనిషి వద్ద శరీరము, మనస్సు, అంతఃకరణము అనే మూడు ఖజానాలు ఉన్నాయి. తన ఇష్టానుసారము (శ్రమతో) కావలసిన మణిముక్తములను త్రవ్వి తీసుకొనవచ్చును.

**సాధనముల కంటె సద్గుణములు ఎక్కువ అవసరము :**

ఎక్కడ అవసరము ఉన్నదో, లేమి ఉన్నదో అక్కడ సాధన సంపత్తి పెంచుకోమని సలహా ఇస్తారు. కాని వ్యసనములు, అపవ్యయములు ఉన్నచోట పెరిగిన సంపత్తి ఉపయోగపడకపోగా అది ప్రమాదాలను కూడా కొనితెస్తుంది. సాధన సంపత్తి ఎలా ఉన్నా, ఎంత సంపాదించినా ఉదారత, ప్రామాణికత పరమార్థ పరాయణత అనే మూడు గుణాలు ఉన్నప్పుడు మాత్రమే సమున్నతమైన సుఖాలు లభిస్తాయి. అధ్యాత్మిక, భావనాత్మక స్థాయిని మార్చకుండా యుగపరివర్తన జరగదు. దానికి కావలసిన పృష్ఠ భూమి (bock ground) తర్క, తథ్య, ప్రమాణాలతో బౌద్ధిక ఆధారంగా నిర్మించబడాలి. దానిని ఆచరణలో పెట్టగలిగే శక్తి ప్రవాహ నిర్మాణం కూడా జరగాలి.

**21వ శతాబ్ది ఎలా ఉండాలి?**

దీన్నిబట్టి మన ప్రయత్నాల దిశను, తీవ్రతను నిర్ధారించుకొనవచ్చును.



నేటి పరిస్థితులు కింకర్తవ్య విమూఢత కలుగచేసేవిగా ఉన్నాయి. కేవలం భౌతిక సుఖన్వేషణ లక్ష్యంగా ఉన్న విజ్ఞానం, సుఖ సామగ్రిని విపరీతంగా పెంచింది. స్వేచ్ఛాచారాలు, అవధులు లేని 'స్వ' కేంద్రిత జీవితం, ఇతరుల గురించి పట్టించుకొనకపోవుటవల్ల, బుద్ధి భ్రష్టత వల్ల, ఏ క్షణమైన సంపూర్ణ వినాశం తప్పదు అన్న స్థిర నిశ్చయానికి బుద్ధివాదులందరూ ఏకగ్రీవంగా వచ్చారు.

విజ్ఞానం ద్వారా లభించిన యంత్రములు ఈ విపరీత పరిస్థితులకు కారణం కాదు. వాటి దురుపయోగమే కారణం.

అనేక మంది ఋషులు, మహాత్ములు, దివ్యద్రష్టలు 1980 నుంచి 2000 సం॥ వరకు సంధికాలము అని తెలిపారు. ఈ కాలంలో సూక్ష్మ జగత్తు నుంచి కాలపురుషుని నిర్దేశానుసారం ప్రవహిస్తున్న శక్తి ధారలు రెండు రకాలు 1) నష్టపరిచే ప్రభావం గలవి 2) సృజనాత్మక శక్తి గలవి.

సంపూర్ణ ఖనిజ, వృక్ష జంతు, మానవ సముదాయం, పై రెండు శక్తి ధారలతో సంబంధ ఏర్పరచుకొని తీరాలి. మూడవ ప్రత్యామ్నాయం ఎన్నుకొనుటకులేదు.

2000 ఎ.డి. తర్వాత రానున్న సత్యయుగపు ఘోషణకు నాలుగు ఆధారములు ఉన్నాయి.

1) దివ్యదృష్టి సంపన్న వ్యక్తుల అంతః స్ఫురణ

నాస్ట్రడామస్, షొపెన్‌హర్, కీరో, జీన్ డిక్సన్, ఎడ్గర్ కేసీ, మదర్ శిప్‌టన్ ప్రొ॥ హరార్, హెచ్. డబ్ల్యు, ఆర్మ్‌స్ట్రాంగ్, అరవిందులు, వివేకానంద, సయ్యద్ కుత్బు మెదలగువారు తమ అతీంద్రియ స్ఫురణతో రానున్న కాలమును స్పష్టముగా దర్శించారు. వీరందరి ప్రకారము 1999 వరకు ధ్వంసాత్మక ప్రవృత్తి అత్యధికముగా ఉన్నట్టు కనిపించనా 2000 సం॥ నాటికి సృజనాత్మక నవ నిర్మాణ క్రియాకలాపాలు చాలా స్పష్టమైన రూపురేఖలు దాలుస్తాయి. వీరందరి ప్రకారము ఐక్యరాజ్య సమితి క్రియా కలాపాలు, అంతర్గత సంబంధాలు ఏర్పరచుకునే కేంద్రము భారతదేశములో ఏర్పడుతుంది.

2) ధర్మ గ్రంథములలో వర్ణించబడిన భవిష్యత్ కథనములు :

శ్రీమద్భాగవతము, వాల్మీకి రామాయణము, హరివంశ పురాణములు, మహాభారతము, ఓల్డ్‌టెస్టమెంట్, ఖురాన్ మొదలగు ధర్మ గ్రంథములలో యుగము మారే ముందు ఉండే పరిస్థితుల వర్ణన నేటి పరిస్థితులకు సరిపోతుంది.

3) జ్యోతిర్విజ్ఞానము - ఫలిత జ్యోతిష గణనములు :

గ్రహములను బట్టిచేసిన అనేక విధములైన ఫలిత జ్యోతిషలెక్కలు కూడా 21 శతాబ్దిని సత్య, ధర్మ, శాంతి త్రివేణిగా అభివర్ణిస్తున్నాయి.

4) నేటి వైజ్ఞానికులు, సమాజ శాస్త్రజ్ఞులు రాజనీతి శాస్త్రజ్ఞులు మొదలగువారు తాము సేకరించిన వివరాలన్నిటిని విశ్లేషించి 21వ శతాబ్దములో సంపూర్ణ మానవజాతి అంతరించకపోతే - సత్యయుగపు పరిస్థితులు మరల ఏర్పడవచ్చునని భావిస్తున్నారు.

ఉజ్వల భవిష్య నిర్మాణము విచార క్రాంతి (Thought Revolution)

నేడు ప్రపంచంలో కాలపురుషుని ద్వారా ధ్వంసాత్మకమైన శక్తి ధారల నుంచి సృజనాత్మక శక్తిధారలను వేరు చేసి వాటిని ఉపయోగించే ప్రయత్నము చేయాలి. ఈనాడు కాలము అతిప్రచండవేగాన్ని సంతరించుకున్నది. కొన్ని వేల సంవత్సరముల్లు పట్టే కార్యక్రమములు ఈనాడు లభించిన యంత్ర సంపత్తి వల్ల కొన్ని సంవత్సరములలోనే పూర్తి చేయగలుగుచున్నాము. మహాకాలుని సృజనాత్మక శక్తి తదను రూపమైనటు వంటి గాయత్రీ తత్వ జ్ఞానము, నేటి యాంత్రిక సంపత్తీ కలిసి నూతన యుగమునకు కావలసిన మార్పులు మొదట సూక్ష్మ జగత్తులోను; తద్వారా ఏర్పడిన ఝంఝామారుతము ప్రజాభిప్రాయాన్ని నిర్మాణాత్మక దిశకు మారుస్తుంది. మానవదుర్బుద్ధి వలన ఏర్పడిన ఈనాటి వాతావరణము త్వరలో మంచిగా మారుతుంది. ఈనాడు ఉన్న పరిస్థితులను మార్చలేని 1) బుద్ధిబలము 2) శాసనబలము 3) ధనబలం యొక్క త్రివిధ శక్తులను నవయుగావతరణము కొరకు వినియోగించగలిగే, నాల్గవశక్తి అచ్చటచ్చట మిణుకుమిణుకుమంటూ కనిపించుచున్నది. అతి త్వరలో ఇది 'ప్రఖర ప్రతిభ' గా ప్రకటీకృతమవుతుంది. ఈ శక్తి యొక్క ఉచ్చస్థరీయ భావ



సంవేదనలు, శ్రద్ధ, ప్రజ్ఞ, నిష్ఠ వంటి తత్వములు.

## నాలుగు చరణముల నూతన యుగధర్మము

నిత్యజీవితములో నాలుగు మానసిక లక్షణములు క్రొత్త యుగపు వ్యక్తులు కలిగి ఉంటారు.

1) ఇంగితజ్ఞానము : తాత్కాలిక లాభము కాకుండా దూరదృష్టిగల వివేకపూర్ణ నిర్ణయములను అమలు పరుస్తారు.

2) నిజాయితీ : ఇతరులు మన ఎడల ఏ విధముగా ప్రవర్తించాలని కోరుకుంటామో వారి యెడల అదే విధముగా ప్రవర్తించటము.

3) బాధ్యత : మానవుడు పృధ్వీమీదకు పంపబడిన పరమాత్ముని రాకుమారుడు. ఈ విశ్వ ఉద్యానవనాన్ని సక్రమంగా ఉంచుట, ఇతరులు కూడా ఆ బాధ్యతను పాటించేటట్లు చేయుట.

4) ధైర్యము : నియమ ప్రకారము శాస్త్రీయముగా కర్మ ఆచరించినపుడు ఫలితము తప్పక లభిస్తుంది. ఓర్పు కోల్పోకుండా లక్ష్యశుద్ధితో తగిన ప్రయాత్నాలు చేస్తూ ఉండాలి.

## రానున్న శతాబ్దపు అదిష్టాత సూర్యుడు :

'సూర్య ఆత్మాజగతస్థుషశ్చ' ఈ సంపూర్ణ సౌరమండలము సూర్యుని వల్లనే గతిశీలమై ఉన్నది. పృధ్వీమీదే కాక ఇతర గ్రహములలో కూడా ఉన్న ఖనిజ, వృక్ష జీవములన్నింటిని నియమనము చేసే శక్తి సూర్యుడే. సంపూర్ణ సౌరమండలములో జరిగే మార్పులు, చేర్పులకు కారణము సూర్యుడే. ఇది అతని భౌతిక స్థూల పరిచయము మాత్రమే. అతని సూక్ష్మ ఆధ్యాత్మిక స్వరూపము అంతఃకరణములో ప్రేరణ, ప్రకాశము, సాహసము, ఉత్సాహము, పరాక్రమము మొదలగునవి ఇవ్వగలదు. ఈ స్వరూపాన్ని ఆధ్యాత్మిక బాషలో సవిత అంటారు. సాధకునిలో ఓజస్సు, తేజస్సు, వర్చస్సు ఈ సవితా శక్తి ఇస్తుంది. సూర్యపుత్రుడైన కర్ణుడి కవచకుండలములుగా ఈ శక్తి అవిర్భవించినది. రఘువంశీయుల ఉపాస్యదేవత ఈ సవితమే. యుగమును మార్చడానికి కావలసిన ప్రఖర

ప్రతిభను పెంపుదల చేసి మహామానవుల ఉత్పాదన అభివర్ధనముల కొరకు సవిత యొక్క చేతనా శక్తిని ఉపయోగించుటకు ఉచ్ఛస్థాయి ఆత్మలు తమ సూక్ష్మశరీరములో విశిష్ట ప్రయోగములు చేస్తున్నాయి. సవితా శక్తిని ప్రోదిచేసే గాయత్రీ మంత్ర ఉపాసన సార్వజనీన మవుతుంది.

జరగబోయే ముఖ్య మార్పులు

1) పెద్ద పెద్ద నగరాలు ఏర్పడుట తగ్గి, కుటీర పరిశ్రమలు వృద్ధి చెంది తక్కువ జనసంఖ్య గల నగరములు పెరుగుతాయి.

2) ప్రజలు తమ అవసరముల కొరకు కావలసిన వనరులను సమయదానము, అంశదానము వల్ల ఏర్పరచుకొంటారు.

3) రానున్న ఊర్జా సంకటము సూర్యశక్తిని వినియోగించుకొనుట వల్ల నివారింపబడుతుంది.

4) సముద్రజలమును మంచి నీటిగా మారుస్తారు.

5) కార్యక్రమములలో, విధులలో స్త్రీ, పురుష భేదము పాటించరు.

6) భావములలో ఉత్కృష్టత వచ్చి, సేవా కార్యక్రమాలు ఆడంబరములుగా కాక సహజముగా జరుగుతాయి.

## కామధేనువు - కల్పవృక్షము - పరసువేది

ప్రపంచంలో మనిషికి మూడు కోరికలు చాలా తీవ్రమైనవి. 1) జీవనేచ్ఛ 2) ధనేచ్ఛ 3) సర్వకార్యములలో సఫలత.

మొదటి కోరిక తీరడానికి అమృతము (కామధేనువు), రెండవ దాని కొరకు పరసువేది (సమృద్ధి భావము), మూడదాని కొరకు - కల్పవృక్షము (సద్భావనలు), (జ్ఞానము) అనేకల్పనలు నిర్మించుకున్నారు.

*1) కామధేనువు:* పాలు తాగితే అమరత్వము లభిస్తుంది. అమృతమునకు ఇంకొక పేరు ' బ్రహ్మజ్ఞానము' శారీరిక అమృతత్వము కోరుట చాలా బాధలు కొని తెచ్చుకొనటమే 'నేను పవిత్ర అవినాశి నిర్లిప్త ఆత్మను' అనే సత్యాన్ని స్వీకరించుట అమృతతత్వ ప్రాప్తి.



*2) పరసువేది:* కాల్పనిక పరసువేది గురించి ఆశలు పెంచుకొనవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ ప్రపంచంలోస్వర్శ మాత్రమే చేత అల్ప వస్తువులను క్షణంలో బహుమూల్యంగా మార్చే పరసువేది ఎప్పటనుంచో ఉంది. అదే ప్రేమ. ప్రేమపూర్ణ వ్యవహారము యొక్క మర్మము ఇతరులను తన వారిగా భావించి వారితో ఆత్మీయతాపూర్ణ ఆచరణ చేయడం ద్వారా సాధించవచ్చు. ' నేను స్వీకరిస్తాను తప్ప ఇతరులకు ఏమీ ఇవ్వను' అనే ఆలోచనా విధానము కలహ, ఈర్ష్యా, ద్వేషములకు మూలము. సుఖశాంతికి ఆధారమైన ఆలోచన 'నాకు ఏమీ వద్దు . అంతా మీరే తీసుకోండి'' అనే భావన.

*3) కల్పవృక్షము :* స్వర్గలోకములో ఒక కల్ప వృక్షము ఉంది. దాని నీడలో కూర్చొని ఏమి కోరినా అది నెరవేరుతుంది. నిజంగా, అటువంటి వృక్షము ఉందో లేదో తెలియదు గాని, ఆధ్యాత్మ విద్య వైజ్ఞానికులు ఆ కల్ప వృక్షాన్ని వెతికి వెలికి తీశారు. అది అందరికి అందుబాటులోనే ఉంది అని కూడా నిరూపించారు.

భూమి మీద ఈ కల్పవృక్షం పేరు తపశ్చర్య. తపము అనగా కష్టములను సహించుట, శ్రమించుట, ప్రయత్నించుట. ప్రాచీన కాలములో అనేక మంది తపస్సు చేసి వరదానములు పొందారు. ఈ వరదానముల ద్వారా చమత్కార పూర్ణ సిద్ధులు పొందారు. దేవతలను ప్రసన్నము చేసుకొనుటకు తపస్సు ఒక్కటే మార్గము. తపశ్చర్యద్వారానే దేవతల అనుగ్రహము లభించును. ఐశ్వర్యమును ఉపయోగించుకొనే అధికారము పరిశ్రమచేసిన వారికే ఉంటుంది.

## మహాకాలుని కోరిక : ప్రతిభావంతుల సమయదానం :

మానవుల ఆకృతి ఒకేలాగా ఉన్నప్పటికే వారి స్థాయిలో చాలా తేడాలు కనిపిస్తాయి. దీన, హీన ప్రకృతి గల వ్యక్తులు ఇతరుల మీద ఆధారపడతారు. వారి ఉన్నతికి కాని. పతనానికి కాని కారణపు.. ఇతరులే అవుతారు. ఇతరుల మీద ఆధారపడే ఈ శ్రేణి వ్యక్తుల సంఖ్యయే ఎక్కువగా ఉన్నది.

రెండవశ్రేణి వ్యక్తులు తెలివైనవారయినప్పటికీ తుచ్ఛమైన మనోభూమి కలిగి స్వార్థమును మాత్రమే చూసుకుంటారు. వారి ఆలోచనా సరళిస్వలాభము చుట్టూ తిరుగుతూ ఉంటుంది. అంతర్గత లోభత్వము, పిరికితనము వలన వారు ఆదర్శములకు దూరంగా ఉంటారు. తెలివి ఉండి ధనము ఉన్నప్పటికీ వీరు తమని పోషించుకొనే సామర్థ్యముగల సామాన్య ప్రజలుగానే లెక్కించబడతారు.

మూడవశ్రేణి ప్రతిభావంతులది. వీరు అనుశాసన ప్రియులు. వీరు నియమాలను పాటిస్తూ సామూహిక క్రియాకలాపాలను నిర్వర్తించగలరు. సఫలత, ప్రశంసలు వీరి చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఒక సముదాయము కాని, దేశము కాని ఇటువంటి ప్రతిభావంతులమీదే ఆధారపడి ప్రగతిని సాధిస్తుంది.

వీరందరికంటె చాల హెచ్చు స్థాయిలో దేవమానవులు ఉంటారు. వీరినే మహాపురుషులని అంటారు. వీరిలో ప్రతిభ చాలా ఎక్కువ ఉంటుంది. కానీ వీరు దానిని ఆత్మపరిష్కారము కొరకు, లోక కల్యాణ ప్రయోజనముల కొరకు మాత్రమే ఉపయోగిస్తారు. స్వంత అవసరాలను, కోరికలను తగ్గించుకుంటారు. అందువల్ల అత్యధిక శక్తిని ఉచ్ఛ ప్రయోజనములకు ఉపయోగించుకోగలుగుతారు. ఉన్నాయి, సమాజము యొక్క సర్వోచ్ఛ సంపద. మహాకాలుడు వీరినే వెతుకుతూ వారి వికాసము కొరకు నిరీక్షిస్తున్నాడు.

## ప్రాణవంతులైన ప్రతిభావంతులకై అన్వేషణ :

కాలానుసారము ఈసమయంలో రెండు రకాలుగా ఒత్తిడి ఏర్పడుచున్నది. 1) సర్వత్ర వ్యాపించి ఉన్న అవాంఛనీయతలను ఎదిరించి వాటిని ఓడించుట 2) నవయుగ సృజన వ్యవస్థను ఆచరణలో పెట్టే సమర్థత చూపించుట. వ్యక్తిగతంగానే ఈరెండు పనులు చేయుట చాలా కష్టసాధ్యమైనవి. అటువంటప్పుడు సమాజము, దేశము, విశ్వము యొక్క స్థాయిలో ఈ రెండు పనులు సాధించుట ఎంత కఠినమైన కార్యమో ఊహించవచ్చును.



సమస్యలనిన్నటిని ఎదుర్కొనుటకు ఒక సువిస్తృతమైన యోజనాబద్ధమైన ప్రణాళిక వేసుకోవాలి. సామాన్యులు తమ నిత్యావసరములనే సాధించుకొనలేకపోతే సర్వత్రా వ్యాపించి ఉన్న ఈ క్లిష్టపరిస్థితులను ఏ విధముగా ఎదిరించగలరు. తాజమహల్ నిర్మించుటకు, చైనా దేశపు గోడకట్టడానికి, హౌరా బ్రిడ్జి నిర్మాణానికి ప్రబల పురుషార్థము చేయగలిగే, అప్పుడు లభించే వనరులనుపయోగించు కొనగలిగే ప్రతిభావంతులు అవసరమయినారు.

నేటి అసంతులిత స్థితిని సంతులనము చేయటానికి మహాకాలుడు ఒక బృహత్ప్రణాళికను వేస్తున్నట్లున్నాడు. దానిని రూపకల్పన చేయడానికి రెండు ముఖ్యమైన కార్యక్రమాలు చేయవలసి ఉన్నది. 1) ఆదర్శవంతమైన సహాయకులలో ఉత్సాహము మేల్కొలిపి వారందరిని ఒకే సూత్రములో కలుపుట, సదాలోచనలను సత్కార్యములుగా మార్చగలిగే సృజనాత్మక గతి విధులను ప్రారంభించుట. (సత్ప్రవృత్తుల సంవర్ధన) 2) అవినీతికి విరోధముగా ఒక విశాల తంత్రమును నిర్మించడానికి ప్రయత్నము చేయట. ఒక చిన్న నిప్పురవ్వ దావానలముగా మారవచ్చు. (దుష్ప్రవృత్తుల ఉన్మూలన)

## ప్రతిభయొక్క బీజాంకురములు ప్రతి ఒక్కరిలోను ఉన్నాయి:

కారు రోడ్డు మీద పోవటానికి, దానిలోని భాగములు పనిచేయడానికి కారణము పెట్రోలు నుండి శక్తిగా పరిణతి చెందుట. అదే విధముగా మానవుని అంగ-ప్రత్యంగ లన్నియు బ్రహ్మరంధ్రము నుండి ప్రవహించే విద్యుత్ప్రవాహము వల్లనే పనిచేస్తాయి. బ్రహ్మరంధ్రమునకు కూడా స్వతంత్ర కర్తృత్వము లేదు. అది అఖిల బ్రహ్మాండములో సంవ్యాప్తమై ఉన్న మహాశక్తితో సంబంధము పెట్టుకొని అవసరమైన శక్తిని వ్యక్తికి ఇస్తుంది. సాధారణముగా ఈ విద్యుత్ప్రవాహము యొక్క అతిస్వల్ప అంశమే మనము ఉపయోగించుకుంటాము. కాని దీని సామర్థ్యము ఎంత ఎక్కువ అంటే తద్వారా లభించే ఫలితాలను రిద్ధి సిద్ధులుగాను., దివ్య విభూతులుగాను గుర్తిస్తాము. ప్రతిభను మేల్కొల్పుటకు శరీరములోని ఓజస్సును, మనస్సులోని తేజస్సును. ఆత్మలోని వర్చస్సును మేల్కొల్పాలి. ఈ త్రివిధ జాగరణ త్రిముఖీ గాయత్రిని ఉపయోగించుకొని సవితతో సంబంధము పెట్టుకొనుట వల్ల సంభవము అవుతుంది.

మనం మనిషిగా పుట్టాం మనం తెలుసుకోవలసింది కొన్ని కష్టాలను అనుభవించాలి. అవి జీవితములో ఒక భాగము. విత్తుకొద్దీ ఫలము అంటారే. అలాంటిదే మన ప్రవృత్తిని బట్టి మన జీవితము ఆధారపడి ఉంటుంది. అలసట, నిరాసక్తత, సందేహము ఇలాంటివి మనస్సుకు ఏ పనిలోనైన అంతర్గతముగా శక్తినిచ్చే మూలకారకాలు. కాలగమనంలో వాటి ఫలితాలను మనం అందుకుంటాం.

నీకు ఏది అభిలషణీయమో, ఆనందదాయకమో అలాంటి పనినే ఎన్నుకో. అందులో సంపూర్ణముగా నిమగ్నమై పనిచేయి. ఏ సంఘటనకు నిరాశ చెందకు. నీపైనే నీకు అధికారముంది కాని ఎదుటి వారిపై ఎలాంటి హక్కు లేదు. దేనిని విమర్శించకు. ఆశించకు. భయపడకు. చివరకు అన్నీ సవ్యంగా ముగుస్తాయి. అనుభవాలు జీవితములో ఒక భాగము మాత్రమే నీవు అతి సమర్థ సత్తా మీద ఆధారపడి ఉన్నావు కాబట్టి నిరాశ చెందకు.

*Printed Book Packet*

*To*

mission RK
SSS-Hyderabad
Phone: 23334474

**Printed & Published by Editor, P. Sita Ramudu,**
**Swarna Yugam, Gayatri Building Constructions,**
**Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.**

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 జూన్ 1997 సంచిక - 5



విడిప్రతి : రూ. 2-50

# విషయ సూచిక

## త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము


1. గురు ధ్యానము స్ఫూర్తి, ప్రేరణ, ఉత్సాహము
2. గంగానదీ స్నానము - సంపూర్ణ పవిత్రత
3. కాలభైరవ స్వరూపాలు - వేదములు - పరుశువేధి - ప్రేమతత్వము
4. కల్పవృక్షము - కర్మ, భక్తి, జ్ఞానయోగములు
5. కామధేనువు
6. పద్మము - అయాచక, అపరిగ్రహ వ్రతము

త్రిముఖీ గాయత్రీ మాత

8. చరణములు, నాభి చక్రము
9. జపమాల, దమరు, శంఖము
10. శాంభవి, వైష్ణవి, బ్రాహ్మీ
11. సుదర్శన చక్రము, త్రిశూలము, కమండలము



ఈ పత్రిక సంవత్సర చందా రూ. 40/-లు ఎం.ఓ. ద్వారా

**పి. సీతారామయ్య**

ఎడిటర్, స్వర్ణయుగము

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,

నటరాజ్ థియేటర్ వద్ద,

భీమవరం - 534 202 :: ప.గో. జిల్లా.


పరిజనులకు నమస్కారములు,

తరతరాలుగా భగవానుని లీలలను ప్రకటిస్తూ, ప్రపంచానికి జ్ఞానజ్యోతిని చూపించిన ఈ భరతభూమి, భగవానుని క్రీడాస్థలి అయిన ఈ పవిత్రభూమి. ఋషుల కార్యస్థలి అయిన ఈ పుణ్యభూమి తన దీర్ఘకాలపు నిద్ర నుండి మేల్కొన్నది. ఋషుల జ్ఞానజ్యోతిని చేతబట్టి, అజ్ఞానాంధకారములో మునిగి ఉన్న ప్రపంచానికి వెలుగు చూపుతూ స్వర్ణిమ కాంతులను వెదజల్లుతోంది. దేవ సంస్కృతిని, ఋషుల వారసత్వాన్ని విడనాడి విదేశీ సంస్కృతి వ్యామోహంలోపడి గొర్రెలవలె భ్రమపడుతున్న తన బిడ్డలను చూసి, మీరు సింహపు పిల్లలు లేచి గర్జించమని నినదిస్తోంది. నూతన యుగానికి కావలసిన వాతావరణం నిర్మాణం చేయటంలో మహాకాలునితో భుజం కలిపి పని చేయమని ఉద్బోధిస్తోంది.

భావావేశముతో కాని, కవితా ధోరణితోగాని వ్రాసిన మాటలు కావు ఇవి. గత 5, 6 సంవత్సరాలుగా జరుగుతున్న పరిస్థితులను గమనిస్తూ, నిశిత పరిశీలనాశక్తి గలిగిన వ్యక్తులు చెబుతున్న వాక్యాలు ఇవి. ఈ దేశములో ఒక నిశ్శబ్ద సాంస్కృతిక విప్లవం మొదలయింది. సనాతన భారతీయ సాంప్రదాయము పట్ల, సదాచారముల పట్ల ప్రజలలో అభిరుచి పెరగటం మనం బాగా గమనించవచ్చు. ఈ కాలంలో మన మధ్య తిరుగుతూ మనకోసం అహరహము శ్రమిస్తున్న మహాత్ములు, అవతారపురుషుల ప్రయత్నాలు ఫలిస్తున్న శుభ తరుణమిది.

అనేకమంది భవిష్యవేత్తలు, మహాత్ములు 2000 సంవత్సరము తర్వాత భూమి స్వర్గతుల్యంగా మారుతుందని చెప్పున్నారు. మనిషి సుఖ పడటానికి కావలసిన మొత్తము సౌకర్యాలు, సాధనా సంపత్తి ఇప్పటికే భౌతిక విజ్ఞానం అందజేసింది. ఈవిధంగా పాశ్చాత్య దేశాలు తమవంతు పాత్రను నెరవేర్చాయి. ఈ భౌతిక సుఖాలు, సంపదలు మాత్రమే మనశ్శాంతిని ఇవ్వలేవని, దానికి తోడు ఆధ్యాత్మిక దృష్టికోణము ఉండాలని మనిషి ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నాడు. మనిషి సుఖశాంతులతో దేవతలవలె బ్రతకటానికి కావలసిన జీవితవిధానాలను ఋషులు తమ వారసత్వంగా భారతీయ

సంస్కృతి ద్వారా అందజేశారు. ఆ జీవన విధానాలను వివిధ దేవీదేవతల రూపాలలో అందజేశారు.

మనము సాధించవలసిన లక్ష్యాలను, మనలో తెచ్చుకోవలసిన లక్షణాలను, మనము పాటించవలసిన ఆదర్శాలను వివిధ దేవీదేవతల యొక్క వాహనాలు, ఆయుధాలు, ఆభరణాలు ఎలా తెలియజేస్తున్నాయో మనము అర్థముచేసుకొని ఈ జ్ఞానాన్ని యావత్ ప్రపంచానికి అందజేసి, ఋషుల సంతతివారము అని గర్వపడదాము.

మనిషి సంపూర్ణ సుఖశాంతులతో భగవానుని రాకుమారునిగా జీవించగలిగే జీవనవిధానము. గాయత్రీ జీవన విధానములో ఉంది. అందుచేతనే భారతీయ సంస్కృతికి గాయత్రీని తల్లిగా, యజ్ఞాన్ని తండ్రిగా చెప్తూ ఉంటారు. ఈ నూతన యుగపు జీవన విధానాన్ని త్రిముఖీ గాయత్రీ ధ్యానవిధానం రూపంలో డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు అందించారు. ఆది శంకరాచార్యుల వారిచేత కూడ ఈ త్రిముఖీ గాయత్రీ ప్రచారం చేయబడింది.

1996 మే నెలలో వాడరేవు నందు (చీరాలకు దగ్గరలో) జరిగిన 9 రోజుల విశిష్ట సాధనా శిబిరమునందు గాయత్రీ జయంతి (జ్యేష్ఠ. శుక్ల దశమి) నాడు మాష్టారుగారు ఇచ్చిన ఈ ధ్యానవిధానము మనము అర్థము చేసుకుని ఆచరిస్తూ, సాటి మానవ జాతికి అందజేయటానికి కావలసిన శక్తిని, ఉత్సాహాలను ఇవ్వమని భగవానుని కోరుకొందాం.

జై మహాకాల్ - జై జై మహాకాల్

*తన ఆలోచనా సరళి, తన వ్యవహారమును, తన నడవడికను పూర్తిగా పరిష్కరించుకున్నవాడే నిజమైన సాధకుడు. వీరు గురువుల కొరకు వెతుకునవసరము లేదు. మహాత్ములే వీరి వద్దకు పరుగు పరుగున వచ్చి మార్గమును చూపించుటయే గాక, వ్రేలు పట్టుకొని నడిపిస్తారు. అడుగులు తడబడితే ఎత్తుకొని భుజముల మీద మోసుకొని ముందుకు తీసుకొని వెళ్తారు.*

*- పండిత శ్రీరామశర్మ ఆచార్య.*



# త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

*(3 సార్లు ఓం కారము. గురుబ్రహ్మ, 3 సార్లు గాయత్రీ మంత్రము)*

మంత్ర జపముతో పాటు ధ్యానం చేయటం కూడా అవసరం. ధ్యాన విధానము ఇవాళ గాయత్రీ జయంతి కనక దానికి కావలసిన విధానం ఏమిటో, ధ్యాన ప్రక్రియ ఎలా చేసుకుంటాము. గాయత్రీమాత చేతిలో ఉన్నటువంటి ఆయుధాలను ఎలా ఉపయోగించుకోవాలో నిత్య జీవితంలో నేర్చుకుందాం ఇవాళ.

## గురు ధ్యానము

కళ్ళు మూసుకొని పూజ్య గురుదేవులు. సోఫా మీద కూర్చొని ఉన్నారు అనే భావన చేసుకోండి. ఆయన రెండు కాళ్ళ బొటన వేళ్ళు దగ్గరగా పెట్టి ఉన్నాయి. ఆ తెల్లటి జుట్టు. కళ్ళు , ఖద్దరు చొక్కా. పంచా మనకి ఎదురు గుండా కూర్చొని ఉన్నారు. మొత్తం మర్చిపోండి ఇంక ధ్యానంలో . ఏ వస్తువు గురించి ధ్యానం చేస్తున్నామో అది తప్ప ఇంక ఏమీ మన కంటి ముందు ఉండకూడదు. ఇంకో ఆలోచన రానివ్వకండి. చెప్తూ ఉన్నది జాగ్రత్తగా వింటూ. ఆచరణ చేయండి. గురువు యొక్క రెండు బొటకనవేళ్ళు మీద మన శిరస్సును పెట్టి సాష్టాంగ ప్రణామం చేసుకున్నాం. మన ఆజ్ఞా చక్రము గురువు యొక్క రెండు అంగుష్టముల మీద రెండు బొటకన వేళ్ళు మీద ఉంది. ఈ స్పర్శను అనుభవించండి. ఆ గురువు యొక్క కాలిగోరు యొక్క స్పర్శ మన రెండు కనుబొమ్మల మధ్య ప్రదేశములో పడుతోంది. సాష్టాంగ నమస్కారము చేస్తున్నారు మీరు. చాచి ఉన్న చేతులు మధ్యన గురువు పాదాలు ఉన్నాయి. చేతులు గురువు పాదాల వెనకాతలకి నమస్కార ముద్రలో చాచి ఉంటాయి. గురువు పాదాలు మన రెండు చేతుల మధ్య, శిరస్సు గురువు యొక్క పాదముల బొటకనవేళ్ళు మీద. ఆ స్పర్శ మీకు తెలియాలి. గురువు పాదాల యొక్క స్పర్శ మీ ఆజ్ఞాచక్రము మీద.

ఆయన కుడిచేతిని మన సహస్రారం మీద ఉంచారు. కుండలినీ జాగరణ. సహస్రారము నుంచి గురువు పాదాల నుంచి మన సహస్రారము

నుంచి మెల్లిగ్గా ఆజ్ఞా, విశుద్ధి. అనాహతము, మీరు దండలో పడుకొని ఉన్నారు. మణిపూరకము...మణిపూరకము...మణిపూరకము క్రింద నుంచి స్వాధిస్టానము, స్వాధిస్టాము క్రింద నుంచి మూలాధారము. గురువు యొక్క చేతిలోంచి మన సహస్రారము మీద ఉన్న గురువు యొక్క చేతిలోంచి మన కుండలినీ జాగరణకు కావలసిన శక్తి లభిస్తోంది. మూలాధారము వరకు ప్రసరించినటువంటి ఆ శక్తి మళ్ళాపైకి ఆజ్ఞా వరకు, ఆజ్ఞా నుంచి మూలాధారము వరకు. మనము అలాగే పడుకొని ఉన్నాం. గురువు యొక్క శక్తి మన కుండలినీని జాగరణ చేస్తోంది. దీని ద్వారా మనలో ఉన్నటువంటి మానసిక దుష్ప్రవృత్తులు, ఆలసత్వము, Postphone చేసే గుణము వదులు కుంటున్నాం. పోతోందది. స్ఫూర్తి, ప్రేరణ లభిస్తున్నాయి. ఆ ఉత్సాహము. do or die అనే కార్యదక్షత మనలో ప్రవేశిస్తోంది. ఏ సాధనలో అయినా ఆ స్పిరిట్ ఉంటే తప్ప ఆ సాధన యొక్క పరమార్థత రాదు. ప్రతి సాధన యొక్క ఫలితాలను పొంది తీరుతాను అనేటటువంటి శక్తి గురువు ఇస్తాడు. ఆ ఉత్సాహము గురువు ఇస్తాడు. ఆ ప్రేరణ గురువు ఇస్తాడు. ఆ ప్రేరణ మనకి గురువు నుంచి లభిస్తున్నది.

## *గంగానదీ స్నానము- పవిత్రత*

గురువు దగ్గర ప్రేరణ తీసుకుని లేచి కూర్చొని. గంగానది ప్రవాహము మన ఎడమవేపు నుంచి కుడివేపుకి ప్రవహిస్తోంది, గంగానది ప్రవాహము. ఆ ప్రవాహంలో స్నానం చేస్తున్నాం మనం. శరీరాన్ని స్నానం చేస్తే ఎలా శరీరంలోని కషాయ కల్మషాలు దూరం అవుతాయో మన సూక్ష్మ, కారణ శరీరాలలోని ప్రవృత్తులన్నీ కూడ పరిశుద్ధమవుతున్నాయి. స్వచ్ఛతను పొందుతున్నాయి. మన సూక్ష్మ శరీరము మన శరీరానికి సుమారు 6 అంగుళాల దూరంలో ఈ శరీర ఆకృతిలాగే ఉంటుంది. అది జ్ఞాన గంగలో. భౌతిక గంగానదీ స్నానము ఎలాగ మన మాలిన్యాలను, పాపాలను కడిగివేస్తుందో, జ్ఞానగంగ నా పాపాలను, నా దుష్ప్రవృత్తులను అనేక జన్మల సంచితమైనటువంటి ప్రారబ్ధకర్మను పూర్తిగా తుడిచివేస్తున్న భావన చేసుకోండి. సముద్రపు అలలు మీకు తగులుతే ఎలాగ మీ శరీరము కదులుతుందో అదే విధంగా మీ సూక్ష్మ శరీరంలో ఉన్నటువంటి కుసంస్కారాలు, అనేక జన్మల సంచిత, ప్రారబ్ధ కర్మ పోయి నూతన కర్మ, దిగ్విజయ యాత్ర



చేయగలిగేటటువంటి కర్మ గురువుకి అత్యంత ప్రీతి పాత్రమైనటువంటి కర్మ మన సూక్ష్మ శరీరంలో. కారణ శరీరంలో ప్రవేశిస్తున్నటువంటి భావన. పవిత్రత. సంపూర్ణ పవిత్రత మనోవాక్కాయ కర్మలలో పవిత్రత ఆపాదించు కుంటున్నాం.

## కాల భైరవస్వరూపాలు - పరశువేది-ప్రేమతత్వము

జ్ఞాన గంగలో స్నానం చేసింతర్వాత ఒడ్డుమీదకు వచ్చి కూర్చున్నాం. గంగ మధ్యలో నాలుగు శిలల మీద నాలుగు వేదమూర్తులైనటువంటి కాలభైరవ స్వరూపాలు, ఆ కాలభైరవస్వరూపాలు. ఆ శిలలు పరుశువేదితో తయారు చేయబడినటువంటి శిలలు. పరశువేది దేనితో స్పర్శలోకి వస్తుందో ఆ వస్తువు బంగారంగా మారిపోతుంది. అదేవిధంగా మన స్పర్శలో మన Contact లోకి వచ్చిన వారందరూ కూడా మన ప్రేమతత్వంలో మునిగిపోయి, మనకి అత్యంత ప్రీతిపాత్రులుగా మారుతున్నారు. ఎవరికీ కూడా నోటితో మనమేం చెప్పం. మన స్పర్శ. మన ఉపస్థితి చాలు. మన ప్రేమతత్వం చాలు మనుష్యులను మార్చివేయటానికి. ప్రేమ ఎక్కడైతే ఉంటుందో అక్కడ దోషాలను గుర్తించం, ఇంకా మనం ఎవర్నైతే ప్రేమిస్తున్నామో ఇంకా ఏం చేయగలం వారికి అని ఆలోచిస్తాం తప్ప, నాకేం లాభం అని ఆలోచించం.

ఆ సేవా భావము, ప్రేమతత్వము పరస్పరము కలిసి ఉంటాయి ఎప్పుడూ కూడ. ఆ ప్రేమతత్వము వేదజ్ఞానం ద్వారా మనం పొందుతున్నాం. వేదాలు చదివామనే అహంకారము, వేదజ్ఞానము మనకు మాత్రమే తెలుసు అనేటటువంటి అహంకారము రానివ్వకుండా ప్రపంచములో ఉన్న ప్రతీ వ్యక్తి మీద కూడా నిరంతరము మనలోంచి ప్రేమ తరంగాలు ఉద్భవిస్తూ వాళ్ళను ముంచెత్తుతూ ఉండాలి. అడవిలో గులాబి పువ్వు ఉన్నా, ఇంటిలో గులాబి పువ్వు ఉన్నా. భగవంతుడి చరణాలమీద గులాబి పువ్వు ఉన్నా ఎక్కడ గులాబి పువ్వు వేసినా ఆ వాసన వస్తూనే ఉంటుంది, సువాసన. అలాగే మనం ఎక్కడ ఉన్నా కూడా ప్రేమమయ స్వరూపులుగా ఇతరులకి మనమేం చేయగలం, అది చిన్నపనా, పెద్దపనా అని కాకుండా.

సేవా భావానికి పరాకాష్టగా హనుమంతుణ్ణి నిన్న చెప్పుకున్నాం మనం. మనం ప్రేమించేటటువంటి వ్యక్తి శ్రీరాముడు అయితే ఎక్కడెక్కడ

అతనికి సేవ చేయవలసిన అవసరం వచ్చిందో అక్కడక్కడ హనుమంతుడు ముందుంటాడు. సీతను వెతకాలి అంటే హనుమంతుడు ముందుంటాడు. వారధిని దాటాలి అంటే హనుమంతుడు ముందుంటాడు. వారధి కట్టాలి అంటే హనుమంతుడు ముందుంటాడు. లక్ష్మణుడికి శక్తి తగిలి మూర్ఛపోయాడు అంటే హనుమంతుడు ముందుంటాడు. అన్నిపనులు నాచేతే చేయిస్తారా, అన్నీ నేనే చేయాలా అనేం అడగలేదతను. అన్నీ నేనే ముందు చేస్తాను అని ముందుకు వచ్చాడు.

ఆ సేవాభావము చిన్నపనైనా, పెద్దపనైనా, ఇంటిలోపనైనా బయటపనైనా, మనపనైనా, మన ఫ్రెండ్స్ పనైనా, మనకి అపరిచితులెవరైనా తారసపడితే వాళ్ళ పనైనా కూడ మన పరిస్థితినిబట్టి, మన శక్తిని బట్టి మన అవకాశాన్ని బట్టి చేస్తాము అనేటటువంటి ఉదాత్తమైనటువంటి నిర్ణయము. ప్రేమ. సేవ. ప్రేమ ఉంటే ప్రక్కనే సేవ ఉంటుంది. సేవ చేయటం నేర్చుకుంటే ప్రక్కనే ప్రేమతత్వం ఆవిర్భవిస్తుంది అనేటటువంటి ఋషుల వాక్కును అర్థము చేసుకుంటూ, రాళ్ళమీద ఉన్నటువంటి ఆ 4 కాలభైరవ స్వరూపాలకి నమస్కారం చేసుకుంటూ అటువైపు ఒడ్డున కల్పవృక్షము.

## కల్ప వృక్షము- కర్మ, భక్తి, జ్ఞాన యోగములు

కల్పవృక్షము యొక్క మూలము నుంచి సుమారు 6 అడుగులు ఎత్తు వరకు కాండము. ఈ కాండమే ఓంకార స్వరూపము. భారతీయ సంస్కృతి అనే వృక్షానికి కాండము ఓంకారము. ఈ ఓం కారము మూడు కాండములుగా మారుతుంది పైన. భూర్, భువః, స్వః. 'భూర్' కర్మయోగము, 'భువః' భక్తి యోగము. 'స్వః' జ్ఞానయోగము. ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశించగోరేటటువంటి వారము మనమందరము కూడా నిత్యజీవితంలో ప్రేమ, సేవ అందిస్తూ మన వ్యక్తిగత జీవితంలో Personal life లో ఓంకారోపాసన. ఓంకారోపాసన అంటే జాగ్రద. స్వప్న, సుషుప్తి అవస్థలను గుర్తించాలి మనం. ఎలా గుర్తిస్తాం

జాగ్రదావస్థలో కర్మయోగము. మెలకువగా ఉన్నప్పుడు పని, పని, పని. Work is worship 16గంటలు, 18 గంటలు వీలైతే 20 గంటలు పనిచేసేటటువంటి సామర్థ్యాన్ని పెంపొందించుకుంటాం. నిరంతరము ఏదో ఒక పనికివచ్చే పనిచేస్తాం. మనకైనా పనికిరావాలి, ఇతరులకైనా



పనికిరావాలి మనం చేసేటటువంటి పని. మనకోసం జ్ఞాన సముపార్జన, ఇతరుల కోసము మనకున్న జ్ఞానంతో సేవచేసేటటువంటి అవకాశాన్ని కల్పించుకోవటము. కర్మయోగము, జాగ్రాదావస్థలో చేయవలసింది ఇది, కర్మ చేస్తూ, సేవ చేస్తూ జ్ఞానాన్ని సముపార్జించుకుంటాం. ఎలా సముపార్జించుకుంటాం? ఏ విధమైనటువంటి జ్ఞానాన్ని సముపార్జించు కుంటాం ?

తత్ సవితుః వరేణ్యం కర్మయోగములోని నిత్యజీవితములో మూడు పుష్పములు మన జీవితంలో కాయాలి. ఎరుపు రంగు పువ్వులు, కర్మయోగపు పువ్వులు, శక్తికి ప్రమాణమైనటువంటి పువ్వులు కాయాలి. 'తత్' శరీర విజ్ఞానము మొత్తము మనకి తెలియాలి. భౌతిక విజ్ఞానము భౌతిక శరీరం గురించి మనకు బాగా తెలియాల్సిన పనిలేదు కాని, సూక్ష్మ శరీరము యొక్క అవయవాలు, సూక్ష్మశరీరము యొక్క జ్ఞానము అదీ 'తత్' శబ్దముతో అంచేత కర్మయోగ సాధనలో నిరంతరము ఒక గంట ప్రతీ రోజు గూడా సూక్ష్మశరీర నిర్మాణములో ఉన్నటువంటి, సూక్ష్మ శరీర భాగములలో ఉన్నటువంటి 5 కోశములను, 6 చక్రముల గురించి అధ్యయనము చేస్తాను. నిరంతరము ప్రతీ రోజు దాని గురించి ఎంతో కొంత తెలుసుకుంటాను. మొదటి పువ్వు అది చెప్తుంది మనకి. సూక్ష్మ కారణ శరీరాల నిర్మాణం యొక్క సైద్ధాంతిక అధ్యయనము, ప్రాక్టికల్ కాదు థియరిటికల్.

చేసిన అధ్యయనము 5 కోశాలను, 6 చక్రాలను ఉపయోగించు కోవాలి. తెలిస్తే సరిపోదు. 5 కోశాలు, స్థూల, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ. ఆనందమయ శరీరాలు, ప్రతీ శరీరములో కూడ ఈ 6 చక్రాలు ఉంటాయి మనకి. ఈ 6 చక్రాలు పుష్పించి దివ్యవాక్కు, దివ్యశ్రవణము చేయగలుగుతాం. భౌతికమైనటువంటి రణగొణ ధ్వనులు విన్పించవు. ట్యూన్ మారుస్తే, అంతర్గతంగా మనం ప్రయాణం చేస్తే, బాహ్యమైనటువంటి శబ్దాలు ఏవీ విన్పించవు. దివ్యమైనటువంటి శబ్దములను మాత్రమే నేను వింటాను. భౌతిక జగత్తులో గూడా పనికిరాని శబ్దాలు, మనస్సుకు బాధపెట్టే శబ్దాలు ఎవరైనా ఉచ్చారణ చేస్తే వాటిని పట్టించుకోము. గురువుల యొక్క, అతిసర్దమైనటువంటి వాణినే నేను వింటాను. వారి యొక్క స్పర్శనే అనుభూతి చెందుతాను. వారి యొక్క

రూపాలనే దర్శనము చేస్తాను. ప్రతీవారిలోను వారి యొక్క రుచి, వారి యొక్క వాసన నేను అనుభూతి చెందుతాను అనేటటువంటి ప్రాక్టీస రెండవ పుష్పము సవితుః సూర్యుడు ఎలాగైతే తన కాంతివంతమైనటువంటి కిరణాలను సర్వత్రా వెదజల్లుతాడో, అదే విధంగా నా యొక్క ఆలోచనా కిరణాలను వెదజల్లటం నేర్చుకుంటాను. మనకు ఇంకా ఆలోచించటం స్పష్టంగా అర్థం కాలేదు. ఆలోచనా విధానం మార్చుకొని ఒకే విషయం మీద నిరంతరము, సమగ్రముగా ఆలోచించటము నేర్చుకొని, ఏ పని చేసినా భౌతిక జీవితంలో ఈ సమగ్రమైనటువంటి ఏకాగ్ర కిరణాలను ఉపయోగించుకుంటాను అనే భావనతో కర్మయోగము యొక్క రెండవ పుష్పము.

'తత్' స్వాధ్యాయము, 'సవితుః' స్వాధ్యాయము చేసినటువంటి జ్ఞానాన్ని ప్రాక్టీసులో పెట్టుకోవటం, 'వరేణ్యం' మామూలుగా ప్రాక్టీసులో పెట్టటం కాదు, 'వరేణ్యం' శ్రేష్ఠమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలి మన అందరంగూడ. తీర్చిదిద్దబడాలి. ఆ గాయత్రీ శక్తితో, కల్పవృక్షము యొక్క శక్తితో 3 పువ్వులు మనలో వికశించాలి. స్వాధ్యాయము, అభ్యాసము, శ్రేష్ఠత్వము. నిత్యజీవితంలో ఇదీ మనకి కావలసిఉంది. ఉదాత్తమైనటువంటి ఋషి మయ జీవితము ఎలా ఉంటుందో తెలుసుకోవాలి, స్వాధ్యాయం ద్వారా. అభ్యాసము ద్వారా ఆ ఋషిమయ జీవితాన్ని ప్రాక్టీసులో పెట్టుకుంటూ ఋషులవలె శ్రేష్ఠమైన వ్యక్తిత్వము కలగటము 'తత్ సవితుర్ వరేణ్యం' అనేటటువంటి 3 పువ్వులు, కర్మయోగము యొక్క 3 పువ్వులు.

మధ్య ఉన్నటువంటి కాండ, భక్తియోగము. భర్గో దేవస్య ధీమహి. ప్రాయశ్చిత్త విధానం నేర్చుకోవాలి మనం. ప్రతీ కర్మకు ఒక ప్రాయశ్చిత్తం ఉంటూ ఉంటుంది. ఆ ప్రాయశ్చిత్త విధానాన్నే దానము, దక్షిణ అన్నారు. దానము చేయటం నేర్చుకోవాలి. దక్షిణ ఇవ్వటం నేర్చుకోవాలి. ముఖ్యముగా జ్ఞానదానము, అన్ని దానాల కంటే కూడా చాలా గొప్పది. దానము అనగానే ఒక రూపాయో రెండు రూపాయలో చేతిలో పెట్టేసి చాలా గొప్ప పని చేశాం అనుకోకుండా మనకి ఉన్నటువంటి జ్ఞానాన్ని ఇతరులకి పంచిపెడతాము అనేటటువంటి నిర్ణయము భర్గో. భర్గో అంటే అంధకారాన్ని పొగొట్టుట, వేయించుట. అంచేత ఇతరులలో ఉన్నటువంటి అజ్ఞానాన్ని పొగొట్టటానికి నాకున్నటువంటి జ్ఞానాన్ని ధానం చేస్తాను.



ఈ జ్ఞానాన్ని దానం చేయటంవల్ల నేను ఏ ప్రతిఫలము ఆశించను అనేటటువంటి నిర్ణయము 'దేవస్య'. దేవతా లక్షణము ఏమిటి అంటే ప్రతిఫలము ఆశించకుండా ఇవ్వటం. భూమిని మనం దున్నుతాం. నాగలితో భూమి యొక్క శరీరాన్ని చీల్చుతాం. చీల్చివిత్తనం నాటితే బాధపడకుండా 'భర్గో' భూమిని చీల్చటం అంటే, 'భర్గో' వేయించటం, దాన్ని బాధపెట్టటం. బాధపెట్టినా చివరికి మనకేం ఇస్తుంది, అన్నాన్నిస్తుంది. ఫలాలు కూడా రాయిపెట్టి కొట్టినా చెట్లు కూడా రాయిపెట్టి కొట్టినా ఫలాల నిస్తాయి. అదే విధంగా ఎదుటివాళ్ళు మనల్ని అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా మనము క్రాస్, క్రైస్ట్‌వలె క్రాస మీద ఎక్కిపోయినా కూడా, ఎదుటివాళ్ళకి ఆ జ్ఞానము పంచి పెట్టటంలో ఎప్పుడూ కూడా నేను వెనకంజవేయను. సాధ్యమైనంత వరకు చెప్తాను. ఆ భావనని కలుపుకునేటటువంటి భర్గోదేవస్య.

ఎప్పుడొస్తుంది అది. ధీమహి. మనలో ధారణా శక్తి పెరుగుతే. ప్రతీ పని చేస్తున్నప్పుడు సంపూర్ణమైనటువంటి ఒక జ్ఞానము అంశ మన మనస్సులో ధారణ చేస్తూ ఉంటాం. ఏ పని ఎందుకు జరుగుతోంది. ఏ పరిస్థితి ఎందుకు వచ్చింది అనేటటువంటి జ్ఞానము మనము ధారణ చేయగలుగుతే, ఆ విషయాన్ని అర్థం చేయగలుగుతే, భక్తి అంటాం దాన్ని. పరిస్థితులను కేవలము పరిస్థితులుగా చూడకండి, భక్తి దృష్టితో చూడండి. భక్తిగా చూస్తే ప్రతీ వస్తువులోను దేవత్వం కన్పిస్తుంది. అందుకే భక్తి అంటాం మనము. ఒక రాయిని భక్తిగా చూస్తే శివుడు కన్పిస్తాడు, ఒక క్యాలండరు మీద ఉన్నటువంటి వెంకటేశ్వరస్వామి చిత్రాన్ని భక్తిగా చూస్తే వెంకటేశ్వరస్వామి కన్పిస్తాడు. రెండు కర్రముక్కలు అడ్డంగా పెట్టి ఉంటే, క్రాస అనుకోకుండా, కర్రముక్కలు అనుకోకుండా భక్తిగా చూస్తే క్రైస్ట్ కన్పిస్తాడు. తూర్పు దిక్కుగానో. ఎటుదిక్కుగానో భక్తిగా చూస్తే సంపూర్ణ భగవదంశ కన్పిస్తూ ఉంటుంది. భర్గో దేవస్య ధీమహి. ఇది ధారణ చేయండి. ప్రతీ వస్తువుని, ప్రతీ ఇంద్రియాన్ని, ప్రతీ పరిస్థితిని భక్తిగా చూట్టం నేర్చుకోండి. ఇది ధారణ చేసుకోండి, భక్తిని. ఇది రెండవ కాండ 'భువః' భక్తి యోగము.

మూడు పువ్వులు భక్తి యోగములో ఉన్నాయి. మొట్టమొదటి పువ్వు జ్ఞానదానము. రెండవ పువ్వు జ్ఞానదానము చేసినా ఏమీ ఆశించక పోవటం. మూడవ పువ్వు ప్రతీ పరిస్థితిని కూడ ఆ కరుణామయ స్వరూప

మైనటువంటి ఆ పరమేశ్వరుడు మనకి అందించినటువంటి పరిస్థితి, భక్తిగా చూడండి. వచ్చిన సుఖాన్నయినా భక్తిగా చూడండి. వచ్చిన కష్టాన్నయినా భక్తిగా చూడండి. దీన్ని ధారణ చేయండి. భర్గో దేవస్య ధీమహి, ధారణ చేయుచున్నాము. కర్మయోగమయింది. భక్తి యోగమయింది. కర్మయోగములో స్వాధ్యాయము, అభ్యాసము. శ్రేష్ఠత్వము. భక్తి యోగంలో జ్ఞానదానము, జ్ఞానదానం చేసిన తర్వాత ఫలితము ఆపేక్షించకుండా ఉండటం. ప్రతి పరిస్థితిని కూడా భక్తిమయ దృష్టితో చూడటము.

'స్వః' జ్ఞానయోగము. ధియో యోనః ప్రచోదయాత్. 'ధియో' మనందరి సమ్మిళిత ఆలోచనా శక్తి, ఏకాగ్రత, మనస్సులో వచ్చేటటువంటి ఆలోచనల్లో క్రమబద్ధత ఏర్పరచుకుంటూ, 'యోనః' అందరము, ప్రచోదయాత్ సన్మార్గము వేపు వెళుదుముగాక అనేటటువంటి జ్ఞానయోగము ఆలోచనల్లో చేసిన మార్పు, సమ్మిళితమైనటువంటి ఆలోచనల్లోని మార్పు అద్భుతాలను సాధిస్తుంది. సమ్మిళితంగా నిర్ణీత కార్యక్రమ ప్రకారము మూడు. మూడు నెలల లక్ష్యాలను మనస్సులో ఉంచుకుంటూ మనమందరము కూడ కలిసి, 'ధియో' మన ఆలోచనా తరంగాలన్నీ కూడా కలిసి ఒక మహాసముద్రముగా, పెనుతుఫానుగా మారి, మనందరినీ గూడ ఇప్పుడున్న స్థాయి కంటే గూడ ఉచ్ఛమైనటువంటి స్థాయి వేపుకు వెళ్ళగలిగేటటువంటి జ్ఞాన మార్గము మనము తెలుసుకొని, కల్పవృక్షము ద్వారా ఈ మొత్తము కల్పవృక్షము ద్వారా ఈ నేర్చుకున్న తొమ్మిది పువ్వులు గూడ తొమ్మిది రత్నాలు, నవరత్నాలలాంటి ఆదర్శాలు, వీటిని ఆచరణలో పెట్టుకుంటే కల్పవృక్షమే ఇది. మీరు ఏవిధమైనటువంటి కోరికలు కోరుకుంటారో ఆ విధమైనటు వంటి కల్పవృక్షము యొక్కచ్ఛాయలో మనకు లభిస్తూ కామధేనువు.

## కామధేనువు

1) సమయ, ఇంద్రియ, ఆలోచనా, అర్థ సంయమనాలు

2) ప్రతీ రోజు క్రొత్త జన్మ, ప్రతీరాత్రి క్రొత్త మృత్యువు.

3) బాధ్యత, త్రికరణ శుద్ధి, ధైర్యము, ఇంగిత జ్ఞానము

నాలుగు శిలలమీద కాలభైరవ స్వరూపాలు, ప్రేమ తత్వము. ఒడ్డున కల్పవృక్షముచ్ఛాయ, తపస్సు చేసేటటువంటి లక్షణము. తపస్సువల్ల



సాధించలేనిది, పొందలేనిది ఏదీ లేదు కనుక అక్కడ నుంచి కామధేనువుకు వస్తాం. అమృతము, కామధేనువు యొక్క పాలు తాగితే అమృతత్వము లభిస్తుంది. శరీరంలో ఉన్నటువంటి నేను అజరము, అవినాశి అయినటువంటి ఆత్మను. దీనిని గుర్తుంచుకుంటాను. దీనిని గుర్తుంచుకోవటానికి 4 సంయమాలను నేను పాటిస్తాను జీవితంలో. ఆ 4 సంయమనాలు మనకు కాళ్ళలాంటివి. ఏ విధంగా అయితే కామధేనువు 4 కాళ్ళమీద నించొని ఉంటుందో ధర్మము. ఋషిమయ జీవితము గూడ నాలుగు కాళ్ళమీద నుంచొని ఉంటుంది. కామధేనువు యొక్క 4 కాళ్ళమీద. ఆ నాలుగు, సమయ సంయమనము, సమయాన్ని సద్వినియోగపరచుకోవటం. కేంపుకి వచ్చాము. కేంప్‌లో ఉన్నాము. కేంప్‌లో ఉన్నటువంటి ప్రతి నిముషాన్ని సద్వినియోగము పరచుకోవటానికి ప్రయత్నం చేయండి. ఇంతమంది ఒకే భావనతో కలిసివచ్చి కూర్చొని కూడా మామూలు విషయాలు మాట్లాడుకోకుండా. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకునేటటువంటి విధానము నేర్చుకుని వెళదాం. ఇంటి దగ్గర కూడా సమయం సంయమనము అమృతత్వానికి మొట్టమొదటి మెట్టు.

సమయ సంయమనము తర్వాత రెండవ మెట్టు ఇంద్రియ సంయమనము. సాధనకి కూర్చుంటాం, క్లాసు పుస్తకాలు చదవటానికి కూర్చుంటాం. ఇంకో ఏదో ఇష్టమైన పనిచేయటానికి కూర్చుంటాం. ఉత్తరాలు వ్రాయటానికి కూర్చుంటాం, కాని ఉత్తరం వ్రాయగానే వ్రాయాలనిపించదు. లేచిపోతాం. ఇంద్రియ సంయమనం, ఏ పని అయితే మనము నిర్ధారణ చేసుకున్నామో. ఏ పని అయితే ఏ కాలంలో చేద్దామని నిర్ధారణ చేసుకున్నామో, ఆ పని పూర్తయ్యేంత వరకు కదలకుండా కూర్చోగలుగుతాను అనేది ఇంద్రియ సంయమనము అన్ని ఇంద్రియాలలోకి గూడ చాలా మనకి ఇబ్బంది పెట్టేది నాలిక. అనేశాక అనకూడదనుకుంటాము మాటను. తినకూడదు అనుకుంటూ తినేస్తాం ఆ రెండు కనక మనం సంయమనంలో ఉంచుకుంటే, అలాగే అన్ని ఇంద్రియాలకి ఆపాదించుకోండి. ఇది మనకు రెండవ కాలు. ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశించటానికి, అమృతత్వస్థాయికి ఎదగటానికి రెండవ కాలు.

సమయ, ఇంద్రియ, ఆలోచనా, అర్థసంయమనాలు, 4 సంయమనాలు. సమయాన్ని వృథా కానీయము. ఇంద్రియాల శక్తిని

వృథాగా ఉపయోగించము. ఆలోచనలను వృథాగా ఆలోచించను. డబ్బును వృథాగా ఖర్చు పెట్టను. దీని తర్వాత వచ్చేటటువంటి లక్షణాలలో, ఆధార శిలలో ప్రతీ రోజు క్రొత్త జన్మ, ప్రతీ రోజు క్రొత్త మృత్యువు అనేటటువంటి సూత్రాన్ని పూర్తిగా పాటించటం నేర్చుకోండి. అప్పుడు గాని అమృతత్వం వేపు వెళ్ళలేము. ఆ కామధేనువు బొమ్మ చూస్తే సరిపోదు. ఆ కామధేనువు యొక్క ఈ అర్థాన్ని అర్థం చేసుకోవాలి మీరు.

కామధేనువు యొక్క రెండుకొమ్ములు. ప్రతీ రోజు క్రొత్తజన్మ, ప్రతీ రోజు క్రొత్త మృత్యువు. నాలుగు కాళ్ళు అర్థమయ్యాయి కదా! సమయ సంయమనము, ఇంద్రియ సంయమనము, ఆలోచనా సంయమనము, అర్థ సంయమనము ఈ నాలుగు ఉంటేనే ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశము. కాని ఈ నాలుగు ఉన్నాక రెండు కొమ్ములు ఉండాలి మన దగ్గర. ఆ రెండు కొమ్ములు ప్రతీ రోజు క్రొత్త జన్మ, ప్రతీ రోజు క్రొత్త మృత్యువు. ప్రతీ రోజు పుడుతున్నాం, ప్రతీరోజు చనిపోతున్నాం, ప్రతీ రోజు కూడా ఇంక ఇవాళే ఆఖరి రోజు మంది చేయదలచుకున్న మంచి పనులన్నీ, నేర్చుకోవలసినవన్నీ కూడా తొందర తొందరగా నేర్చేసుకుందాం. అనవసరమమైనటువంటి, వ్యర్థమైనటువంటి విధానాలలో జీవితాన్ని వృథా కానీయము 24 గంటలు అద్భుతమైనటువంటి సమయాన్ని, మనం జాగ్రత్తగా ఆలోచించుకుంటే ఎంత బాగా ఉపయోగించుకోవచ్చు. అనేది ప్రతీరోజు రాత్రే నిర్ణయించుకుని రెండవ రోజు ఆ విధంగానే జీవించటానికి ప్రయత్నిస్తాను అనేటటువంటి నిర్ణయము అమరత్వానికి రెండవ లక్ష్యము. రెండు కొమ్ములు, ఈ రెండు కొమ్ములను ఉపయోగించుకున్న తర్వాత నిత్య జీవితంలో వీటిని పాటించటానికి నాలుగు మానసిక శక్తులు మనకి కావాలి.

ఈ నాలుగు మానసిక శక్తులే కామధేనువు యొక్క రెండు చెవులు, రెండు కళ్ళు మొట్టమొదటిది బాధ్యత, Responsibility ప్రతీ పనికి, ప్రతీ సంఘటనకి అది మంచిదైనా, చెడ్డదైనా 'జిమ్మేదారి' నేనే బాధ్యుణ్ని. మన జీవితంలో వచ్చేటటువంటి సుఖాలకైనా దుఃఖాలకైనా ఇవాళ నుంచి నేను ఇతరులు బాధ్యులు అనుకోను ఫలానా వాడు అలా చేశాడు కనక నాకు ఇలా అయింది. కాదు, నాకిలా జరగవలసి ఉంది కనక అతను అలా చేశాడు. దృష్టికోణం మార్చుకోండి. సాధన చేస్తూ ఉంటే వాళ్ళు టేప్‌రికార్డర్... ప్రతీ పెద్ద విషయానికి కూడా మీరే బాధ్యులు. అన్ని పరిస్థితులకు నేనే



బాధ్యుణ్ణి మంచికి చెడుకి అన్నింటికి అనేటటువంటిది మొదటి కన్ను, చూసే విధానంలో మార్పు, కన్ను అంటే అంతే కదా! మొదట చూసే విధానంలో మార్పు, బాధ్యత నాదే.

రెండవ లక్షణము, మానసిక లక్షణము, మనలో develop అవ్వాల్సినది, త్రికరణశుద్ధి. ఏ పని చేసినా మనోవాక్కాయ కర్మలుగా మనస్ఫూర్తిగా చేయండిదాన్ని. దాన్నే ఇమ్మాన్‌దారీ అంటాం హిందీలో. భౌతిక జగత్తులో త్రికరణశుద్ధి అని మాట్లాడుకుంటాం. ఇంగ్లీషులో సిన్సియారిటీ అంటాం. ఏదీ చేసినా యువర్స్ సిన్సియర్లీ అని లెటర్లో సంతకం పెడ్తేస్తాం. సిన్సియారిటీ ఏం ఉండదసలు. అలా కాకుండా ప్రతీ పనిని త్రికరణశుద్ధిగా చేస్తాను అనేటటువంటి నిర్ణయము తీసుకుంటూ ధైర్యసాహసములతో Courage, మనం చేసినటువంటి సాధనలు, మన జీవిత విధానము మొదట్లో ఇతరులకి చాలా విచిత్రంగా కన్పిస్తుంది కుటుంబ సభ్యులకి. సడన్‌గా వీడు ఏంటి ఇలా మారిపోయాడు, ఇదివరకు అలా ఉండేవాడు కదా! అనేటటు వంటి మాటలు వినిపిస్తే, ఆ మాటలు వింటూ రెండు చెపులు అని చెప్పాను కదా! ఆ మాటల్ని విని మీ సాహసాన్ని కోల్పోకండి. ఇంత అద్భుతమైనటువంటి నిర్ణయము తీసుకున్నప్పటికి కూడ ఎవరో ఏదో అంటారనే ఒక చిన్న అధైర్యమువల్ల, వాళ్ళు నవ్వుతారేమో అనేటటువంటి అధైర్యము వల్ల ఇంత అద్భుతమైనటువంటి జీవిత విధానాన్ని మనం కోల్పోతే నష్టపోయేది మనమే. ఆ ధైర్యము మనకి కావాలి. బహదురి, Courage.

వీటన్నిటి కంటే మించినది చాలా ముఖ్యమైనటువంటిది ఏంటి అంటే ఏ విధమైనటువంటి పనిచేస్తున్నా ఏ విధమైనటువంటి ఫలితాలు వచ్చినా దాని End results కి మనమే బాధ్యులం పరిస్థితులకి మనమే బాధ్యులం End results కూడ మనమే బాధ్యులం. అప్పుడు అందరూ మిమ్మల్ని ఓహో, ఆహా మీరు చాలా గొప్పవారు అంటే పడిపోకండి. షేక్స్పియర్ కాటోలు ఒకచోట వ్రాశాడు, పొగడ్తకి లొంగనివాడ్ని కూడా నీవు పొగడ్తకి లొంగవు అనే మాట అంటే వాడు లొంగిపోతాడు అని. అత్యంత ఉచ్ఛస్థాయికి వెళ్ళినప్పటికి కూడ అలాంటి పరిస్థితులు రానీయము, ప్రపంచములో ఉన్నటువంటి ప్రతిమానవ వ్యక్తికి కాకుండా, మనకంటే క్రింద ఉన్నటువంటి వృక్ష ,జంతు, ఖనిజ సముదాయాలకి

కూడ సేవ చేస్తాను. అసలు సేవవాటికి ఎలా చేస్తాము అన్నది మనం నేర్చుకోవాలి. అది, అవి చెప్తాయి అది. Nature says అని అంటూ ఉంటాం ఎప్పుడూ కూడ. ప్రకృతి చెప్తూ ఉంటుంది మనం ఏం చేస్తామో! అది రెండవ చెవి (ఇంగిత జ్ఞానము).

## పద్మము

ఈ నాలుగు లక్షణాలతో పాటు కామధేనువు యొక్క అమరత్వాన్ని పొందుతూ, పరశువేధి యొక్క ప్రేమతత్వము, కల్పవృక్షము యొక్క అమృతత్వము, కామధేనువు యొక్క అమరత్వము, స్థిరత్వముతో పాటు గంగానది మధ్యన అందమైనటువంటి పద్మము వికశించియున్నది. ఆ పద్మము నుంచి రెండు లక్షణాలు మనం నేర్చుకుంటూ ఉండాలి ఎప్పుడూ కూడ. అయాచక, అపరిగ్రహ వ్రతము. పద్మము మట్టిలో పుట్టినా, నీళ్ళలో పుట్టినా, ఈ మట్టిని ఈ భౌతిక సుఖాలను, నీళ్ళను కామమయ జగత్తును వదిలివేసి, సూర్యుడి యొక్క కిరణాలతోనే వికశిస్తుంది. మిగతావేవీ కూడ పద్మాన్ని వికశింప చేయలేదు. ఈ భౌతిక జీవితంలో ఈ కామమయ జీవితంలో నేను ఏవీ ఆశించను. ఏవీ పొందటానికి ప్రయత్నించను. అయాచక, అపరిగ్రహ వ్రతాన్ని పాటిస్తూ, ప్రకృతిలో ధర్మానుసారము లభించిన దానితో తృప్తిపడుతూ మనస్సు, వాక్కు కాయముల ద్వారా ఆ ఆత్మ సంకేతమైనటువంటి సూర్యుడి వేపే నేను మొగ్గు చూపిస్తాను అనేటటువంటి భావన కలిగిన వాళ్ళకి దేవి సాక్షాత్కారము జరుగబోతోంది.

## త్రిముఖీ గాయత్రీ మాత
### చరణములు, నాభిచక్రము

ఆ పద్మము మీద నుంచొని ఉన్నటువంటి త్రిముఖీ గాయత్రీ దేవిని చూడండి. ఆ త్రిముఖీ గాయత్రీ దేవి దర్శనము ప్రేమ, తపస్, ఆత్మ అయాచక, అపరిగ్రహ వ్రతాలు కలిగినటువంటి వ్యక్తులకే లభిస్తుంది. ఆ కాళ్ళని చూడండి. ఆ కాళ్ళయొక్క గోళ్ళని చూడండి. చరణాలు, ఆచరణాలుగా మారాలి. గురువుల యొక్క ఆచరణాలు, మహాత్ముల యొక్క ఆచరణాలు, దేవతల యొక్క ఆచరణాలు, ఆచరణాలను పట్టుకోవాలి మనం, ఆ కాళ్ళను చూస్తూ. త్రిముఖీ గాయత్రీ సాధకులు యొక్క ఆచరణం ఎలా



ఉండాలో ఆలోచించుకోండి. ఆ స్వరూపంలోనే ఆచరణం తెలుస్తుంది.

నాభిచక్రము, మెల్లిగా చరణాల నుంచి వడ్డాణం వరకు వెళ్ళండి. మన మణిపూరక చక్రము. మణిపూరక చక్రములో 5 దళాలు కుడివైపు. 5 దళాలు ఎడమవైపు ఉంటాయి. మన ఆచరణ 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు మీద ఆధారపడి ఉంటుంది. ఆ ఆచరణకు కావలసినటువంటి ఇంద్రియ సామర్థ్యాన్ని మనం పెంచుకోవాలి. మూడు గంటలు సేపు నిటారుగా కూర్చోగలగటం నేర్చుకోవాలి, స్థూల శరీరాన్ని ఉపయోగించుకోటం. మనస్సు అనేటటువంటి అగ్ని తత్వాన్ని నిరంతరం ఏకాగ్రతంగా ఒకే చోట మనం కావలసినంతసేపు నిలపగలిగేటటువంటి ఆచరణ నేర్చుకోవాలి.

ఇలాగ 5 జ్ఞానేంద్రియాలు. 5 కర్మేంద్రియాలు యొక్క పరస్పర సంబంధము. ఆకాశతత్వానికి వాక్కు కర్మేంద్రియమైతే, చెవులు జ్ఞానేంద్రియము జ్ఞానేంద్రియము అంటే Receiving stations కర్మేంద్రియము అంటే Broad casting stations. చెవుల ద్వారా విన్న జ్ఞానాన్ని వాక్కు ద్వారా బయటకు తెస్తాం. వీటి మధ్య సమన్వయ ముండాలి. మనకున్నటువంటి జ్ఞానాన్ని వాక్కు ద్వారా పూర్తిగా ప్రకటీకరించగలిగేటటువంటి సామర్ధ్యత ఒక యోగము. వాయుతత్వము, స్పర్శ జ్ఞానేంద్రియము. చేతులు వాయువు యొక్క కర్మేంద్రియాలు చేతలు ఎలా ఉంటాయి. మన స్పర్శ ఎలా ఉంటుందో, చేతలు ఎలా ఉంటాయో వాటి మధ్య సమన్వయము. అగ్ని, జ్ఞానేంద్రియము కళ్ళు, కర్మేంద్రియము కాళ్ళు. మనస్సుకు కూడ అగ్ని సంకేతము కనుక, గురువు యొక్క చరణాలలో గురువుయొక్క మనస్సు కర్మేంద్రియంగా పని చేస్తూ ఉంటుంది కనక ఆ - చరణాలను మనం పట్టుకుంటాం. కాని ఆ చరణాలను, కాళ్లను పట్టుకోకండి ఆచరణాలను పట్టుకోండి ఆయన ఎలా నడుస్తాడో, ఏ మార్గం మీద నడుస్తున్నాడో గురువు ఆ మార్గం మీదే మేము నడుస్తాము అనేటటువంటి భావన. ఆ యోగము సంపాదించుకుంటూ, ఇదంతా కూడా త్రిముఖీ గాయత్రీ బొడ్డు వద్ద మీరు ఆలోచించవలసినటువంటి ఆలోచనలు జలతత్వము, రుచి, Urine. పనికి వచ్చే రుచి, పనికి రాని రుచి పృధ్వీ తత్వము, వాసనలు. ముక్కు జ్ఞానేంద్రియము మల విసర్జన పనికిరాని వాసనలు బయటకు తోసేస్తాం

మనం. ఇవి 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు వీటికి తగినటువంటి Exercises మనం చేసుకుంటాం అనే నిర్ణయము మనం చేసుకుంటూ గాయత్రీమాత యొక్క ఎడమచేతిలో ఉన్నటువంటి అక్షమాలను జాగ్రత్తగా చూడండి.

## అక్షమాల, డమరు, శంఖము

అక్షమాల. మన శరీరములో ఉన్నటువంటి షట్చక్రాలు. ఒక్కొక్క చక్రములో ఉన్నటువంటి దళాలను కలుపుకుంటే 50 అవుతాయి. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము కలుపుకుంటే 54 అవుతాయి. ఈ 54 పై నుంచి మళ్ళా క్రిందికి తిరుగుతే 108 అవుతాయి. ఆ జ్ఞానాన్ని, షట్చక్రముల యొక్క జ్ఞానాన్ని, ఊర్ధ్వలోకాలు వైపు వెళుతున్నటువంటి జ్ఞానాన్ని, పైనుంచి క్రిందకు వస్తున్నటువంటి జ్ఞానాన్ని, సృష్టి, లయ ఈ రెండింటిని అర్థము చేసుకోవటానికి చేసే ప్రయత్నమే ఆ జపమాల సంకేతము. ఆ జపమాలను చూసుకుంటూ ఒక్కసారి మూలాధారములోని 4 దళాలను చూసుకోండి. ఎదురుగుండా గాయత్రీ మాత చేతిలో ఎడంచేతిలో జపమాల మూలాధారం మనకి 4 చక్రాలు, స్వాధిష్ఠానము 6, మణి పూరకము 10, అనాహతము 12, విశుద్ధి 16, ఆజ్ఞాచక్రము 2, శిరస్సులోపల మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము. ఆ పైన గురుచరణాలు, సహస్రారము. మళ్ళీ గురుచరణాల నుంచి క్రిందకి దిగుతూ అహంకారము, చిత్తము, బుద్ధి, మనస్సు, అజ్ఞా చక్రము యొక్క 2 దళాలు. విశుద్ధి యొక్క 16, అవాహతము యొక్క 12 దళాలు. మణి పూరకము యొక్క 10 దళాలు, స్వాధిష్ఠానము యొక్క 6 దళాలు, మూలాధారము యొక్క 4 దళాలు చూచుకొని జపమాలను ఇలా ఉపయోగించుకోవాలి. గాయత్రీమాత చేతిలో ఉన్నటువంటి జపమాల ఉద్దేశ్యము ఇది. ఈ రహస్యాలను తెలుసుకోండి. ఈ 108 అష్టోత్తర శత సంఖ్య యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోండి, అధ్యయనం చేయండి దాని గురించి, స్వాధ్యాయం చేయండి. పుస్తకాలు చదవండి దీని గురించి సంబంధించినవి. ఈ సమగ్రమైనటువంటి జ్ఞానానికి సంకేతము జపమాల.

కాని ఆ జపమాల చేసి జ్ఞానాన్ని సంపాదించుకొని ఉపయోగించకపోతే లాభం లేదు. దాన్ని ఉపయోగించుకోవటానికి డమరు. పైనే ఉంది



డమరు. పాణిని యొక్క లఘు సిద్ధాంత కౌముదిలో 14 శబ్దాలు డమరుతో ఉత్పత్తి అయ్యాయి అని చెప్తాడు. ఐవుస్, రేల్‌బుక్ ఇలాగ చివరికి ఐవతక్ అనేటటువంటి శబ్దాలు 14 వస్తాయి. ఈ 14 శబ్దాలు కూడా 5 కోశాలు, 6 చక్రాలు, 3 గ్రంధులు. వీటిగురించి. ఉపయోగించుకోవాలి వీటిని. 5 కోశాలు గురించి తెలుసుకుని లాభం లేదు. 6 చక్రాలు గురించి విని లాభం లేదు. 3 గ్రంధులు గురించి తెలుసుకొని లాభం లేదు. డమరు ఉత్సాహానికి ప్రతీక. శివుడి నాట్యానికి ప్రతీక. ఆనందంతో నాట్యము చేయగలగాలి. వేళ్ళమీద అన్నీ నర్తిస్తూ ఉంటాయి అని చెప్తూ ఉంటాం ఒక విషయాన్ని బాగా అవగాహన చేసుకుంటే. అలాగే ఈ 5 కోశాలు, 6 చక్రాలు, 3 గ్రంధుల్ని కూడ. ఈ చతుర్దశ భువనాలు వీటి పేర్లు. 6 + 5 పదకొండు + 3, 14. ఈ 14 లోకాలలోను కూడ ఈ అక్షమాల 108 దళాలను నేను ఉపయోగించుకునేటటువంటి సామర్థ్యాన్ని పెంచుకుంటాను. ఎడమ చేయి అంతా కూడ గ్రహించేది. స్వీకరించేది. జ్ఞాన సముపార్జనకు చిహ్నము. ఈ డమరు దానికి చిహ్నము. ఆ విధంగా మీరు ప్రయత్నాలు చేస్తే నిత్య జీవితంలో అప్పుడు త్రిముఖి సాధకులవుతారు. బొమ్మను చూస్తే లాభం లేదు. బొమ్మతో ఈ ప్రేరణ నిత్యము 10 ని॥ల పాటు, 15 నిముషముల పాటు పొందుతూ ఉండాలి.

అక్షమాల, డమరు తర్వాత వీటిని యుద్ధానికి ప్రతీకగా ప్రపంచాన్ని మార్పుచేయుటానికి శంఖారావము చేయగలగాలి ఈ జ్ఞానంతో. ఋషులు ఈ జ్ఞానాన్నే ఉపయోగించుకుని అప్పుడు పూరించినటువంటి శంఖము ఈనాటికి మనం మర్చిపోలేకుండా ఉన్నాం. ఇంత విదేశీ సంస్కృతికి బానిసలయి పోయినా, ఈ విషయాలు ఏమిటో మనకు తెలియక పోయినా కూడా అదొరకమైనటువంటి ఆకర్షణ ఈ శంఖారావము వల్ల వస్తుంది ఎటువంటి శంఖారావము. శ్రీకృష్ణుడు పూరించినటువంటి పాంచజన్యము. పాంచజన్యము. ప్రపంచము. పంచభూతములతో పుట్టింది. పాంచ-జన్యము. ఆ శంఖారావము, మళ్ళా పాంచజన్య శంఖారావాన్ని పూరిస్తాం. పాంచజన్య శంఖారావము ఒక్కటే సరిపోదు. పంచ పాండవుల శంఖాలు కూడ మనకు అర్థం కావాలి. పంచకోశాల శంఖారావం అది. శ్రీ కృష్ణుడు గాయత్రీ స్వరూపుడే. ఛందానాం గాయత్రీ అని శ్రీ కృష్ణుడు స్వయంగా చెప్పుకున్నాడు భగవద్గీతలో. అంచేత శ్రీకృష్ణుడు పాంచజన్య

శంఖారావంతో పాటు, దేవదత్తుడు యొక్క శంఖారావము. దేవదత్తుడు, దత్తాత్రేయ గురు స్వరూపము యొక్క దత్తుడు. దేవతలకు దత్తత చేసినటువంటి మన శరీరాలు. ప్రస్తుతము మన శరీరాలు మనస్సుకి దత్తత చేయబడ్డాయి. మనకిష్టమున్నా లేకపోయినా మనస్సు ఏవి కోరుకుంటుందో అది చేస్తాం మనం. మనస్సుకి లొంగిపోయాం. మనోదత్తత నుంచి దేవదత్తత వైపుకి వెళ్ళేటటువంటి శంఖారావము మనకి కావాలి.

సుఘోషుడు. నకులుడిది కులము లేనటువంటివాడు ఆధ్యాత్మిక జగత్తులో ప్రవేశిస్తాడు. ఆధ్యాత్మిక జగత్తులో కులాలేమీ లేవు . సుఘోష మణి పుష్పకొ. సుఘోషము, అందమైనటువంటి ఘోష. ఘోష అంటే ఏంటి ఆర్తితో చేసినటువంటి నినాదము ఘోషించటం అంటాం మనము. సుఘోషుడు అందమైనటువంటి ఘోషణ మనం చేయగలగాలి. అందంగా మనము Combinedగా కులప్రశక్తిలేకుండా జీవించగలగాలి. ఇలాంటి శంఖారావము మనం పూరించగలగాలి. మణిపుష్పకొ. మన నోట్లోంచి వచ్చేటటువంటి వాక్కులు మణులలాంటి వాక్కులు అవ్వాలి. శిరోమణులు అంటాం కదా! మన వాక్కు మామూలు వాక్కులు కాకూడదు. ఒక ముత్యంలాగా ఉచ్చరించినటువంటి ప్రతివాక్కు కూడ ఒక మణి. అనంత విజయం ఉండేటటువంటి శంఖారావాన్ని మనం చేయగలగాలి. అనంత విజయం రాజా కుంతీ పుత్రో యుధిష్ఠరః చివరి శంఖారావము అనంతాన్ని కూడ మేము గెలుస్తాము అనేటటువంటి సామర్థ్యము, dedication నేర్చుకోవాలి మనం. ఈ 6 రకాల శంఖారావాలు చేయాలి. శ్రీకృష్ణుడు యొక్క పాంచజన్యము, అర్జునుడి యొక్క దేవదత్తము, యుధిష్టరుడి యొక్క అనంత విజయము. సహదేవ నకులుడి యొక్క సుఘోష మణిపుష్పకొ.

## శాంభవి, వైష్ణవి, బ్రాహ్మి

ఈ విధమైనటువంటి శంఖారావము చేస్తూ, శాంభవీ ముఖాన్ని చూస్తాం మనం. జ్ఞాన గంగ పైనుంచి ప్రవహిస్తోంది, జటాజూటాలలోంచి. ఆ జ్ఞానగంగను ఇంటింటికి తీసుకెళ్ళగలగాలి. మనిషి యొక్క ప్రతీ ఆత్మలోకి తీసుకెళ్ళగలగాలి. భూమి మీద ఉన్నటువంటి ప్రతి అణువుకి మనం తీసుకెళ్ళగలగాలి అనేటటువంటి లక్ష్యము, ఆ శాంభవీ శిరస్సులోంచి ఉద్భవిస్తున్నటువంటి జ్ఞానగంగ. ఈ జ్ఞానగంగ ఏమని చెబుతోంది, ఎప్పుడు



జ్ఞానగంగ మనకి ప్రవహిస్తుంది. అర్ధనారీశ్వర తత్వము అర్ధమవుతే. ప్రాణ. అపాన వాయువుల మధ్య. ఇడా పింగళా నాడుల మధ్య సమన్వయము కుదురుతే సుషుమ్నగా మారుతుంద అది. సుషుమ్న అంటే చాలా అందముగా ఉన్నది అని. సమన్వయము ఎప్పుదయితే కుదురుతుందో, ఆ అర్ధనారీశ్వరతత్వాన్ని ఆ శాంభవీ శక్తిని ఎప్పుడైతే మనం అర్థం చేసుకుంటామో, ఆ జ్ఞానగంగ యొక్క సుషుమ్న చాలా అందంగా ఆ సుషుమ్న నాడిలో ప్రవహిస్తుంది. ఆ ప్రవాహాన్ని అందరికి అందజేస్తాము అనేటటువంట భావన శాంభవి శక్తి.

ఆ శాంభవి శక్తి నుంచి వైష్ణవిశక్తి, అందజేశాం సరే. ఓ మీటింగు వేసుకున్నాం. ఇలా చేద్దాం అనుకున్నాం. ఆ జ్ఞాన గంగ ప్రవహించింది. దాన్ని పరిపాలించగలగాలి. దాన్ని పోషించగలగాలి. దాన్ని పెంచగలగాలి. దాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలగాలి. కలుపు వృక్షాలు. కలుపు మొక్కలు. పనికరాని మొక్కలు ఏవైనా ఉంటే దాన్ని పెకిలించి వేయగలగాలి. ఆ వైష్ణవిశక్తి, పనికిరాని వాటని పెకిలించి వేసి రాక్షస ప్రవృత్తులను నాశనం చేసి, దైవీ ప్రవృత్తులకు ఎప్పుడూ సహాయ పడేటటువంటి తపన మనలో ఉండాలి. ఎక్కడ దేవత్వము కనిపిస్తుందో, ఎక్కడ మంచితనము కన్పిస్తుందో వాళ్ళు ఎవరు అనేటటువంట ప్రశక్త లేకుండా ఆ వైష్ణవి శక్తి. పరిపోషించుకునే శక్తిని నేను పెంచుకుంటాను. వాళ్ళకి కావలసినటువంటి ఉత్సాహాన్ని ఇస్తాను. ఎప్పుడెప్పుడు అసురీ ప్రవృత్తుల చేతులలో దేవతా శక్తులు నిరుత్సాహపడతాయో అప్పుడప్పుడు విష్ణువు దగ్గరకు వెళతాయి. మళ్ళీ ఉత్సాహాన్ని పుంజుకుంటాయి. అక్కడ నుంచి ఉత్సాహాన్ని పుంజుకుని మళ్ళీ అసురీ శక్తుల మీద ఆక్రమణ చేసి, అసురీ శక్తుల్ని గెలుస్తూ ఉంటాయి.

మొట్టమొదట అసురీ శక్తులు మనల్ని నిరుత్సాహ పరచినా. మన శరీరంలో ఉన్న ఆసురీ శక్తులు కావచ్చు, మన కుటుంబంలో ఉన్నటువంటి ఆసురీ శక్తులు కావచ్చు. మన చుట్టు ప్రక్కల ఉన్నటువంట, సమాజంలో ఉన్నటువంట ఆసురీ శక్తులు కావచ్చు. వీటన్నిటినీ కూడా ఆ వైష్ణవి శక్తితో పరిపాలనా శక్తితో పోషక సామర్థ్యంతో ఎదురీదుతాము. ఎదురించుతాము అనే నిర్ణయము తీసుకుంటూ. బ్రాహ్మీశక్తి. If I become an education minister అనకుండా, నాకు శక్తిలేదు కనక నాకు చేతిలో అథారిటీ లేదు

కనక నేనేం చేస్తాను అని అనకుండా, ఉన్న పరిస్థితులనే creativeగా సృజనాత్మకంగా మలచుకునేటటువంటి సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకుంటాను.

త్రిముఖీ గాయత్రీ మనకిచ్చేటటువంటి సందేశము. మన జీవితాల్లో రావలసినటువంటి మార్పు ఇవి మూడు. ఆసురీ శక్తులను అణగారి జేయుటము. జ్ఞానగంగను ప్రవహింపచేయుటము. మనలో సమన్వయత్వము. ఇడా- పింగళా నాడుల సమన్వయము. చంద్ర - సూర్యుల సమన్వయము. పరిపోషక శక్తి Organising ability. ఇదంతా ఉంటూ కూడ ఉన్నదాన్నే బాగా ఉపయోగించుకోగలిగేటటువంటి Creative ability. సృజనాత్మక శక్తి. ఈ మూడింటికలయికే త్రిముఖీ గాయత్రి శాంభవి. వైష్ణవి. బ్రాహ్మి.

## సుదర్శనచక్రము, త్రిశూలము, కమండలము

ఎలా ఇది చేయగలం మనం. పిటన్నిటిని చేయటానికి జ్ఞానం సముపార్జించుకున్నాం 'అక్షమాల'. 14 లోకాలలోను దాన్ని చేయగలిగేటటువంటి 'దమరు', ఉత్సాహాన్ని. 6 రకాలైనటువంటి 'శంఖనాదము' చేసుకున్న తర్వాత 'సుదర్శన' చక్రాన్ని అర్థం చేసుకోగలగాలి మనం. కాలచక్రాన్ని అర్థం చేసుకోగలగాలి. విష్ణువు దగ్గరకి దేవతలు వెళ్ళి అడిగినా సరే పదండి నేను వచ్చేస్తాను అన్లేదు. టైము వచ్చేదాకా, ఆ టైము రానివ్వండి అంతవరకు ఓపిగ్గా మీ పనులు మీరు చేసుకుంటూ ఉండండి. మీ ఉత్సాహాన్ని కోల్పోకండి. ఆ టైము వచ్చినప్పుడు. ఆ సుదర్శన చక్రము. అందమైనటువంటి కాలము వచ్చినప్పుడు నేను కూడ మీతో స్వయంగా చేయికలుపుతాను.

ఈ 4 సంవత్సరాలు కూడ (ఇంకా రెండున్నర సంవత్సరాలు) ఈ సుదర్శన చక్రము పనిచేసేటటువంటి కాలమే అని 5,000 సంవత్సరాల క్రిందటి నుంచీ కూడ ఈ విషయాన్ని తెలుసున్నటు వంటి మహాత్ములు చెప్తున్నారు కనక ఈ సుదర్శన చక్రాన్ని ఉపయోగించుకుందాం. ఎవరైనా కూడ కాలాన్నే ఉపయోగించుకుంటాం. కాలానికి అతీతంగా మనమేమీ చేయలేం కనక, ఆ సుదర్శన చక్రం Time Cycles అర్థం చేసుకోవటానికి శ్వేత వరాహకల్పే. అనేటటువంటి Time Cycle నుంచి ఉనాటి శ్వాస పీల్చివదిలేటటువంటి ఒక Single time ని ఉన్మేష నిమిషోత్పన్న విపన్న భువనావళిః అని లలితా సహస్రనామంలో వస్తుంది. ఈ కాలచక్రము



యొక్క Cycles గుప్త విద్యలో చాలా స్పష్టంగా చెప్పబడి ఉన్నాయి. ఏ కాలచక్రము, ఏ కాలంలో. ఎటువంటి పనులు మనం చేయాలి అనేది మనం బాగా అధ్యయనం చేసి అయినా తెలుసుకోవచ్చు. లేకపోతే యుగపురుషులు అని ఉంటూ ఉంటారు. ఆ కాలానికి ఏ విధమైనటువంటి ఆచరణ suit అవుతుందో. గాంధీ గారు స్వాతంత్ర్యము రావాలి అంటే అహింస. సత్యాగ్రహము ఈ రెండు ఆయుధాలు ఉంటే చాలు అన్నారు. అంచేత కాలచక్రాన్ని మనం చదవలేకపోయినా. సుదర్శన చక్రాన్ని మనం అర్థంచేసుకోలేకపోయినా. యుగపురుషుల వాణి. దాన్నే మనము సకల సమర్థ సద్గురువాణి అన్నాం. వాళ్ళ వాణిని అనుసరించి. వాళ్ళు చెప్పిన జీవిత విధానాన్ని మనం మలుచుకోగలుగుతూ. ఇతరులకు కూడ ఇది ఈ కాలము చెప్తున్నటువంటిది అని చెప్పేటటువంటి రహస్యము. సుదర్శన చక్రములో ఉన్నది.

కాని ఈ సుదర్శన చక్రము తనంతట తను పని చేయలేదు. త్రికరణశుద్ధిగా మనం పనిచేయగలగాలి. త్రిశూలాన్ని ఉపయోగించుకోవాలి. మూడు రకాలైనటువంటి అడ్డంకులు వస్తూ ఉంటాయి. ఒక్కొక్కసారి మన మాటలే మనకి అడ్డుతగులుతూ ఉంటాయి. ఒక్కొక్కసారి మన శరీరమే అడ్డుతగులుతూ ఉంటుంది. ఒక్కొక్కసారి మనం చేసిన పనులే మనకు అడ్డుతగులుతూ ఉంటాయి. ఈ మూడు శూలాలు దీన్నే భగవద్గీతలో ఆధ్యాత్మిక, ఆది దైవిక, ఆది భౌతిక ఈ మూడింటిని కూడా దాటవేస్తూ త్రిశూలముతో సరసంగా. కాని ఇదంతా మనం చేస్తూ ఉంటే కరుకుతేరిపోయి కఠోర హృదయులం అయిపోతామేమో, మార్దవత్వము కోల్పోకూడదు.

హృదయములో ఉన్నటువంటి సౌహార్ద్రత కోల్పోకూడదు. మన ఆచరణ, కమండలంలోంచి నీళ్ళు ఎలాగ చల్లగా ఇతరుల దాహాన్ని తీరుస్తాయో, అదేవిధంగా ఆచరించగలుగుతాము అనేటటువంట దీక్షను పూనటము త్రిముఖీ గాయత్రీ సాధన. ఇది మనము ప్రతీరోజు జ్ఞాపకం చేసుకోవాలి. ఉత్తినే ఆ బొమ్మను చూసి, ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ అంటము కాదు. దాని వెనకాతల ఉన్నటువంటి ఈ ఫిలాసఫీ, ఈ దర్శనాన్ని, ఈ జీవిత విధానాన్ని గూడ గాయత్రీ జీవిత విధానాన్ని మన జీవితంలో ఈ గాయత్రీ జయంతినాడు ఆచరిస్తాను, స్వీకరిస్తాను అనేటటువంటి నిర్ణయము

తీసుకుంటూ 5 సార్లు గాయత్రీ మంత్రోచ్చారణ చేద్దాం మనం.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం

భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ (5సార్లు)

స్వస్తి

ప్రతిభా సంపన్నుల ఆలోచనా విధానాలను మార్చగలిగితే అద్భుత ఫలితాలు సాధించవచ్చును. పార్వతి, ధ్రువుడు, ప్రహ్లాదుడు, వాల్మీకి మొదలగు వారి ఆలోచనలను నారదుడు మార్చి వేసినప్పుడు, వారు అప్పటి జీవిత విధానాన్ని మార్చుకొని సంపూర్ణ విశ్వానికే అనుసరణయోగ్యమైన ఉదాహరణ లుగా నిల్చారు. ఆనందుడు, కుమార జీవుడు, అంగుళిమాలుడు, ఆమ్రపాలి, అశోకుడు, హర్షవర్ధనుడు మొదలగు వారి ఆలోచనలను బుద్ధ భగవానుడు మార్చివేసినప్పుడు, వారు సాధారణ స్థితి నుండి ఎదిగి విశ్వ విఖ్యాతిని పొందగలిగారు.

విశ్వామిత్రుడు సత్యయుగంలో హరిశ్చంద్రుణ్ణి సామాన్య రాజుగా ఉండనివ్వకుండా ఎంత గొప్పగా తీర్చి దిద్దినాడంటే, కలియుగంలో అతని నాటకాన్ని చూచి ఒక సాధారణ వ్యక్తి గాంధీజీగా మారి విశ్వ ఆదరణకి పాత్రుడయ్యాడు.

- పండిత శ్రీరామశర్మఆచార్య

*Printed Book Packet*


*To*

Printed & Published by Editor, P. Sita Ramudu,
Swarna Yugam, Gayatri Building Constructions,
Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.

# స్వర్ణ యుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 జులై 1997 సంచిక - 6




విడిప్రతి : రూ. 2-50

పరిజనులకు నమస్కారములు,

స్వర్ణయుగము పత్రికకు మీరు చూపుతున్న ఆదర, ప్రోత్సాహములకు
ధన్యవాదములు. పత్రిక విడిప్రతి వెల, సంవత్సర చందాలలో ఉన్న వ్యత్యాసాన్ని
గురించి, కొంతమంది మిత్రులు, శ్రేయోభిలాషులు ముఖత: మరియు
ఉత్తరముల ద్వారా స్పష్టీకరణ అడిగారు. ప్రస్తుతము ఉన్న సైజు కంటే
ఇంకొంచెము పెద్ద సైజుతో 40 పేజిల పత్రికను ఎటువంటి వ్యాపార
ప్రకటనలు లేకుండా లాభముకాని, నష్టముకాని లేకుండా అందించాలనేది
ఉద్దేశ్యము. కాని ప్రస్తుతం ఉన్న చందాదారులను అందుబాటులో ఉన్న
ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని 24 పేజిలను మాత్రమే
అందివ్వగలుగుతున్నాము. కాని పత్రిక ప్రచారానికై అందుబాటులో ఉన్న
పత్రికా మార్కెటును కూడ ఉపయోగించుకుంటూ ఉండటం వలన ప్రస్తు
తపు విడిప్రతుల వెల రూ. 2-50గాను, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకు
సంవత్సర చందా రూ. 40/-లుగాను నిర్ణయించటమైనది. చందాదారు
యొక్క సంఖ్య కొంచెం వేగంగానే పెరుగుతున్నందు వలన అతి త్వరలో 4
పేజిలతో పత్రికను అందివ్వగలమనే ఆశిస్తూ,

– మీ ఎడిటర్.

ఈ పత్రిక సంవత్సర చందా రూ. 40/-లు ఎం.ఓ. ద్వారా
**పి. సీతారామయ్య**
ఎడిటర్, **స్వర్ణయుగము**
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - **534 202** :: ప॥గో॥ జిల్లా.

Mission RK
SSS-Hy[illegible]bad.
Phone: 2[illegible]474

శ్రీ హంస రామ ఆశ్రమము
కాకివాయి
తేదీ 1-6-97,
ఉదయం 10-26 ని॥లు

మహాకాలుని ప్రియ పుత్రికా పుత్రులకు.

మహాకాలుని సంకల్పము తన ప్రఖర తీవ్రతను నిరూపించుకుంటోంది. అవసులైన దాని వికరాల నృత్యములో కొట్టుకుపోవటం కంటె అతని కోరిక తెలుసుకొని దానికి అనుగుణ్యముగా మన జీవిత విధానాన్ని మార్చుకొనుట అత్యంత శ్రేయోదాయకము. కాల ప్రవాహంలో కర్మానుసారము వచ్చిన శరీరాలు మనవికావు. కానీ మాయామోహాల వల్ల మనము ధరించిన ఈ శరీరాల మీద గురుసత్తా హక్కుని మరచి సమాజము యొక్క అభిప్రాయానికి మనము కూడా దాసులమై మన అవతార ఉద్దేశ్యమును మరిచిపోతున్నాము.

ఒక్క విషయము నిరంతర స్మరణలో ఉంచుకోండి. మహాకాలుని కార్యక్రమాలు నిర్వర్తించటానికి మానవశరీరము అవసరము. అందుకని ఎవరో ఒకరు తల్లితండ్రులయి తీరాలి. వాళ్ళకు పుట్టాము కనుక ప్రారబ్ధ కర్మానుసారము వారికి జన్మించిన వారు మనకు సహూదరులే. కాని వారికి మనకి ఉన్న తేడాను మనము చాలా స్పష్టంగా గుర్తుంచుకొనవచ్చును. మన లక్ష్యాలు, ఉద్దేశ్యాలు ఖచ్చితంగా భిన్నపంథాలో పయనిస్తాయి. శరీరము ఉంది కనుక దాని పోషణ కొరకు బౌతిక జగత్తులో మనకు చేతనైన వీలైన కార్యక్రమాలు చేపట్టవలసిందే. కానీ అవి అన్నీ కూడా ఉదర పోషణకు మాత్రమే నిమిత్తము, పరిమితము చేసుకోండి. మిగతా కాలాన్ని, ప్రతిభను మహాకాలుని ఆశయాలకు గురుసత్తా చేసే రూపకల్పనలకు త్రికరణశుద్ధిగా పాటుపడండి.

గురుసత్తాకి ఇంకొక పేరే త్రిమూర్తి స్వరూపమైన బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపము. అదే దత్తాత్రేయ స్వరూపము. గురు అనుగ్రహము లేనిదే ఏ విద్యా లభించదు. స్వర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అయిన గురువే స్మర్తుగామి కూడ. తలచుకుంటే ప్రత్యక్షమయ్యే ఆ

గురుసత్తా యొక్క సూక్ష్మ ప్రకంపనలను పట్టుకోవటానికి తగిన వాతా
వరణము ప్రస్తుతము దూరముగా ఉన్న దుర్భేధ్యమైన హిమాలయాలలోనే
ఉన్నది. గురు అనుగ్రహము పొందటానికి ఒక సిద్ధ క్షేత్రము సాధకులకు
చాలా అవసరము. దానికొరకు గురుసత్తా యొక్క అనుగ్రహాన్ని దక్షిణ
భారతానికి అందిస్తోన్నటువంటి ముగ్గురు మహనీయుల ఆధ్యాత్మిక
ప్రేమమయ శక్తి హనుమజ్జయంతినాడు "స్మర్తృగామి సిద్ధక్షేత్రముగా"
బీజారోపణ చేయటము జరిగినది. ఆ ముగ్గురు మహనీయులు-సారకాయ
స్వాములవారు, షిరిడి సాయిబాబా, వెంకయ్యస్వామి. సాధకుల మనోమయ
కోశ నవ నిర్మాణము కొరకు మరియు అగ్నిఉపాసన కొరకు ఒక ధుని
ఏర్పాటు కూడా జరిగినది. బీజ రూపములో ఏర్పడిన ఈ సిద్ధక్షేత్రాన్ని
సాధకులు వచ్చి తమ భక్తి విశ్వాసాల పెట్టుబడితో గురుసత్తా అనుగ్రహాన్ని
వారి పాత్రను బట్టి స్వీకరించటానికి దేవమాత గౌతమి ట్రస్టు తరుపున ప్రతి
యొక్క సాధకునికి ఆహ్వానమే.

శరీరమునే దేవాలయముగా మార్చుకోమని నిర్దేశించే మన ఋషి
పరంపర కార్యకలాపాలకు దక్షిణ భారతములో కేంద్ర బిందువుగా "శ్రీ
హంస రామ ఆశ్రమము" స్థాపించబడింది. దీనిలో ముఖ్యముగా అగస్త్య
దూర్వాస, కణ్వ ఋషుల సాంప్రదాయానికి ప్రాముఖ్యత ఇవ్వబడుచున్నది
దీని కొరకు సాధకులు అన్నమయ కోశ నిర్మాణానికి తర్వాత కుండలిని
జాగరణ వేపు వీలుగా పిప్పలాద ఋషి పరిశోధన ఫలితాల ఆధారంగా ఒక
ఆహారశాల నిర్మాణానికి శంకుస్థాపన కూడా హనుమజ్జయంతినాడు జరిగినది

మహాకాలుని పిలుపుని అందుకోగలిగేటటువంటి ధీరోదాత్తులకు
వారి కర్తవ్యాన్ని గుర్తించమని కోరుతున్నాను. అంతేగాక శ్రీహంస రామ
ఆశ్రమములో నిరంతరము మౌనము పాటిస్తూ అనన్య సాధన చేసుకోదలిచి
వారు తమ స్వంత ఖర్చులతో నివాసమేర్పచుకొనదలచినవారికి సుమారు
300 చ॥ అడుగుల స్థలము కేటాయించబడును. వివరములకు దేవమాత
గౌతమి ట్రస్టు వారిని సంప్రదించవచ్చు.

కానీ ఒక్క మాట. ఈ పనులు అన్నిటిలోపడి అనుగ్రహ
కార్యక్రమాలు కాని, అనుగ్రహ పీఠ స్థాపనా కార్యక్రమాలు కాని ఏ
పరిస్థితులలోను కుంటుపడకూడదు. మా నిత్య సాధనల అవధి క్రమక్రమం



24 గం॥లకు పెరగాలి.గురుచరిత్ర పారాయణ ప్రతిరోజు జరగాలి. దీనిని ఎట్టి ఎట్టి పరిస్థితులలోను మరువకండి. మనమందరము ఆ మహాకాలుని చరణాలకు సమగ్ర సమర్పణ త్రికరణ శుద్ధిగా చేసుకోగలమని ఆశిస్తూ

మీ

శ్రీరామకృష్ణ

# నూతన యుగము - ఒక పరిశీలన

నూతన యుగానికి సంబంధించి అన్ని చోట్లా రకరకాలుగా చర్చలు జరగుతున్న నేపథ్యంలో దీన్ని గురించి మనం కూడ కొన్ని కోణాలలో పరిశీలిద్దాం.

మొదటి పరిశీలన, యుగాల లెక్కింపు ఎన్నో విధాలుగా జరగుతుంది. వాటిలో లెక్కింపు వెయ్యి సంవత్సరాలు కూడాను. బహుశః ప్రతి సహస్రాబ్దిలోను వాతావరణం మారుతూంటుంది. సాంప్రదాయాలలో పెద్దొనదగ్గ మార్పు జరుగుతూంటుంది. ఇరువదియవ శతాబ్దం అఖరు మరియు ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభం ఒక యుగానికి సమాప్తిగానూ, రెండవ దానికి శుభారంభంగాను పరిగణించబడుతుంది. 2000 సం॥ తర్వాత రానున్న సత్యయుగపు ఘోషణకు నాలుగు ఆధారములు ఉన్నాయి. అవి 1. నాస్త్రడామస్, కీరో, జాన్ డిక్సన్, ప్రొ॥ హరార్, అరవిందో, వివేకానంద మొదలగు దివ్యదృష్టి సంపన్న వ్యక్తుల అంతః స్ఫురణ 2. మహాభారతము, ఓల్డ్‌టెస్టిమెంట్. ఖురాను మొదలగు ధర్మగ్రంథములలోని భవిష్యత్ కథనములు 3. జ్యోతిర్విజ్ఞానము- ఫలిత జ్యోతిషగణనములు 4. నేటి వైజ్ఞానికుల అభిప్రాయములు.

రెండవవైపు కలియుగం ప్రారంభమై ఇప్పటికి 5000 సం॥లు మాత్రమే అయినందున, ఇంకా కొన్ని లక్షల సంవత్సరాలుకలియుగము ఉంటుంది కాబట్టి, సత్యయుగపు వాతావరణం వచ్చే అవకాశం లేదు అనే వాదన.

ఇంకొక కోణాన్ని పరిశీలిద్దాం. నిజానికి యుగము అనేది కాలానికి సంబంధించినది కాదు. మనస్సుకి సంబంధించినది. పరిస్థితులకు సంబంధించినది. ఒకే కాలంలో అన్ని యుగాలు నడుస్తూ ఉంటాయి. నిద్రపోయే మనిషి కలియుగంలోను, మెలకువగా ఉంటే ద్వాపరయుగంలోను, లేచి కూర్చొని ఉంటే త్రేతాయుగంలోను, నడుస్తూ ఉంటే సత్యయుగములోను ఉన్నట్లు పెద్దలు చెబుతూ ఉంటారు. దీని ప్రకారము మనము ఉండే స్థితిని బట్టి ఒకే కాలంలో రకరకాల యుగాలలో ఉంటాము. గత కాలంలో జరిగిన సంఘటనలను దీనికి ఆధారంగా పేర్కొనవచ్చును.

హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు మొదలయిన రాక్షసులు సత్యయుగములోని వారే. వారు వారి కాలాల్లో కలియుగ వాతావరణాన్ని నిర్మాణం చేశారు. సత్యయుగపు మనుష్యుల యొక్క జీవనదిశ భగవంతుని వైపు, భగవదన్వేషణవైపు ఉంటుంది. వాళ్ళు వ్యతిరేక దిశలో భగవంతుని అన్వేషించి కలియుగవాతావరణాన్ని ఏర్పరచేరు. త్రేతాయుగంలో కూడ రావణుడు మొదలైన ఆసురీశక్తులు కలియుగ వాతావరణాన్ని నిర్మాణం చేస్తే, శ్రీరాముడు దానిని సమూలంగా నాశనం చేసి, రామరాజ్యాన్ని నిర్మించటం ద్వారా సత్యయుగ వాతావరణాన్ని సృష్టించాడు. ద్వాపరయుగాంతంలో కలి ప్రవేశాన్ని 32 సంవత్సరాలు నిలుపు చేసిన పరిక్షిన్మహారాజు ఒకసారి కలిని పట్టుకుని చంపబోయి, కలియుగంలో ఉన్న ఒక అద్భుత సదవకాశాన్ని గుర్తించి విడిచిపెడతాడు. అదేమిటంటే, మిగతా యుగాల్లో చెడు సంకల్పం వస్తేనే పాపం వస్తుంది. మంచి అయితే సంకల్పం వస్తేనే సరిపోదు, ఆచరించాలి. కలియుగంలో అయితే మంచి సంకల్పం వస్తే చాలు దాని ఫలితం వస్తుంది. అంటే దానికి సంబంధించిన అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. చెడు సంకల్పం వస్తే చాలదు. దానిని ఆచరిస్తే తప్ప పాపం రాదు. ఈ సందర్భంలో కలి తాను ఎక్కడ అనాచారము, అవినీతి, దురాగతాలు జరుగుతూ ఉంటాయో అక్కడ మాత్రమే నివశిస్తానని; సదాచారము, సత్ప్రవృత్తులుండే చోటకు తాను ప్రవేశించజాలనని చెబుతాడు.

పై సంఘటనలను బట్టి ప్రతీ కాలంలోను రకరకాల యుగాలు ఏర్పడుతూ ఉంటాయని, ఎక్కు వాతావరణం ఏ యుగలక్షణాలతో ఉంటే, ఆకాలాన్ని ఆయుగం పేరుతో పిలుస్తూ ఉంటారని గమనించవచ్చును.



దీనికి అనేక ఉదాహరణలివ్వవచ్చును. సంపూర్ణ అక్షరాస్యత సత్యయుగ లక్షణంగా భావించి, నిరక్షరాస్యతను కలియుగ లక్షణంగా భావిస్తే, ఒకేపట్టణంలో ఉన్న ఉద్యోగస్థుల కాలనీ సత్యయుగంలో. ఉంతే, నిరక్షరాశ్యులతో నిండి ఉన్నమురికివాడ కలియుగంలో ఉంటుంది. గ్రహాంతరయానం చేస్తూ, నిరంతరం అంతరిక్ష పరిశోధనల్లో మునిగి ఎన్నెన్నో క్రొత్త విషయాల్ని అందిస్తున్న అమెరికా అంతరిక్ష పరిశోధనాలయంలో (నాసా) ఉన్నవారిని సత్యయుగంలో ఉన్నట్లు భావిస్తే ఇప్పటికీ ఆఫ్రికా అడవుల్లో బట్ట కట్టుకోవటం తెలియని ఆదిమజాతులవారు ఏ యుగంలో ఉన్నట్లు భావిస్తాం? కలియుగంలో ఉన్నవారిగా భావిస్తాము.

కాబట్టి 2000వ సంవత్సరమునాటికి సత్యయుగము వస్తుందా, రాదా అనే చర్చను ప్రక్కకు పెట్టి, ఇప్పుడున్న అవాంఛనీయ పరిస్థితుల నుండి మానవజాతిని రక్షించి, స్వర్గీయ వాతావరణాన్ని నిర్మాణం చేయటానికి మనవంతు ప్రయత్నం మనం చేయటం సబబుగా ఉంటుంది ఏమో! ఇప్పటికే అనేకమంది మహానుభావులు ఈ దిశలో ప్రయత్నం చేస్తున్నారు. 21 వ శతాబ్దపు ప్రారంభానికి స్వర్గీయ వాతావరణం ఏర్పడిన, ఏర్పడకపోయినా ఈ సామూహిక ప్రయత్నాల్లో పాలుపంచుకోవటం వలన కనీసం ఒక మంచి ప్రయత్నం చేశామనే తృప్తినైనా పొందవచ్చును.

అద్భుతమైన భౌతిక సుఖవనరులతో బాహ్యంగా వెలిగిపోతున్న మానవజాతి, తన ఆంతరిక చీకట్లను పారద్రోలగలిగే ప్రేమ, కరుణ, శాంతి, వివేకము వంటి ప్రకాశాన్ని ఇవ్వగలిగే భారతీయ ఋషి ప్రోక్తమైన ఆధ్యాత్మిక విద్యను అందుకోగలిగితే అప్పుడు పృథ్విపై ఏర్పడే వాతావరణం స్వర్గీయ వాతావరణం కాక మరేమవుతుంది? ఆ యుగం సత్యయుగం కాక మరేమవుతుంది. 21వ శతాబ్దము యొక్క ఉజ్జ్వల భవిష్యత్తుకై ఆధ్యాత్మిక వేత్తలు చేస్తున్న ఘోషణలో మనం కూడ గొంతు కలుపుదాం.

జై మహాకాల్ - జైజై మహాకాల్.

మనం మారితేనే యుగం మారుతుంది

# సద్విచార మాలయే ప్రగతికి వెన్నెముక

ఒకప్పుడు మనుష్యుని జీవితావసరాలు చాలా పరిమితంగా ఉండేవి. తిండి, గుడ్డ, యిల్లు, వాటి స్థాయి గూడా చౌకగానే ఉండేది. వ్యవసాయం, పశుపోషణ ప్రధాన నిర్వహణా సాధనాలు. ఇతరమైన అవసరాలు కుటీరపరిశ్రమల స్థాయిలోనే ఉత్పత్తి అయేవి. చిన్న గ్రామాలలో ఒకటి రెండు దుకాణాలతో పని గడచి పోయేది. కొద్ది దూరం ప్రయాణం చేయడానికి, గుర్రాలు, ఎడ్లబండ్లు సరిపోయేవి. సామాన్య జీవితాలు సరళంగా, నిరాడంబరంగా గడిచిపోయేవి. ఉన్నవారు, లేనివారు ఒకే కుటుంబంగా కలసి మెలసి జీవించే వారు. ఈర్ష్యా ద్వేషాలు, దొంగతనాలు, దౌర్జన్యం తక్కువ.

ఆలోచనలో గూడా స్వార్థ-పరమార్థాలు తక్కువ స్థాయిలోనే ఉండేవి. భౌతిక జీవనం పరంపరాగతమైన ఆచార, వ్యవహారాలకు అనుగుణంగా ఉండేది. ఏమన్నా వివాదాలు కలిగితే తీర్పులు చెప్పడానికి ఐదుగురు పెద్దమనుషులతో పంచాయతీ ఉండేది. అవినీతి, దుష్ప్రవృత్తులు మితంగానే ఉండేవి. ఆలోచనలలో పరలోక విషయాలు అతిసరళంగా, మితంగా ఉండేవి. కొద్ది పూజా, పురస్కారాలు. భక్తిభావనతో నిండి ఆత్మశోధన క్రమం నడుస్తూ ఉండేది. ధర్మం పేరుతో నైతికత, సామాజికత, విభాయించడం జరిగేది. అది గూడా పరిమితంగానే ఉండేది. సత్యంవద-ధర్మంచర అని చిన్న చిన్న సూత్రాలతో మంచితనం వైపుకు మార్గదర్శనం జరిగేది.

అప్పటికి సైన్సు యింతగా అభివృద్ధి చెందలేదు. బుద్ధివాదం యింతగా విస్తరించలేదు. జనసంఖ్య తక్కువగా ఉండేది, భూమి పరిమితంగా ఉండేది. వృక్ష వనస్పతులతోనే నిర్వహణ సహజంగా గడిచిపోయేది. నిరాడంబరమైన సామ్యమైన జీవితాన్ని గడపటంలో పెద్దగా కష్టాలు కలిగేవికావు. ఒకరి వల్ల ఒకరు ప్రేరణ పొంది మంచితనంతో కలిసికట్టుగా అందరూ జీవించేవారు. విద్యపరిమితంగానే ఉండేది. కాని భ్రాంతులు కనిపించేవికావు. హరికథలు, పురాణాలతో వినోదంతో పాటు ఉన్నతాదర్శాలు గూడా కల్పింపబడేవి. ఉన్నదాంతో అందరూ తృప్తిగా జీవించేవారు.

ఈనాడు ఆవిధంగా లేదు. పరిస్థితులు చాలా చెడ్డగా



మారిపోయాయి. జనసంఖ్య పెరిగింది. పరిశ్రమలు పెరిగాయి. సంపన్నులు మరింతగా సంపన్నులవుతుంటే బీదవారు మరింత బీదవారవుతున్నారు. ఆశలు, విలాసాల మోజు ఆకాశాన్నంటుతున్నాయి. అందువల్ల ప్రజా జీవనంలో సంతులనం దెబ్బతింటున్నది. శ్రమతో సంపాదించినది చాలక దొంగతనాలు, దోపిడీలు, మోసం పెరిగిపోయాయి. అందువల్ల అవరోధాలు, అడ్డుగోడలు మితిమీరి శృతి మించుతున్నాయి. వ్యసన, వ్యభిచారాలు, మంచి, మర్యాదలను బలితీసుకుంటున్నాయి.

సమాజంలో వర్గభేదాలు పెచ్చుమీరిపోతూన్నాయి. భాష, సంప్రదాయం, ప్రాంతీయ వాదం, వీటితో తగాదాలు, ఉద్యమాలు ఎక్కువవుతున్నాయి. స్త్రీ పురుష, జాతి విద్వేషాలతో సంతులనం తప్పుతున్నది. ఆహార విహారాలలో కట్టుబాట్లు పోతున్నాయి. క్రమశిక్షణారాహిత్యం గొప్పతనంగా చెలామణి అవుతున్నది. రాజకీయ, సామాజికా క్షేత్రాలలో తుఫానుల వలె అనేక వాద, దర్శనాలు పుట్టుకువస్తున్నాయి. ప్రత్యక్షవాద, తార్కికవాదాల వల్ల ఏది మంచి, ఏది చెడు అనేది నిర్ణయించడం కష్టమవుతున్నాయి.

ఎవరి ధర్మాన్ని గురించి, ఎవరి దళాన్ని గురించి వారు గొప్పలు చెప్పుకోవడంతో ఏది వినాలి, ఏది వినకూడదు అనేది గూడా అర్థంకాకుండా పోతున్నది. వీరివాద ప్రతివాదాలు విని, ఏదారి ఎంచుకోవాలనే వివేకం జనసామాన్యంలో నశించింది. ఎవరి పక్షానికి వారు అంతులేని ప్రచారం చేస్తున్నారు కాని ఎవరికీ సంతోషం కలగటం లేదు. రెండవ పక్షం మరింతజోరుగా ప్రచారం ప్రారంభిస్తున్నది. ధార్మిక-రాజకీయ మాన్యతలపేరుతో ఎంతో రక్తపాతం జరిగింది. మతంపేరుతో దమనకాండను సాగించి అదిచాలా పుణ్యకార్యంగా ఎవరికి వారు భావిస్తున్నారు. వ్యక్తిగత స్వార్థం, ద్వేషం గూడా సామాజిక స్థాయికి చేరుకుంటు ఉన్నాయి. వీటివల్ల శీలాపహరణం, దోపిడీ, అనాచారం, అత్యాచారం, అపరాధం దేనికది విస్తరిస్తున్నాయి.

మేధావులని చెప్పుకునేవారిలోనే వివేకం అవగింజంతైనా కనిపించకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఒకటే సూత్రం మాపక్షమే సరిగా

ఉన్నది. ఎదుటి వారిది తప్పు. అంతే నిష్పక్షపాత వైఖరితో సమీక్ష, విశ్లేషణ, వర్గీకరణ ఎవరూ చేస్తున్నట్లు కనబడటం లేదు. సదసద్వివేకం నశించిపోయింది. అది సంభవం అయితే యిప్పుడున్న పనికిమాలిన కోపతాపాలు, ఈర్ష్యా ద్వేషాలు తగ్గిపోతాయి. ప్రజలు సత్యానికి చేరువవుతారు. అనేక సమస్యలు వాటంతట అవే మాయమవుతాయి.

అట్టి వివేకం లేకపోవటంవల్లనే సామాజిక జీవనంలో అవినీతి, దురలవాట్లు పెరిగిపోయినాయి. అసంతుష్టి, అనుమానం, అపరోధాలు, అవిశ్వాసం కలుగుతున్నాయి. సహకారం, సద్భావన, ఆత్మీయత ఆధారంగా వాతావరణం చక్కబడుతుంది. సుఖప్రదమైన జీవితం లభిస్తుంది.

వ్యక్తిగత జీవిత విధానం గూడా రోజు రోజుకూ, దిగజారి పోతున్నది. క్రమశిక్షణ, సంయమం లోపించటం వల్ల రోగాలు కలుగుతున్నాయి. అపవ్యయం వల్ల దరిద్రం కలుగుతున్నది. సోమరితనం, పొరపాట్లు కర్తవ్యపాలనతో నిర్లక్ష్యం, అధికారానికి విరుద్ధంగా ఆగ్రహం, విగ్రహ ఉత్పన్నమవుతున్నాయి. చిన్న అభిప్రాయ భేదమే పరస్పర విద్వేషాలకు కారణమతున్నది.ఇతరులు మనతో ఏవిధంగా ప్రవర్తించాలని కోరుకుంటామో మనం యితరులతో ఆవిధంగా ప్రవర్తించడం లేదు.

అవసరాలు హద్దు మించుతున్నాయి. విలాసాలు, ఆడంబరా పెరిగిపోతున్నది. మహత్వాకాంక్ష నశిస్తున్నది. ప్రతివాడూ దుర్యోధను వలె అభిమానం, గర్వం పెంచుకుంటున్నాడు. ఇతరులను చిన్న చూ చూస్తున్నాడు. లేని గొప్పతనాన్ని తనకు తానే ఆపాదించుకుంటున్నాడు దానివల్ల స్వయంగా తనకు విశ్రాంతి లేదు, ఎదుటివారికి మనశ్శాం లేకుండా చేస్తాడు. అశాంతితో అశాంతి, అవిశ్వాసంతో అవిశ్వాస పెరుగుతాయి. అగ్నిలో ఆజ్యం పోసినట్లు ఉంటుంది.

ఈ అశాంతి అంతటికి కారణం పరిస్థితులలోని ప్రతికూల అనిపిస్తుంది. కాని అది నిజం కాదు. ఆలోచన అనేది కార్యకలాపాలక బీజం వంటిది. మనఃస్థితి ననుసరించి పరిస్థితులు ఉంటాయి. ఆలోచనయ కార్యరూపం ధరిస్తుంది. అదే వాతావరణాన్ని అనుకూలంగా గా ప్రతికూలంగా గానీ మారుస్తుంది. పైకి కారణాలెన్ని కనిపించినా, ము కారణం మాత్రం ఆలోచనా ధోరణిలోని వికృతి సమస్యలూ, తగాదా



బుద్ధికుశలతతోనే పరిష్కారమవుతాయి.లోపల నుండి వచ్చే విపత్తులకన్న, బయట నుంచి వచ్చే విపత్తులు భయంకరమైనవిగావు.

కాలానుగుణమైన మార్పులవల్ల మనుష్యులలోనూ, సమాజంలోనూ అగణితమైన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదే విచార సంకటానికి కారణం. సత్ప్రవృత్తులకు తల్లివంటి సద్విచారం బీజారోపణ చేయబడితే ఇవన్నీ నివారింపబడతాయి. పరివర్తనాక్రమం విచారక్షేత్రం నుండే ప్రారంభమవుతుంది. మనుష్యుని శరీరాన్ని, మనస్సునూ ఈ అన్నిటినీ ఆలోచనే నడిపిస్తుంది. దానిపైనే అతని వర్తమాన, భవిష్యత్తులు ఆధారపడి ఉంటాయి.

వృక్షం పూర్తిగా వ్రేళ్ళపైనే ఆధారపడి ఉంటుంది. వ్రేళ్ళు దెబ్బతింటే చెట్టు ఎండిపోతుంది. అదే విధంగా జీవన విధానం, ఆలోచనా క్షేత్రం పైనే ఆధారపడి ఉంటుంది. అది వికృతమైతే జీవన వృక్షం ఎండిపోతుంది. ఆలోచన ఏ విధంగా ఉంటే, ప్రవర్తన ఆవిధంగా ఉంటుంది. సామూహిక చింతనలో వికృతి నిండితే సమాజం పతనమవుతుంది.

మనుష్యుని దేవుడు సర్వాంగపూర్ణంగా తీర్చిదిద్దాడు. ప్రగతి, సమృద్ధి, సుఖశాంతుల సంభావనల నందించాడు. ఆలోచన సక్రమంగా ఉంటే అన్నీ సక్రమంగానే జరుగుతాయి. పతనం, దుఃఖం, దరిదాపులకు రావు. ఆలోచన ఏ దిశలో నడుస్తుందో, ప్రవర్తన ఆ దిశలోనే ఉంటుంది. అస్పష్టత, మూర్ఖత్వం బీదరికం, అవమానం, అసఫలత, మొదలైనవన్నీ ఆలోచనా ధోరణిలోని వికారాలవల్ల కలిగేవే. కాకపోతే భగవంతుని వరపుత్రుడు, వారసుడైన రాజకుమారుడు తాను సుఖశాంతులు అనుభవిస్తూ తన అండజేరినవారందరకీ సుఖశాంతులను ఎందుకు అందజేయలేడు?

నేటి పరిస్థితులను చక్కదిద్దటానికి కొంచెం ఆలోచించి పని చేయాలి. కాకపోతే కొంచెం సాధన, సదుపాయాలను గూడా సమకూర్చుకోవాలి. ఆలోచనా పరిష్కారానికి యివ్వవలసినంత ప్రాధాన్యత ఇవ్వబడటంలేదు. అసలు సద్విచారమే దైవీ అనుగ్రహం. దాని ననుసరించి మాత్రమే మనుష్యునికి గౌరవం, సంతోషం కలుగుతాయి.

వ్యక్తి తన జీవితంలో సుఖము, శాంతి ప్రగతి పొందటానికి

శ్రేష్ఠమైన ఆలోచనలతో తన అంతఃకరణను నింపుకోవాలి తాను పుణ్య పరమార్థాన్ని పొందుతూ ఇతరుల దుఃఖాశ్రువులను తుడవగలగాలంటే, తన చుట్టుప్రక్కల సద్విచారాలను వ్యాపింపజేయాలి. ప్రగతిశీలమైన ఆలోచనా విధానమే సుఖశాంతులకు దారి తీస్తుంది. సంపన్నత, సాఫల్యం ఎక్కడ కనిపించినా దాని వెనుక మంచి ఆలోచనలు ఉండి తీరుతాయి. అందువల్లనే సద్విచార ప్రసారం బ్రహ్మదానంగా చెప్పబడింది. అంతకన్న గొప్ప పుణ్యపరమార్థం వేరేదీలేదు.

## నేటి సమస్యల నివారణ - సద్జ్ఞాన ప్రసారము

గాఢ ఆమ్లముగానీ, క్షారం గానీ దేనిమీద పడితే దానిని కాల్చివేస్తుంద లేదా కరిగించి వేస్తుంది. దానికి విరుద్ధంగా అత్తరు ఎక్కడ ఉంటే అక్కడ సుగంధం వ్యాపిస్తుంది. దురాలోచనలు ఆమ్ల, క్షారాల వంటివి. అవి ఎవరి బుర్రలో చేరితే వారిని కష్టాలపాలు చేస్తాయి. రోగము, రోషము, మోసము, కపటము కొద్దిగా ఉన్నా, ఆందోళననూ, భయాన్నీ, అహంకారాన్ని వాతావరణమంతటా వ్యాపింపజేస్తాయి. రంగుటద్దాలు ధరిస్తే వస్తువులన్నీ ఆ రంగులోనే కనిపిస్తాయి. అద్దం తీసివేస్తే అంతా మామూలుగా కనిపిస్తుంది. అత్తరు పరిసరాలనంతటినీ సుగంధ భరితం చేస్తుంది. దుర్గంధయుక్తమైన పదార్థం అంతటినీ దుర్గంధంతో నింపుతుంది.

పరిస్థితులను చక్కదిద్దటానికి ప్రయత్నం జరుగుతున్నది జరగటం అవసరం కూడా. కాని దాని మూలం ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. వ్రేళ్ళు సక్రమంగా ఉంటే చెట్టుకొమ్మనొక దాన్ని నరికితే మరోకొమ్మ పుట్టుకువస్తుంది. దురాలోచనలు, దుష్ప్రవృత్తుల రూపంలో బయటపడతాయి. దానివల్ల కొత్త దురభ్యాసాల రూపంలో కొత్త సమస్యలు పుట్టుకువస్తాయి. దానికి విరుద్ధంగా ఎవరు మానసిక క్షేత్రాన్ని పరిష్కరించుకొని ఉంటారో వారి ప్రవర్తన ఉన్నతంగా ఉంటుంది. వారికి కఠిన పరిస్థితులలో గూడా సుగమమైన మార్గం దొరుకుతుంది. కాలికి చెప్పులు తొడుక్కొని నడిస్తే ముళ్ళ బాటయైనా బాధ కలగదు.

ప్రపంచంలో సమస్యలన్నింటినీ పరిష్కరించే సాధనం ఒక్కటే.



అది చింతనలో మానవీయ గౌరవ-గరిమలకు అనుగుణమైన ఉత్కృష్టత నిండి ఉండటం, దాని ననుసరించి, తన వ్యక్తిత్వంలో ఆదర్శవంతమైన అణకువను వికసింప చేసుకోవటం. ఈ చిన్న పనిచేస్తే మనుష్యుడు ఎట్టి స్థితిలోనైనా నల్లేరు మీద బండినడిచినట్లు హాయిగా పయనించ వచ్చు. ప్రపంచ చరిత్రయే సాక్షి. ఈవిధంగా జీవితం సాగించిన వారు ఎన్ని కష్టాలు ఎదురైనా కించిత్తు కూడా చలించలేరు, వారు ఎంత లేమిలోనైనా, బాధలోనైనా ఉన్నతిని సాధించగలగటం లోకులను ఆశ్చర్య చకితులను చేస్తుంది. దానిలోని చమత్కారమంతా ఆదర్శవంతమైన ఆలోచనా విధానంలోనే ఉన్నది. అవి వారి స్వభావంగా అలవాటుగా మారి శీలంలోనూ, ప్రవర్తనలోనూ ప్రకటిత మవుతాయి.

తన్ను తాను ఉద్ధరించుకుంటే ప్రపంచలో అన్నిటికన్నా గొప్ప సేవ చేసినట్లేనని చెప్పుతుంటారు. ఆదర్శవంతంగా జీవిస్తూ యితరులకు మార్గదర్శకులు కాగలిగిన వారు ఈ కాలంలో అరుదుగా కనిపిస్తారు.

ఒక త్రాగుబోతును, వ్యభిచారిని అనుసరించి, ఎందరో పతనమవుతారు. అదేవిధంగా గొప్ప వ్యక్తిత్వం గల వారు ఇతరులను గూడా సదాచారం, సేవాభావం పెంపొందించుకునేటట్లు చేయగలరు. ఇది చక్రవృద్ధి రీతిలో పెరుగుతుంది. మహామానవులు తాము ఒక్కరే, తమ ఆకర్షణాశక్తితో ప్రజలను కల్యాణమార్గాన నడిపించగలుగుతారు. బుద్ధుడు, ఏసుక్రీస్తు, మహావీరుడు, వివేకానందుడు, వినోబాభావే మొదలైనవారంతా ఈ శ్రేణికి చెందినవారు. ఇట్టి ఉదాహరణలు ప్రతిదేశంలోనూ, ప్రతి సమయంలోనూ కోకొల్లలు. చెడు యొక్క అసురీశక్తి విజృంభణను అరికట్టడం ఎంత కష్టమో, మంచితనం యొక్క మహత్తర శక్తిని నిగ్రహించడం అనేది గూడా అంత తేలిక కాదు. సంకల్పవంతుడు, దృఢమైన శీలం కలవాడు, ఎన్నిసార్లు పరాజితుడైనా వెనుకంజ వేయక, మనుష్య సమాజంలో సత్ప్రవృత్తులను పెంపొందించి ప్రజలకు సుఖశాంతులను, ప్రగతిని అందించగలుగుతాడు.

ఈ యుగాన్ని అంధకార యుగంగా పిలవటం అతిశయోక్తి కాదు. నీచమైన ఆలోచనలు, దుష్టప్రవృత్తులు సర్వ సాధారణంగా మారిపోయాయి. లోకులు తాత్కాలిక ప్రయోజనం కోసం అనాచారాన్ని, పాశవికతను

అలవరచుకుంటున్నారు. వాటి దుష్పరిణామాలను ఎవరూ సరకు చేయటం లేదు కూడా. వాటి వల్ల తమకు, ఇతరులకు ఎన్నో అనర్థాలు కలుగుతున్నాయి. దూరదృష్టి లేనప్పుడు అణకువ యొక్క గొప్పతనం తెలియదు. వివేకం లేకుండా. సమాజంలో అలముకొని ఉన్న అవినీతిని సవాలు చేయగలిగేదెవరు? ఆత్మవిశ్వాసంతో సన్మార్గపథంలో ఒంటరిగా నడవగలిగేదెవరు?

ఇదీ ఈనాటి మన స్థితి యొక్క సంక్షిప్త. సారగర్భ విశ్లేషణ. దీని ప్రతిఫలం గూడా మన ముందే ఉన్నది. ప్రతి ఒక్కరికీ సంకీర్ణ స్వార్థపరాయణత్వం. అస్వస్థత. మానసిక ఉద్విగ్నత, ఆర్థిక దారిద్ర్యం. మర్యాదలు నశించాయి. చేయగూడని పనులను చేయటానికి సిగ్గుపడేబదులు గర్విస్తున్నారు. దాంతో పెరుగుతున్న సంపదవల్ల. విద్యవల్ల కలగవలసిన ప్రయోజనాలు కలగటంలేదు. ఎక్కడ చూచిన అసంతుష్టి, భిన్నత. ఉద్విగ్నత, భయభీతి. అనుమానం, ప్రతివారు అనిశ్చిత స్థితిలో. విశ్వాసరాహిత్యంలో క్రుంగిపోతున్నారు. జరిగిపోయిన కాలాన్ని తలుచుకుని భయం, జరుగుతున్న పరిస్థితుల ననుసరించి నిరాశ, జరగబోయే రోజులు అంధకారంగా కనిపించటం, ఇది నరక సదృశమే. సైన్సు అభివృద్ధి చెందిన కొద్దీ సంపన్నత పెరుగుతున్నది. విద్య పెరుగుతున్నది. సదుపాయాలు, సామగ్రి కావలసినన్ని సమృద్ధిగా అందుబాటులో ఉంటున్నాయి. అయినప్పటికీ జీవితం హీనాతి హీనంగా, హేయాతి హేయంగా గడుస్తున్నది.

ఎంత మొరపెట్టుకున్నా, దౌర్భాగ్యానికి పడి ఏడ్చినా జరిగేదేమీ లేదు. ఆలస్యం చేసినకొద్దీ సర్వనాశనం తప్పితే ఏమీ మిగలదు. చేయవలసినది చాలా ఉన్నది. చేతులు ముడుచుకుని కూర్చోటం ఉచితం కాదు. గొప్ప పని, గొప్పగానే చేయాలి. అట్టి పని గొప్పవారే చేయాలి. వారిలోని విశిష్టత, వరిష్ఠత ఇతరులకు మార్గదర్శకం కావాలి. అందుకు గొప్ప సాధన కూడా అవసరం. అంతా బాగానే ఉన్నది. కాని, అట్టి సుయోగం కలగకపోయినా. ప్రయత్నం చేయవలసిందే. ఇట్టి పరిస్థితులలో సాహసవంతులు, ఉన్న సదుపాయాలతోనే యుగధర్మం యొక్క ఆవశ్యకతలను తీర్చడానికి ముందడుగు వేయాలి. సమర్థుల కొరకు, సాధనాల కొరకు వేచి చూడడం కంటే అదే మంచిది. ఉీతువు పక్షి కథ



మనందరికీ తెలుసుగదా! సముద్రుడు తన గ్రుడ్లను బయటికి పంపేనదాకా దాని దీక్ష వదలలేదు. సురగంగను భువికి దింపడానికి భగీరథుడు ఏకాకిగానే తన సంకల్ప బలంతో ఎంతో ప్రయాసతో సాధింపగలిగాడు. ఎందరో వైజ్ఞానికులు, సంఘ సంస్కర్తలు ఎంతో వ్యయప్రయాసలకోర్చి లక్ష్యసిద్ధి పొందారు. చీకటి రాత్రిలో చిరుదివ్వెవలె మనం వెలుగుతూ, వెలుగు చూపాలి. మన ప్రభావక్షేత్రాన్ని వెలుగుతో నింపాలి. దీపావళి వలె దీపతోరణం వెలిగించి. మనం అగ్రణులుగా వెలుగొందాలి. సూర్య, చంద్రులు లేని అమవస నిశిలో మినుకు మినుకుమనే తారలు మాత్రమే పథికులకు వెలుగుచూపగలుగుతాయి. సాహసవంతుల పరంపర ఈనాటికీ సజీవంగా మిగిలి ఉన్నది. ఇది చదివేవారిలో ఎంత మందో సాహసవంతులు ఉండవచ్చు. ప్రభావితులు కావచ్చు. జాగృతి చెంది సజీవ ప్రతిభతో అందరిలో అగ్రగాములు కావచ్చు. ఏకమనేకం కావచ్చు. పరమాత్మ ఏకమనేకం కాలేదా? ఒక బీజము నుండి నూరు బీజాలు ఉత్పన్నం కావటం లేదా? సాహసవంతులు ఎన్నోసార్లు ఆవిధంగా చేసి చూపారు.

మేము ఆకులకూ, రెమ్మలకూ నీరు పోయటానికి తిరుగాడటం లేదు. నిశ్చయపూర్వకంగా పాదుచేసి, నీరుపోసి, సంరక్షించే ప్రణాళికమాది. ఒకే ప్రయత్నం, సర్వోపరియైన మహత్వం కలది. అదే విచారక్రాంతి అభియానం, జ్ఞానయజ్ఞం, లోకమానస పరిష్కారం.

ఆసుపత్రులుతెరపటం, సత్రాలు కట్టించటం, దేవాలయాలు నిర్మించడం, నియమంగా బీదలకు అన్నదానం చేయడం, చలివేంద్రాలు ఏర్పాటు చేయటం వంటి అనేక కార్యాలు పరమార్థం కోసం చేస్తారు. అవి ప్రజలకు తాత్కాలికమైన మేలును కలుగజేస్తాయి. శాశ్వతంగా ఉండదు. కొన్నాళ్ళకు కాలగర్భంలో కలసిపోతాయి. ఇతరులకు ఇంకా నష్టం కూడా, ఎందువల్లనంటే ఎవరూ ఋణగ్రస్థులు కావడం మంచిదికాదు. లేకపోతే ఆత్మహీనత కలుగుతుంది. ఇచ్చే వారికి అహంకారం పెరుగుతుంది. పతనానికి దారితీస్తుంది. కాని జనమానస పరిష్కారం వల్ల అట్టి హాని కలగదు. కొంత మంది ఇతరుల సలహాలను వినడం కూడా చిన్నతనంగా భావిస్తారు. అట్టివారిని వదలి సామాన్యులకుమాత్రమే జ్ఞానదానం చేయాలి. అట్టివారు చాలామంది దొరుకుతారు. శివుడు తన ప్రమథగణాలను దళిత

వర్గాల నుండి మాత్రమే ఎన్నుకున్నారు. సద్జ్ఞాన ప్రచారకులు గూడా అదే పని చేయాలి. అహంకారుల కోసం సమయం వృథా చేయవద్దు.

ఉత్కృష్టత, ఆదర్శవాదములతో గూడిన ఆలోచనలను విస్తరింప జేయటం మనుష్యునికి, సమస్త విశ్వానికి గూడా గొప్ప సేవ. అది అత్యున్నత శ్రేణికి చెందిన పరమార్థం. బీజారోపణ చేసి, నీరుపోసి, పెంచి పెద్ద చేయటం చాలా అవసరం. దానితో అంతటా సువ్యవస్థత నెలకొంటుంది. యుగధర్మము యొక్క ఆవశ్యకతలను. ఉదాహరణలతో తెలియ జెప్పినపుడు, అందరికీ మంచి జరుగుతుంది. దానాలన్నింటిలోకి అది మహాదానమే. సాధువులు, బ్రాహ్మణులు ప్రాచీన కాలంలో ఈ ప్రయోజనం కోసమే సమర్పిత భావంతో సేవ చేశారు. ఈ ఆధారంతోనే మనుష్యునిలో దేవత్వము, పృధ్విపై స్వర్గావతరణము సాధింపగలిగారు.

అపాత్రదానం అవినీతిని పెంచుతుంది, సోమరితనం, దురలవాట్లు పెరుగుతాయి. ఇచ్చేవాడూ, పుచ్చుకునేవాడూ యిద్దరికీ పతనం సంభవిస్తుంది. కాని సద్జ్ఞానమనే కల్పవృక్ష బీజారోపణ వల్ల వ్యక్తి, సమాజమూగూడా సర్వతోముఖ హితం పొందగలుగుతారు.

## ప్రతిభా జాగరణకు కొన్ని విధానాలు

1. స్వ సంకేతము (ఆటో సజెషన్) : వీడియో - ఆడియో విధానములను ఉపయోగించి కొన్ని సంకేతాలు ఇవ్వబడతాయి. తర్వాత కొంతసేపు ఆ సంకేతాల మీద ధ్యానం చేస్తాము. తద్వారా ఏర్పడే ప్రభావశీల ( Strong ) విద్యుత్ ప్రవాహాలు జి.ఎస్.ఆర్. బయోఫీడ్ బ్యాక్ (Biofeed Back) ద్వారా తక్షణమే చూడవచ్చు.

2. అద్దమును ఉపయోగించి సాధన : పూర్తి శరీరము కనిపించే అద్దము ముందు కూర్చుని ఆత్మావలోకనము చేసుకొని గుణదోషములను ఈ వ్యక్తి పరిత్యజించి నూతన వ్యక్తిత్వ నిర్మాణం జరుగుతుంది అని భావించాలి.

3. రంగులను ఉపయోగించి వాతావరణం మార్చుట : ఎరుపు - శక్తి : పసుపు - సమృద్ధి : నీలం - సదాలోచనలు.



4. ప్రాణాకర్షణ ప్రాణాయామము.
5. సూర్యభేదన ప్రాణాయామము.
6. అయస్కాంతమును ఉపయోగించుట.
7. ప్రాణవంతుల సాన్నిధ్యము.
8. నాదయోగము.
9. ప్రాయశ్చిత్తము
10. అంకురముల, కల్క, వనౌషధి సేవన.

## సమయదానమే ఇప్పటి యుగధర్మము

దానము అనగా ఇచ్చుట. ఈశ్వరుని ద్వారా ఇవ్వబడిన సామర్థ్యములను జాగృతము చేసుకొని, వికసింపచేసుకుని తద్వారా ఇతరులకు లాభం చేకూర్చుట. ఈ ప్రక్రియే దానము. దీని వలననే పుణ్యము. పరమార్థము చేకూరునంటారు. స్వర్గతుల్య పరిస్థితులు దీని ఆధారంగానే నిర్మింపబడతాయి.

తీసుకొనుట. కూడ బెట్టుట, ఇతరుల అధికారములను కొల్లగొట్టుట మహాపాపము. ఈ పనుల ప్రతిక్రియ యొక్క అలంకారిక ప్రతిపాదన నరకము. మహా మానవులందరూ ఒకే సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టి ఉత్కృష్టతను పొందగలిగారు. వారు ప్రపంచము నుంచి ఏమి పొందారో దానిని విశ్వఉద్యానవనములో నాటి, అనేక రెట్లు పొందారు. దీనినే ఒక వ్రతముగా తీసుకొన్నారు.

సమాజంలో, మానవ సముదాయంలో వ్యాపించిన మాన్యతలను సవ్యదిశలో పెట్టుటకు ప్రతిభావంతులు ఈనాడు చేయవలసినది ఒక్కటే "సమయదానం". భౌతికత కంటె ఆధ్యాత్మిక శక్తి ఎక్కువ అని తెలియజేయటానికి వనరులు కాదు, ప్రతిభావంతులు తమ సమయాన్ని వెచ్చించాలి.

# గురుసత్తా అనుగ్రహ ప్రాప్తి
# త్రిముఖీ గాయత్రీ

గురువు అనే పదం యొక్క అర్థం ఈనాడు మనం పూర్తిగా మరిచిపోయాము. ఏ విధంగా ఇంజనీర్ అంటే నిర్మాణాత్మకత తెలిసినవాడని, డాక్టర్ అంటే రోగ నివారకుడని, టీచర్ అంటే తెలియని విషయాలు తెలిసేటట్లు చెప్పేవాడని మనకు అర్థమవుతున్నదో, అలాగే గురువు అంటే సర్వజ్ఞుడు (బ్రహ్మ); సర్వవ్యాపి (విష్ణువు); సర్వసమర్థుడు (శివుడు). ఈ విధమైన త్రివిధ లక్షణాలు కలిగిన గురు-సత్తా అనేక గురుమూర్తులుగా భూమి మీద అవతరిస్తూ ఉంటుంది. మనం ఈ త్రిమూర్తి కలయిక అయిన గురుసత్తాను దత్తాత్రేయులుగా కీర్తిస్తాము.

ఓం దత్తాత్రేయాయ విద్మహే
గాయత్రీశాయ ధీమహి
తన్నో గురుః ప్రచోదయాత్

ఈ గురు- సత్తా "సూర్య (ఆత్మ)-చంద్ర (మనస్సు)" కిరణాలతో షోడశ రూపాలుగా అవతరిస్తాడు. "అగ్ని"గా వ్యక్తిలో దాగి ఉంటాడు. "సూర్య, సోమ, అగ్ని" స్వరూపమైనదే షోడశి.

శ్రీం క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం, స క ల హ్రీం

బ్రహ్మ యొక్క శక్తి - బ్రాహ్మీ ; విష్ణువు యొక్క శక్తి వైష్ణవి;శివుని యొక్క శక్తి - శాంభవి. బ్రహ్మ, విష్ణు, శివుల కలయిక గురువు అయితే, ఆ గురువు యొక్క శక్తి లేక ప్రేరణ బ్రాహ్మీ వైష్ణవీ, శాంభవీ కలయికతో ఏర్పడ్డ త్రిముఖీ గాయత్రి.

గురువు ద్వారా స్పందించే 16 చేతనత్వ స్థాయిలు (షోడశి) శరీరంలోని '24' జడకేంద్రాలలో స్పందిస్తాయి. అవి 5 తత్వములు, 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు, 5ప్రాణాలు, 4 అంతః కరణాలు (మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు) మొత్తం 24 (గాయత్రి).



ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఈనాటి పరిస్థితులలో గురు-సత్తా అనుగ్రహం, ఋతుంభరా ప్రజ్ఞగా నూతన యుగస్థాపనకు మహాకాలుని ఆకాంక్షగా అవతరిస్తోంది. అందుకే పై రెండు మంత్రాల కలయిక " అనుగ్రహ మాలామంత్రం" అయింది.

ఓం భూర్భువః స్వః
హ్రీం శ్రీం క్లీం
తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి
ధియో యోనః ప్రచోదయాత్
హ్రీం శ్రీం క్లీం ఓం
శ్రీం క ఏ ఈ ల హ్రీం, హ స క హ ల హ్రీం, స క ల హ్రీం.

(పై అనుగ్రహ మాలా మంత్రమును ఒకరోజు ఉపవాసానంతరము మాస్టారి (ఎమ్. శ్రీరామకృష్ణగారు) వాణి ద్వారా (కేసెట్టు ద్వారా) దీక్ష తీసుకో దలుచుకున్నవారు కేసెట్టు కొరకు పత్రిక అడ్రసులో సంప్రదించగలరు.)

గురుదేవులకు పూర్తి సమర్పణ చేస్తూ శరీరమును శ్రీ చక్రంగా మార్చుకుంటూ సవితా శక్తిని, త్రిముఖీ గాయత్రీ ద్వారా శరీరంలోకి దింపుతూ, నూతన యుగ క్రియాకలాపాలు చేపట్టే నవయుగ అంకురార్పణ సకల సమర్థ సద్గురువాణి ద్వారా సాధించుట మా లక్ష్యం. దీని కొరకు - 16 రకాల దత్త అనుగ్రహ పీఠాలు- శ్రీ జగద్గురు పాదుకా పీఠం ఆధ్వర్యంలో, 24 గాయత్రీ అనుగ్రహ పీఠాలు - శ్రీ ఆదిశక్తి జగన్మాతృకా పీఠం ఆధ్వర్యంలో మొత్తం 40 రకాలు ఉచ్చస్థాయి సాధనా పీఠాలు స్థాపించబడుతున్నాయి.

## ప్రజ్ఞాపురాణం

(6వ భాగం, దేవ మానవ సమీక్షా ప్రకరణం నుండి)

భారతదేశం సత్పురుషుల జన్మభూమి. ఈ మహాత్ములు, విశ్వమంతా

పరిభ్రమించి వ్యక్తి వ్యక్తికి మార్గదర్శనాన్ని ఇవ్వటంవల్లనే భారతదేశం యావత్తు సత్పురుషుల జన్మభూమిగా అంగీకరించబడింది. తమ చరిత్ర యొక్క ప్రభావంద్వారా విశ్వంలోని మానవులకు శిక్షణ నిచ్చిన ఖ్యాతి పూర్తిగా ఋషి గణాలదే. భారత భూమిలో సత్పురుషులు ఒక ప్రత్యేకమైన సాధుసన్యాసి వేషాలను ధరించటం కూడా జరిగింది. ఎక్కడైన అవినీతి పరుడైన పాలకుడు కంట పడితే వాని అవినీతిని అంత మొందించి, ఆ స్థానాన్ని మాత్రం తాము స్వీకరించక, అక్కడే ఎవరో ఒక సత్పురుషునికి ఆ రాజ్యాన్ని దానంచేసి ముందుకు సాగిపోయేవారు.

శ్రీరాముడు వాలిని చంపి సుగ్రీవునికి, రావణుని చంపి విభీషణునికి రాజ్యాన్ని అప్పగించిన విషయం మనకు తెలిసినదే. కృష్ణపరమాత్మ జీవితమంతా యుద్ధాలను చేస్తూనే ఉన్నారు. కాని ఎక్కడా అధికారాన్ని మాత్రం స్పృశించలేదు. పాత్రత గల సత్పురుషులకే అధికారాన్ని అప్పగించే వాడు. పరశురాముడు 21 సార్లు దుష్టుల చేతి నుండి రాజ్యాన్ని లాగుకొని సజ్జనులకు అందించాడే కాని తాను స్వయంగా ఏదీ స్వీకరించ లేదు. మహాపురుషులందరి ప్రయాస విశ్వం మొత్తం మీద సజ్జనుల అధిపత్యం నిండి ఉండాలన్నదే.

మహోన్నతమైన మార్గంలో పయనించాలంటే ప్రతివ్యక్తి ఆత్మకల్యాణం, జనకల్యాణం అనే రెండు పాదాలతో మాత్రమే పయనించగలుగుతాడు. అతి ఉత్కృష్టమైన లోకసాధన అంటే, లోక జీవనాన్ని ఉత్కృష్టస్థితికి చేర్చటం. అతి ఉన్నతమైన యే యోగసాధనల ద్వారా కూడా పొందలేని లాభాలను కేవలం లోకసాధన ద్వారా సునాయాసంగా పొందవచ్చుననే సత్యం మహాపురుషులకు బాగా తెలుసు.

**కథ 97.** నరేంద్రుడు సన్యాసాన్ని స్వీకరించి వివేకానందుడుగా మారేడు. ఈయన ద్వారా శ్రీరామకృష్ణ పరమహంస దగ్గర ఉండి అనేక సాధనలను చేయించాడు. సమాధిస్థితి వరకు తీసికొనివెళ్ళి అక్కడ ఆపివేస్తూ ఇకపైన నీవు చేయవలసింది 'లోకసేవ' అనే అతి ఉత్కృష్టమైన సాధన. ఆ మార్గాన్ని స్వీకరించమని ఆదేశిస్తాడు. ఆత్మానందానుభూతి నుండి తనను వంచిస్తూ ఈ విధంగా లోకసేవ చేయమంటున్నాడని వివేకానందుడు



బాధతో "స్వామీ! నా కర్తవ్యం లోకసేవయే అయినపుడు ముందుగానే ఆ బాధ్యతను అప్పగించక ఇంతకాలం ఈ విధంగా అనేక సాధనలతో ఎందుకు గడిపినట్లు" అనిప్రశ్నించాడు. పరమహంస వాత్సల్యంతో నాయనా! ఆత్మసాధన లేకుండా లోకసాధన ఎలా సాధ్యం. నీవు ముందు తయారుకాకుండా ఇతరులను యేమి తయారు చేయగలవు? అందుకే ముందు నీచేత ఆత్మసాధన చేయించాను. ఇదే విధంగా క్రొత్తవేవీ తయారు చేయకుండా తనను తాను తయారుచేసుకోవటం వలన కూడ ఏమాత్రం ప్రయోజనం లేదని పరమహంస బదులు పల్కేడు. వివేకానందుడు ఈ మాటలను మాటలుగా భావించక మంత్రంగా భావించి జీవించినంత కాలం మననం చేసికొనేవాడు. సన్యాసులకు తన పాఠ్యక్రమాన్ని ఈ పంథాలోనే అందించేవాడు. లోక సాధన యోగసాధనలన్నింటి కంటే ఉత్కృష్టమైనదని ప్రతి ఒక్కరికి అవగతమయ్యేందుకు కృషి చేసేవాడు.

**కథ 92.** రామకృష్ణ పరమహంస యొక్క జ్ఞానాన్కి ప్రభావితుడైన శ్రీమాధుర్‌బాబు ఆయనతో "స్వామీ! మీ ఆలోచనా స్పర్శ మాత్రం చేతనే మానవుల జీవితాలు ధన్యమవుతున్నాయి. వీటిని విస్తృతంగా ప్రచారం చేయటాన్కి మీరు ఎందుకు పూనుకోవటం లేదు?" అని ప్రశ్నించాడు. పరమహంస చిరునవ్వుతో "నాయనా! నేను కొన్ని విత్తనాలను నాటే పనిలో నిమగ్నమై యున్నాను. వాటి సంరక్షణ కోసం, రక్షణ కోసం ఇక్కడ అంటి పెట్టుకొని ఉండాలి." అన్నారు. దానికి మాధుబాబు ఈ మాత్రం పనికోసం మీరే ఉండాలా? తోటమాలి చేస్తాడు కదా! అని ప్రశ్నించాడు. పరమహంస బిగ్గరగా నవ్వి అక్కడే కూర్చుని ఉన్న నరేంద్రుని వంక చూస్తూ తోటమాలి సాధారణమైన తోటను సంరక్షించవలసి ఉంటుంది. నీవు కోరుకుంటున్న విస్తృత ప్రచారాన్కి ఈ వృక్షాలు పెరిగి పెద్దవై ఉపయోగపడతాయని చెప్పి మౌనం వహించారు. పరమహంస ద్వారా నాటబడిన కల్పవృక్షాల ద్వారా విశ్వం యావత్తు ఎంతటి లాభాన్ని పొందిందో అందరకూ తెలిసినదే.

మానవుని యొక్క పశుత్వం, పైశాచికత్వం ఉపదేశాల వల్ల గానీ, అణగద్రొక్కటం వల్లగాని ఎంత మాత్రం దూరం చేయలేము. శ్రేష్ఠమైన వాతావరణ మొక్కటే మానవుని సన్మార్గంలోనికి లాక్కొని రాగలదు. మహామానవులు మహామానవుల సంపర్కం వల్లనే తయారవుతారు.

దీనితోపాటు తీర్థయాత్ర పద్ధతివల్ల కూడ మహామానవుల సంపర్కం ఎక్కువగా లభించే అవకాశం ఉండటం వల్లనే తీర్థయాత్రలు పుణ్యప్రదమనే నియమం పరిపాటిగా సాగుతూ వస్తున్నది. సత్పురుషుల సాంగత్యం వల్లనే పశుస్థాయికి చెందిన వ్యక్తి ఉద్ధరించబడగల్గుతున్నాడు. కానీ పిశాచి స్థాయికి చెందిన వారిని మాత్రం అణగద్రొక్కడం తప్పనిసరి అవుతూ ఉంటుంది.

కృష్ణ సాన్నిధ్యం వల్ల గోపబాలురు దగ్గర నుంచి మధురవాసుల వరకూ అనేక మందిలో సజ్జనత్వం యొక్క సంచారం జరిగింది. కానీ కంసుడు, జరాసంధుడు, కౌరవుల వంటి వారిని మాత్రం అణగద్రొక్కక తప్పలేదు. కాబట్టి మహామానవుల సంఖ్య పెరిగే కొలదీ ఖచ్చితంగా వాతావరణంలో ఆశ్చర్య కరమైన మార్పులు వస్తాయి. అవసరాన్ని తగినట్లు ఎప్పుడు ఎలాంటి పరివర్తన అవసరమో అప్పుడు అలాంటి మహా మానవులే ఉద్భవిస్తూ వచ్చారు.

విదేశీయ ఆక్రమణదారులు స్వదేశాన్ని ఆక్రమించినపుడు రాణా ప్రతాప్, శివాజీ, చత్రసాల్, గురుగోవింద్ సింహ్, బందా బైరాగి వంటి శౌర్య సంపన్నుల ఉద్యమం తప్పని సరి అయ్యింది. జన చైతన్యాన్ని ఝూంకరింప చేయటాన్కి చైతన్య మహా ప్రభువు, మీరా, తులసీ, సూర్, నానక్, దాదుదయాళ్ మొ॥ వారు ఆవిర్భవించారు. భారతదేశ స్వాతంత్ర్యాన్ని సంపాదించవలసిన అవసరం యేర్పడినపుడు తిలక్, ఘోఖలే, రానడే, గాంధీ, సుభాష్, నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్, రాజర్షి పురుషోత్తమదాస్, భగత్‌సింగ్ వంటి త్యాగ మూర్తులు, వీరులు, సత్పురుషులు ఆవిర్భవించారు. ఆనాడేగాక ఈనాడు ముందు ముందు కూడా ఇదే క్రమం కొనసాగుతుంది.

సత్పురుషుల ఉద్భవం, వాతావరణం యొక్క పరిష్కారం. ఈ రెండూ శ్రేష్ఠులైన మహామానవుల ద్వారాను, వీరితో సంపర్కాన్ని కల్గించేందుకు ఎక్కువగా దోహదం చేసే తీర్థ యాత్రా క్రమం ద్వారాను సాధ్యమవుతుంది.

ఇందుకే నారద మహర్షి విశ్రమించ కుండా సదా పరిభ్రమిస్తూనే ఉండేవాడు. బుద్ధుని యొక్క పరివ్రాజకులు సదా పరిభ్రమించాలని సంకల్పం తీసుకొని బౌద్ధారామాన్ని వదలి బయలుదేరేవారు. దూర దేశాలకు కూడ వారు బోధివృక్షం యొక్క కొమ్మను చేతపట్టి తీర్థయాత్రకు బయలుదేరే వారు. ఆది శంకరాచార్యుడు భజగోవిందం అనే ధ్వనిని దశదిశలా ప్రతిధ్వనింప



చేస్తూ నాల్గు దిక్కుల్ని ఏకం చేసేవాడు. చైతన్య మహా ప్రభువు తన సంకీర్తనతో జనుల హృదయాలలో సద్భావాలను మేలుకొల్పుతూ బెంగాల్ నుండి వ్రజప్రాంతం వరకూ, ద్వారక వరకూ తీర్థ యాత్రను సాగించేవాడు. సంత్ తులసీదాస్ అసలైన తీర్థరాజం సత్పురుషుల సమూహమేనని నొక్కి వక్కాణించేవాడు. ఉత్పాదన యొక్క అమోఘ సూత్రం సత్పురుషులేనంటూ గొంతెత్తి ఘోషించేవాడు.

"సజ్జనఫల పేఖియే తత్కాల్
కాకహోహిపిక బకహు మరాళ"

సత్పురుషుల సాన్నిధ్యం వల్ల, వారి సాన్నిధ్యమనే దివ్య తీర్థంలో స్నానం చేయటం వల్ల, కాకి వంటి కఠోర స్వభావంగల వ్యక్తి కోయిల వంటి మధుర స్వభావం గల వాడుగా మారిపోతాడు. కొంగ వంటి కపట తత్వంగల వ్యక్తి క్షీరనీర న్యాయాన్ని చూపగల వివేక సంపన్నుడుగా మారగల్గుతాడు.

> *యుగపరివర్తన కొరకు అనేక రకాల ప్రతిభలు కావలసి ఉన్నవి. తమ తర్కప్రమాణాలతో ప్రజలలో కొత్త ఆలోచనా పద్ధతిని విస్తరింప చేయగలిగే మేధావులు కావాలి. తమ భక్తి సంగీత ధారలతో చైతన్య మహాప్రభూ, మీరా, సూర్‌దాస్‌ల వలె భావనలను అతి ఉచ్ఛరసాత్మక స్థితికి తీసుకొని వెళ్ళగలిగే కళాకారులు కావాలి. చక్రవర్తి అశోకునివలె తమ సర్వస్వాన్ని, విలాసాలలో ఖర్చు చేయకుండా, సమయానుకూలంగా లోకహితం కొరకు వెచ్చించగలిగే ధనవంతులు కావాలి. తమ ప్రభావం వల్ల ప్రజలను ఆదర్శ జీవితం వైపు మళ్ళించ గలిగే గాంధి, కార్ల్‌మార్క్స్, రూసో లాంటి రాజనీతిజ్ఞులు కావాలి. రాబోయే రోజులలో అనేక రకాల దుష్ప్రవృత్తులను సమూలంగా పెకలించి ధ్వంసము చేయవలసి యున్నది. దీని కొరకు కౌరవుల అక్షౌహిని సేనలను సర్వనాశనము చేసిన గాండీవధారి అర్జునుని వంటి వారు అనేకులు కావలసి ఉన్నారు. తన తోకతో రాక్షసులకు కేంద్రమైన లంకను కాల్చివేయగలిగే హనుమంతులు కావలసి ఉన్నారు.*
>
> *పండిత శ్రీరామశర్మఆచార్య*

ఋషుల తపస్సు స్వర్గం, ముక్తి, సిద్ధుల కోసం కాదు. వీటిని ఆధ్యాత్మిక జీవితంలో ప్రవేశించిన స్థూల శరీరధారులు కూడా పొందగలరు. ఋషులు భగవంతుని కార్యభారాన్ని పంచుకుంటారు. వారి సాధన ప్రక్రియలన్నీ కూడా ఈ లక్ష్యం కొరకే. భవిష్యత్తులో విశ్వశాంతి కొరకు జరిపే ప్రయత్నాలలో భారతదేశపు పాత్ర చాలా ప్రముఖంగా ఉంటుంది. ప్రపంచంలోని అన్నిరకాల పండితులు, ప్రపంచ సర్వనాశనము చాలా దగ్గరలో ఉన్నదని భావిస్తున్నారు. నేను ఒక్కడినే విపరీత ప్రవాహ దిశ మళ్ళీ మంచి వైపు ప్రవహిస్తుందని, ప్రవహించి తీరుతుందని, ఖచ్చితంగా చెప్పచున్నాను. నా ఈ భవిష్య వాణిని చాలా గంభీరముగా తీసుకొనవలెను. ఈనాడు ఆకాశములో కనిపించుచున్న సర్వ నాశనము కలిగించగలిగే మేఘాలు ప్రచండ వాయువు యొక్క తీవ్రవేగముతో ఎక్కడికో కొట్టుకు పోతాయి. చీకటిని చీల్చి వెలుతురు వాతావరణమంతా నిండుతుంది. ఇది ఋషుల పరాక్రమమువల్లనే సంభవము. ఇది జరగటానికి కొంత ప్రత్యక్ష పాత్ర నాది కూడా కావచ్చు.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య

## *Printed Book Packet*

*To*

Printed & Published by Editor, P. Sita Ramudu,
Swarna Yugam, Gayatri Building Constructions,
Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. 534 202.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 1 ఆగస్టు 1997 సంచిక - 7



విడిప్రతి : రూ. 3-00

# విషయ సూచిక


1. శ్రీరామకృష్ణ సందేశం
2. ఆగస్టు నెలలో జన్మించిన మహాపురుషులు
   ఎ) యోగి అరవిందులు - బి) మాస్టర్ సి.వి.వి.
3. కవర్ పేజీ కథనం
4. నిత్య జీవితములో భగవద్గీత
5. విశ్వకుండలినీ మంథన
6. ఎల్లప్పుడూ భార్యను గౌరవించుము
7. ప్రజ్ఞా పురాణం
8. విజ్ఞాపన



ఈ పత్రిక సంవత్సర చందా రూ. 40/-లు ఎం.ఓ. ద్వారా
పి. సీతారాముడు
ఎడిటర్, స్వర్ణయుగము
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202 :: ప.గో. జిల్లా.


# శ్రీరామకృష్ణ సందేశం

## ఆధ్యాత్మిక సాధనలో అభిరుచి గల వ్యక్తులందరికి కొన్ని ముఖ్యవిషయాలు

యుగసంధి కాలము యొక్క ఈ చివరి 6 సంవత్సరాలలో (2 1/2 సం॥) పాటించవలసిన సూత్రాలను గురించి చర్చించాలని వున్నది. స్వాతంత్ర్యము లభించిన తరువాత 'నేను జైలుకి వెళ్లాను' అంటే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, ఈ 6 సంవత్సరాల (2 1/2 సం॥) తర్వాత 'మేము నూతన యుగ నిర్మాణం" కొరకు పాటుపడతాం అంటే అలాగే వుంటుంది. ఆర్థిక పరిస్థితి బాగోలేదని, ఆరోగ్యము బాగోలేదని, కుటుంబములో ఎవరూ సహకరించటంలేదని, ఇతరులు ఎవరూ ఆదర్శంగా జీవించటంలేదని, ఈశ్వర ప్రదత్తమైన వాక్కును ఎ.కె.47 రైఫిల్ లాగా వాడుతూ టెర్రరిస్టులుగాని టెర్రరిస్టులవలె జీవిస్తూ, ఏదో గురువు యొక్క శిష్యులమని చెప్పుకుంటూ (ఆ గురువు మనను శిష్యునిగా స్వీకరించారో లేదో అనవసరము).ఆర్గనైజేషన్ పేరుతో నేను చెప్పేదే నిజము, పాటించవలసిన సత్యములని, ఆధ్యాత్మికత గురించి 'ఓనమాలు' కూడా తెలియని వ్యక్తులు ప్రపంచోద్ధరణకు కంకణము కట్టుకున్న ఈ తరుణములో, యుగము మార్పడమంటే స్వయముగా మారటానికి సాహసము కావాలని, పృథ్వీపై స్వర్గావతరణ జరగాలంటే ముందు వ్యక్తి స్వయముగా దేవతగా మారాలని, జ్యోతిని వెలిగించాలంటే జ్యోతి యొక్క బొమ్మను పట్టుకొని ఊరేగటంకాదని - స్వయముగా జ్యోతివలె మారటం అని అర్థము చేసుకొనలేని పరిస్థితులలో అన్ని ఆధ్యాత్మిక సంస్థలలోని నేతృత్వము, పేరు కావాలనే ఆకాంక్షలేని వ్యక్తులు కూడా ఏమి చెయ్యాలో తోచక దిగ్భ్రాంతులవుతున్నారు.

నేను వ్రాసే ఈ పంక్తులు ఆధ్యాత్మిక సంస్థలలో వున్న వ్యక్తులను ఉద్దేశించి వ్రాసినవి కావు. సాధనలో తీవ్రత తెచ్చుకొని సమర్పణ యొక్క పరాకాష్ఠ నందుకొని ఆ సమర్పిత వ్యక్తిత్వాన్ని 'గురుసత్తా' చేతిలో ఒక మైనపు ముద్దవలె మార్చి ప్రజ్ఞావతరణకు కావలసిన పరిస్థితులు నెలకొల్పుకొని, నిష్కళంక కల్కి అవతారము అందచేసే బాధ్యతలను, అన్ని పరిస్థితులలోను ఎంతో ఉత్కృష్టమైన త్యాగాన్ని చేయగల పౌరుషవంతులకు ఈ వాక్యాలు

వ్రాస్తున్నాను. ఏ ఆధ్యాత్మిక సంస్థ యొక్క, ఉద్దేశ్యమైనా పూర్వకాలపు ఋషి పరంపరకు పరాకాష్టగా, దధీచి నుండి ఈనాడు మన మధ్యనే జీవించియున్న శ్రీ సత్య సాయిబాబా వరకు - భూమిపై స్వర్గావతరణే ముఖ్యము. కాని అందరూ ఇతరులను మార్చాలనే ప్రయత్నము చేస్తున్నారు తప్ప తాను ఏ విధంగాను మారటానికి ప్రయత్నం చేయుటలేదు. నేటి వైజ్ఞానికతను ఋషి పరంపరతో కలిపి ఒక వైజ్ఞానిక ఆధ్యాత్మికతను తీసుకురావటానికి, స్థూల జగత్తులో సిక్‌గురువులు, మహమ్మద్, 1857 తిరుగుబాటు వీరులు ప్రయత్నిస్తే; సూక్ష్మ జగత్తులో సూఫి మతస్తులు, క్రైస్తు, మీరా, చైతన్య మహాప్రభు, తులసి, త్యాగరాజు, పోతన, సెయింట్‌పాల్ మొదలగువారు ప్రయత్నిస్తే; మానసిక జగత్తులో రావలసిన మార్పుల కొరకు కబీరు, లాహిరి మహాశయ, ముక్తానంద, రామచంద్రజీ (షాజహాన్ పూర్), శ్రీ రామకృష్ణ పరమహంస ప్రయత్నిస్తే అతి మానస చేతనత్వ స్థాయిలో: AYN RAND, Harold Sherman, Florence Shinn, Jane Roberts, యోగి అరవిందులు, పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ, ఆచార్య, సాయిపథము, తమ తమ అంశలను (వంతును) అందిస్తున్నారు. స్థూలజగత్తు నుంచి ప్రాణమయకోశము, అక్కడినుండి మనోమయకోశము, తద్వారా అతిమానస చేతనత్వమును తెలిపే ప్రజ్ఞాస్థాయిని అందుకొనుటకు, పైన చెప్పిన మహానుభావులేగాక ఇంకా అనేక మంది రూపొందించిన సూత్రాలను ప్రాణవంతము చేయుటకు హిమాలయాలను కేంద్రముగా పెట్టుకొని 20,000 సంవత్సరాల కంటె ఎక్కువ వయస్సువున్న యోగులతో ఏర్పడిన ఋషుల కూటమి 'సవితా' ద్వారా, సప్తర్షిమండల, ధృవమండల, సిరీస్ నక్షత్రశక్తి ప్రవాహాలను సాధకులకు అందజేస్తుంది. వీరందరి సహాయము వద్దని, అసలు నేను నమ్మిన స్థూల రూపధారి గురువు తప్ప, మిగతా ఎవరికీ సత్యానుభూతి లేదని నమ్మే వారికి ఏమి చెప్పగలము? సాధారణ వైజ్ఞానికతయే రోజురోజుకి తన రూపాన్ని మార్చుకుంటున్నప్పుడు, నిత్యశాశ్వత, సనాతన, నూతనమైన చేతనత్వము పరిణామ క్రమములో ఎంతటి త్వరితగతిలో తీవ్రమైన మార్పులను చెందుతుందో, మనము ఊహించుకోవచ్చు.

నూతన యుగపు, వైజ్ఞానిక, ఆధ్యాత్మికతను నేర్చుకొనుటకు ముందు అతి తీవ్రమైన భావసంవేదనలను మూడింటిని మనము ఏర్పరచుకోవాలి.

1. నా అర్థిక వనరులకు, కుటుంబానికి నేను ట్రస్టీని మాత్రమే. ఉన్న



అర్థిక వనరులను సత్‌ప్రవృత్తుల వికాసము కొరకు ఇతరుల మీద ఏవిధమైన అధారిటి చలాయించకుండా మృదుభాషణతో, నిరంతర ప్రేరణతో సాధించాలి.

2. మనము భగవంతుని ఉనికిని విశ్వసిస్తాము గనుక ఈ ఉత్తరము అందిన క్షణము నుంచి ఆ భగవంతుని ముఖాముఖి చూడటానికి ఎంత తీవ్రప్రయత్నము చేయగలమో కాగితము, పెన్ను తీసుకుని ఒక ప్రణాళికా బద్ధముగా మనము "All out" ప్రయత్నస్థాయిలో కృషి సలపాలి. మీ ప్రయత్నానికి ఈ 6 సంవత్సరాల (2 1/2 సం॥) కాలములో అనేక పురాతన, నూతన ఋషుల ఆశీర్వాదశక్తి పని చేస్తుంది. ఈ కార్యక్రమములో ప్రాణాయామ, జప, ధ్యాన, వ్యాయామానికి అవసరమైన చోటు (Time) కల్పించుకోండి. ఒక్కొక్క రోజు గడుస్తూంటే భగవత్ సాక్షాత్కారము పొందలేక పోయామే ఇవాళ కూడా అనే తీవ్ర వ్యాకులత చెందండి.

3. భారత దేశాన్ని ఒక మట్టిగడ్డలాగా గాక ఋషులు దర్శించిన భారతమాతగా దర్శించి, తిరిగి భారతమాతను జగద్గురు పీఠానికి అధిష్ఠాత్రిగా చేయటానికి కావలసిన స్వాధ్యాయము రామకృష్ణ పరమహంస చరిత్రలో, వివేకానందుని రచనలలో, యోగి అరవిందుల సాధనాక్రమములో, C.V.V., Blavatsky సంకల్పబలములో, లాహిరి మహాశయ-పరమహంస యోగానంద క్రియా యోగములో, సాయితత్వ భావనలో, పూర్వ కాలపు ఋషుల పరంపరలో, చేతనత్వమును తిన్నగా తాకే సంస్కార పద్ధతిలో, క్రీస్తు యొక్క Crucifixation లో, మహమ్మద్ యొక్క Brotherhoodలో, జొరాష్టర్ చెప్పిన అగ్నిపూజలో, AYN RAND యొక్క Golden Pathలో, Florence Shinn యొక్క Affirmations లో E.K. గారి జ్వాలాకుల్ ప్రేరణలో, పూజ్య గురుదేవులు అందించిన ప్రజ్ఞాయుగ లక్షణాలలో ఆ భారత మాత మాతృత్వ స్వరూపమును దర్శించాలి. దీనికి నిరంతర, అవిరామ స్వాధ్యాయము, భారతదేశ ఔన్నత్యము గుర్తుంచుకొనుట అవసరము. ఈ మూడు లక్షణాలు పెంపొందించుకొనటానికి అవిశ్రాంత ప్రయత్నము చేస్తున్నవారు ఈ క్రింది సాధనలను ప్రాణాలయినా ఇచ్చి వేయగల స్థాయిలో ఆచరణలో పెట్టటానికి ప్రయత్నించండి. ఈ ప్రయత్నం ఒక మానసిక పొంగులాగకాక, నిత్యజీవితములో దిగటానికి డైరీ వ్రాయటం అలవాటు చేసుకొనండి.

## చెయ్యవలసిన ప్రయత్నాలు

1. సమయ సంయమము : కనీసం 8గంటలు సాధనా, స్వాధ్యాయ కార్యక్రమాలకు వినియోగించాలి.

2. ఇంద్రియ సంయమము : రసేంద్రియము, జననేంద్రియము పూర్తి నియంత్రణలో ఉండాలి.

3. వాక్ సంయమము : సాధ్యమైనంత వరకు మౌనము, అవసర మొచ్చినపుడే మాట్లాడుట - అది కూడా ప్రేరణ ఇవ్వటానికి, ఉత్సాహం ఇవ్వటానికి ప్రయత్నించాలి.

4. అర్థ సంయమము : ఈనాడు మనకు వ్యక్తిగతముగా వున్న ఖర్చులను బేరీజు వేసుకొని, దానిని కనీసము 50% తగ్గించుకొనటం, వీలయితే సణగకుండా, బలవంతము చేయకుండా కుటుంబములోని ఇతర సభ్యులకు కూడా ప్రేరణ ఇచ్చుట.

నిత్యజీవితములో క్రింద చెప్పబోతున్న నాలుగు నియమములను Guiding Lights గా ఉపయోగించుకోండి.

1. ఇంగిత జ్ఞానము (Commonsence) "సమఝ్‌దారి"

భౌతిక జగత్తులో శ్రమకు తగిన ఫలితమే లభించినపుడు, ఆధ్యాత్మిక జగత్తులో ఈ నియమాన్ని పూర్తిగా మరచిపోయి కేవలం Lip Service ద్వారా చేసే జపంవల్ల అనంతమైన లాభాలు కలుగుతాయనే మూర్ఖత్వాన్ని వదలండి, సాధన చెయ్యండి, తదనుసారం సిద్ధిని పొందండి, రు. 1-00, 1-25 విలువ చేసే గోదానాలు చేయకండి.

2. ధైర్యము (Courage) 'బహాదురి'

పైన చెప్పిన 3 సూత్రాలు, 4 సంయమాలు పాటించటానికి అవసరమైన ధైర్య సాహసాలను ప్రదర్శించండి. ఎందువల్లనంటే సమాజము, కుటుంబము మీలో వచ్చిన మార్పును చులకనచేసి మాట్లాడినపుడు దానికి తట్టుకొని, సాధనా మార్గములో నిలబడుటకు, వ్యంగ్యోక్తులను సహించటానికి చాలా ధైర్యం కావాలి.

3. బాధ్యత (Responsibility) 'జిమ్మేదారి'



పైన చెప్పిన కార్యక్రమాలు చేస్తున్నపుడు వచ్చే చిరాకు కలిగించే పనులకు కాని, ఆనందపరచే సంఘటనలకు కాని పూర్తిగా వ్యక్తిగతమైన బాధ్యత స్వీకరించాలి.

4. త్రికరణ శుద్ధి (Sincerity) "ఇమాన్‌దారి"

అన్ని కార్యక్రమాలను ఎంత తీవ్రముగా పాటించామో మనకి మనమే Sincereగా ఎంచుకోవాలి. నిత్యజీవితములో పై నియమాలు పాటించుకుంటూ, ఉపాసన, సాధన, ఆరాధన నిర్వర్తిస్తూ 18 యుగ నిర్మాణ సత్సంకల్పాలను అక్షరాలా పాటించటానికి ప్రయత్నించండి. పైన చెప్పిన 3 లక్ష్యాలు 4 సంయమములు, 4 మార్గదర్శక సూత్రాలు, 3 సాధనా పద్ధతులు, 18 సత్సంకల్పాలు ఏ దేవతా ఆరాధకుడైన, ఏ గురువు శిష్యుడైనా, ఏ సంస్థ మెంబరయినా తమ దేవతకు కానీ, గురువుకు కానీ, సంస్థకుకానీ ద్రోహము చేయకుండా పాటించవచ్చు. మీరు మారండి-మీ కుటుంబాన్ని మార్చండి-మీ స్నేహితులను మార్చండి- సమాజము మారుతుంది. అంతే తప్ప మీరు మారకుండా ఒక సంస్థలో మెంబర్ షిప్ ఉండటంవల్ల ఇతరులకంటే మీరు చాలా గొప్ప స్థాయిలో ఉన్నాము అనే అహంకారాన్ని వదిలివేయండి.

**NOTE:** ముందు చెప్పిన లక్ష్యాలు పూర్తి నిష్ఠ, శ్రద్ధ, ప్రజ్ఞతో సంపూర్ణ శక్తిని ధారపోసి పాటిస్తాము అనే సమూహాలు మూడు రకాలుగా ఏర్పడవచ్చు. (1) 24 మంది యువకులు/యువతులు (25 సంవత్సరముల లోపు వారు) (2) 32 కుటుంబములు (కుటుంబములో ఒక వ్యక్తి దీక్ష తీసుకొని మిగిలిన వారిని మార్చే ప్రయత్నం చేస్తే చాలు) (3) 108 విభిన్న వయస్సు గల వ్యక్తులు(వయస్సు15సంవత్సరముల నుండి ఎంత వరకైనా వుండవచ్చు.)

ఈ సమూహాలు తమ జీవితములలో 4 దిశానిర్దేశక సూత్రాలు (ఇంగిత జ్ఞానము, ధైర్యము, బాధ్యత, త్రికరణశుద్ధ) 4 సంయమాలు (సమయ, ఇంద్రియ, వాక్కు, అర్థ) పాటిస్తూ, 18 సంత్సంకల్పాలను ఉదయము, సాయంత్రము చదవాలి.

ఈ విధమైన సమూహాలు ఎక్కడ ఏర్పడ్డా వారు ఎప్పుడు రమ్మంటే అప్పుడు, ఎక్కడికి రమ్మంటే అక్కడికి, కాలేజీకి సెలవున్న రోజులలో వస్తాను. కాని నేను వచ్చిన క్షణము నుండి తిరిగి వెళ్ళేంత వరకు ప్రతి నిమిషము సద్వినియోగము అయ్యేటట్లు కార్యక్రమము నిర్ణయించుకొని నాకు ముందుగా

పంపాలి, వాటిలో మీరు ఏ గురువు గురించి పూర్తిగా తెలుసుకొనదలచుకున్నారో, ఏ పుస్తకములను స్వాధ్యాయము కొరకు ఎన్నుకున్నారో, ఏ సాధనా పద్ధతిని నేర్చుకొనదలచారో స్పష్టముగా వ్రాయాలి.

ఈ ఉత్తరానికి చాల విపులమైన ప్రచారము ఇవ్వండి. యుగ సంధి కాలము పూర్తి అయ్యేందుకు 6 సంవత్సరాలు (2 1/2 సం॥లు) మాత్రమే ఉన్నది.

శ్రీరామకృష్ణ
2-2-1994

## అగష్టు నెలలో జన్మించిన మహాపురుషులు
## యోగి అరవిందులు

జననం. 15-8-1872

1947 ఆగస్టు 15వ తేదీ భారత స్వాతంత్ర్య దినం. భవిష్యత్తు గురించిన తమ కలలు వివరిస్తూ శ్రీ అరవిందులు ఆ సందర్భంలో ఇచ్చిన సందేశాల్లో కొన్ని భాగాలు ఇలా ఉన్నాయి.

ఆగస్టు 15 నా జన్మదినం. దానికి ఇంత ప్రాముఖ్యం రావడం నాకు సహజంగా చాల సంతోషకరము. ఈ రెండూ కలిసిరావడం అదృష్టవశాత్తు జరిగిన సంఘటనగా నేను భావించను. నా జీవితాన్ని ఏ కృషితో ప్రారంభించానో, నా చర్యలన్నిటినీ ఏది నడుపుతుందో ఆ దైవశక్తి దీనిని నిర్ణయించింది. నా కృషి సంపూర్ణత పొందేందుకిది ప్రారంభము. నా జీవిత కాలంలో పూర్తవుతాయనుకొన్న ప్రపంచోద్యమాలు అప్పట్లో అసంభవస్వప్నాలుగా కనబడినా. అవి ఫలించడము, ఫలించకపోవడము నేను ఈనాడు గమనిస్తున్నా. వీటిలో మొదటిది స్వేచ్ఛాయుత సమైక్య భారతావనిని సృష్టించే విప్లవాత్మక ఉద్యమం. భారత దేశం స్వాతంత్ర్యము పొందినా ఐక్యతను ఇంకా సాధించలేదు. ఏ పద్ధతినయినా, ఏ విధంగానయినా విభేదాలు అంతరించాలి. ఐక్యతను సాధించాలి, సాధించి తీరుతాం. భారత భావి ఔన్నత్యానికది అవసరం.

'ఇంకా న్యాయసమ్మతమయి, సంతోషపూరిత ఉన్నత జీవితాన్ని మానవాళికి సమకూర్చేందుకు ప్రాతిపదికగా ప్రపంచ యూనియన్ ఏర్పాటు చేయటం మూడవ కల.



'మానవజాతికంతటికీ నూతన ఏకతాభావము కలుగుతుంది'.

'భారత దేశం ఆధ్యాత్మిక బహుమతిని ప్రపంచానికివ్వటమనే స్వప్నము సఫలముకావటం అప్పుడే ప్రారంభమయింది. ఆధ్యాత్మిక భావము భారత దేశంనుంచి పెద్ద ఎత్తున యూరప్, అమెరికాల్లో ప్రవేశిస్తోంది.

'ఇంకా ఉన్నత, విస్తార చైతన్యానికి మానవుని గొనిపోయి, ఆలోచనలు ప్రారంభమయినప్పటినుండి విసిగిస్తూ వచ్చిన సమస్యల పరిష్కారం ప్రారంభించటం ఆఖరు స్వప్నము. వ్యక్తిగత సంపూర్ణత, సంపూర్ణ సమాజపు స్థాపన గురించి మానవుడు ఆలోచించవలసి ఉంటుంది.'

✽ ✽ ✽

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తమ సూక్ష్మీకరణ సాధన కాలంలో ఉదహరించిన యోగిరాజ్ అరవిందుల శబ్దములు.

ఈ ఒంటరి తపస్సాధనలో వ్రాయుట అనే యోగాభ్యాసము యొక్క ఈ క్షణములలో నాకు యోగిరాజ్ అరవిందుల మాటలు స్మరణకు వస్తున్నాయి. వారు పరతంత్ర భారతములోయున్న విషమ పరిస్థితులు గురించి తన ఏకాంత వాసములో అభివ్యక్తము చేసిన శబ్దములను ఇక్కడ అక్షరాలా పొందుపరుస్తున్నాను.

"ఇంతగొప్ప విరాట్ భారతము ఏదైతే శక్తివంతమై యుగాంతరకారి భూమికను నిర్వర్తించవలసి వున్నదో అది ఈనాడు దుఃఖిస్తోంది. ఆమె దుఃఖానికి కారణమేమిటి? నిశ్చయంగా ఏదో ఒక పెద్ద లోపం యున్నది. ప్రాణ శక్తి యొక్క అభావము యున్నది. మన దగ్గర అన్నీ వున్నాయి. కానీ మనము శక్తి హీనులము. ఊర్జా(energy) రహితులము. మనము శక్తి ఉపాసన వదిలేశాము. శక్తి మనల్ని వదలివేసింది. ఆ తల్లి ఇపుడు మన హృదయాలలోకాని, మస్తిష్కములోకాని, భుజములలో కాని లేదు............ఈ విశాల రాష్ట్ర పునరుజ్జీవనము కొరకు ఎన్నో ప్రయత్నాలు చేయబడ్డాయి. ఎన్నో ఆందోళనలు చేయబడ్డాయి. ధర్మ, సమాజ, రాజనీతి క్షేత్రాలన్నిట్లో దాని దౌర్భాగ్యమే ఎల్లప్పుడూ మనలోనున్నది. మన ప్రారంభములన్నీ చాలా గొప్పగా వుంటాయి. కాని దానివల్ల ఫలితాలు ఏమీరావడం లేదు. కనీసం తాత్కాలిక ఫలితములు కూడా రావడము లేదు. మన వద్ద జ్ఞానానికి కొరవలేదు. జ్ఞానములోని ఉచ్చతమ వ్యక్తిత్వాలు మనలోనుంచే ఆవిర్భవించాయి. కాని

వుపయోగించని జ్ఞానము ఒక శవము, ఒక విషము, మనను మెల్లమెల్లగా చంపివేస్తుంది. శక్తి యొక్క అభావములో, ఆత్మబలము లేకుండా జ్ఞానము అసంపూర్ణమైనది. భక్తి భావనా ఉత్సాహములు ప్రశంసనీయమే. కాని భక్తి అనే అగ్ని శిఖకు కూడా, శక్తి అనే యింధనము కావాలి. ఆరోగ్యవంతమైన స్వభావము జ్ఞానములో ప్రదీప్తమై కర్మలో అనుశాసనమై విరాట్ శక్తితో కలిసినపుడు మాత్రమే ఈశ్వరీయ అనుగ్రహానికి పాత్రత లభిస్తుంది. మనము గంభీరముగా ఆలోచించగలిగితే, మనకు మొట్టమొదట కావాల్సింది శక్తి అని, ఆత్మ బలమని అర్థమవుతుంది. శక్తి లేకుండా మనము కుంటి వాళ్ళమే. భారత దేశ వాసులందరు కుంటివాళ్ళు. ప్రపంచము మొత్తమంతయు కుంటిదే. భారత దేశము తిరిగి ఆ శక్తిని పొందవలసి యున్నది. పునర్జన్మ తిరిగి తీసుకుని రావాలి. ఎందుకంటే సంపూర్ణ విశ్వము యొక్క ఉజ్వల భవిష్యత్తు దీనిని కోరుకుంటుంది. సమస్త మానవ సమూహాలలో కేవలము భారత దేశానికే ఈ నియతి నిర్దిష్టమైయుంది. ఇది సమస్త మానవజాతి భవిష్యత్తు కొఱకు అవసరము. ఈ శక్తి ఉపాసన కొఱకు ఎల్లప్పుడూ మహామానవులు అవతరిస్తునే యున్నారు. ఆ శృంఖలలో నేను ఒంటిరిగా, ప్రచండ పురుషార్థము కొఱకు, నియోజితమైతే అది నా పరమ సౌభాగ్యము.

నిజానికి యోగిరాజ్ అరవిందుల ద్వారా 1905 దరిదాపులలో వ్రాసిన ఈ పంక్తుల ద్వారా ఆయన మనస్సులో భారతదేశపు ఉజ్వల భవిష్యత్తు కొఱకు ఎంత ప్రచండ ఉత్సాహముందో తెలుస్తోంది. ఈ అంతఃప్రేరణ పరోక్ష జగత్తు నుంచి వచ్చిన నిర్దేశములు, ఆయనను క్రాంతి కారీ మార్గము (Revolutionary Path) వదలి, తపస్సాధన ద్వారా వాతావరణమును వేడి చేయుటకు వివశుణ్ణి చేసాయి. నా యొక్క ప్రస్తుత సూక్ష్మీకరణ దినచర్య ఈ సాధనా ఉపక్రమములో సమతుల్యముగా భావిస్తే, అందులో అత్యుక్తి ఏమీలేదు. పరిజనులు దీనిని అంత గంభీరంగానూ తీసుకుంటారని ఆశిస్తాను.

## మాస్టర్ సి.వి.వి.

జననం. 4-8-1868.

మానవుల చైతన్య ప్రచోదనం సృష్టి పరిణామంలో ఒక భాగం. కాలానుగుణ్యంగా అట్టి ప్రచోదనాన్నొసగటానికి మహత్ములు దేహధారులై దిగి వస్తుంటారు.



నవయుగమైనటువంటి ప్రస్తుత కుంభయుగంలో ఆది-కుంభేశ్వర క్షేత్రమైనటువంటి కుంభకోణంలో, కుంభరాశి చంద్రుడుగా దిగి వచ్చి, యుగ చైతన్యం ప్రచోదన మొనర్చిన, కుంభ సంభవ అంశ మాస్టరు సి.వి.వి.

సమన్వయాత్మకమైన ప్రాచీన యోగ మార్గాన్ని అతిసులువు, సులభమైన పద్ధతిలో మలచి, మానవజాతికి అందించిన మహనీయులు మాస్టర్ సి.వి.వి.

1910లో, హేలిస్ కామెట్ ద్వారా నూతనంగా భూమికి పంపబడిన చైతన్యాన్ని తానందుకొని భృక్తరహిత రాజయోగ మార్గంగా మలచి జాతికి అంకితం చేసిన ధీమంతులు మాస్టర్ సి.వి.వి. వీరి యోగ విధానంలో సంధ్యా సమయ ప్రార్థనలు మాత్రమే నిర్దేశింపబడి, సామాన్య మానవులకు సాధ్యపడే రీతిలో మలచబడటం ఒక విశేషం. జాతి, మత, కుల, వర్ణాతీతంగాను. అతిక్లుప్తంగాను, అతి సామాన్యంగాను ఉండే ఈ యోగ సాధన అసామాన్యమైన చైతన్య ప్రచోదనం చేయటం మరియొక విశేషం.

కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య, (మాస్టర్ ఇ.కె.) మాస్టరు మైనంపాటి నరసింహం పంతులుగారు (M.N.), వేటూరి ప్రభాకర శాస్త్రి గారు (V.P.S.) శ్రీN.R.B.V.లాంటి మహనీయుల ద్వారా ప్రపంచ వ్యాప్తమవుతున్న ఈ కుంభయుగ చైతన్యం స్మరించిన వారిని తనంతటి వారిగా మారుస్తుందని, వాగ్దానం చేసారు మాస్టరుగారు.

"నమస్కారమ్స్ మాస్టర్ సి.వి.వి. టు యువర్ లోటస్ ఫీట్".

## *కవర్ పేజీ కథనం*

భగవాన్ శ్రీకృష్ణుని చేతిలోని సుదర్శన చక్రము ప్రస్తుతపు యుగ పరివర్తన ప్రక్రియను (యుగ మార్పును) భగవంతుని అవతారతత్వము పనిచేస్తున్న మంచి కాలమును, యోగ సాధకులకు ఇప్పుడున్న అత్యంత అనుకూల పరిస్థితులను తెలియజేస్తోంది.

### *త్రిభంగ మురారి*

యోగ సాధన తత్వాల్ని సామాన్య జనానికి తెలియజేసే దృష్టితో శ్రీ కృష్ణభగవానుడి విగ్రహాన్ని ఋషులు ఎంత అందంగా రూపొందించారో మనం గమనించవచ్చు. భగవంతుడి చేతిలో షిల్లనగ్రోవి ఉంది. దానికి ఆరు చిల్లులున్నాయి. ఇవి షట్చక్రాలకు ప్రతీకలు. పైవేపు మరో చిల్లు ఉంది. అది

సహస్రారానికి ప్రతీక. ఆ పిల్లనగ్రోవిని గాలి ఊది మోగిస్తారు. ఈ షట్చక్రాల్లో అంతర్ముఖంగా ఉండే వాయు క్రియా రూపమయిన ప్రాణాయామానికి ఇది ప్రతీక. ఈ ప్రాణాయామం చేస్తూంటే కూటస్థుడి దర్శనం కలుగుతుంది. ఆయన తలకు అందమయిన నెమలి ఈక ఉంటుంది. ఈ నెమలి ఈక మీద కన్ను కూటస్థుడికి ప్రతీక. శ్రీకృష్ణ భగవానుడు త్రిభంగ మురారిగా నిలబడ్డాడు. ఈ త్రిభంగ రూపం (మూడు వంపులున్నది) జిహ్వ గ్రంథి, హృదయ గ్రంథి, మూలాధార గ్రంథి. అంటే వరసగా బ్రహ్మగ్రంథి, విష్ణుగ్రంథి, రుద్ర గ్రంథుల భేదనకు ప్రతీక. ఎడమ కాలి మీద పూర్తిగా బరువుమోపి, కుడికాలిని కొద్దిగా వంచి, వేళ్ళు ఆనించి నిలబడ్డ తీరు ఓంకార క్రియకు ప్రతీక. నిరాకారం. గుణాతీతమయినప్పటికీ కూడ భగవంతుడు త్రిగుణాత్మకుడూ, సగుణుడూ కూడా. ఇదే ఆయన త్రిభంగ రహస్యం.

## నిత్యజీవితంలో భగవద్గీత

(1992 సంవత్సరం సెప్టెంబరు నెలలో శ్రీశైల పుణ్య క్షేత్రము నందు నిర్వహింపబడిన గాయత్రీ శక్తి సాధన శిబిరములో మాష్టారు డా॥ ఎమ్. శ్రీ రామకృష్ణ గారిచే శ్రీ భగవద్గీతా శ్రద్ధాత్రయ విభాగ యోగముపై యివ్వబడిన ఉపన్యాసముల నుండి)

భగవద్గీతను గురించి అర్థం చేసుకోటానికి ముందు భగవంతుడు చెప్పేది చేసేందుకు సాహసాన్ని పెంపొందించుకోవాలి. మీకు ప్రతి కాంప్‌లో ఒక కథ చెప్తూ ఉంటాను. దక్షిణాఫ్రికాలో ఒక ఎలిమెంటరీ స్కూలు టీచరు పెద్దపులి వస్తే మీరు ఏంచేస్తారు అని పిల్లలను అడిగేడు. ఎవరూ మాట్లాడలేదు. లాస్ట్ బెంచ్‌లో ఒకడు లేచి మనమేంచేస్తాం సార్, చేసేదేదో అదే చేస్తుంది అన్నాడు. అలాగే భగవద్గీత చదవిన తర్వాత మనం చేసేది ఏమీలేదు. చేసేదేదో అతనే చేస్తాడు. అందుకనే 'నిమిత్త మాత్రం భవసవ్యసాచిన్ ద్రోణంచ భీష్మంచ జయద్రథంచ' వీరందరినీ నేను ముందే చంపేశాను. కాని అందులో ఎంత సైకిలాజికల్ ట్రీటుమెంటు యిస్తాడంటే అర్జునుడు భయపడేది ఈ నల్గురుతోనే. భీష్ముడికి యిచ్ఛా మృత్యువు ఉంది. కాబట్టి కృష్ణుడు, అర్జునుడు ఏమీచేయలేరు. రెండవవాడు కర్ణుడు, అతని దగ్గర ఒక అస్త్రము వుంది. ఆ అస్త్రముతో తాను చనిపోవుట ఖాయమని అర్జునునికి తెలుసు. జయద్రథునికి శివుడు యిచ్చిన వరం వుంది. తర్వాత ద్రోణుడు, గురువు, కుంభసంభవుడు.



ఈ నల్గురి గురించి చెప్పాడు కృష్ణుడు. మిగిలినవారి గురించి చెప్పడు. అంటే మీరు ఎవరికి భయపడతారో ఎవరిని ఎదుర్కొనలేరో వారిని నేను ముందే చంపేశాను. ఇక ప్రాబ్లమ్ ఏమిటి? ఇది మనకు వర్తిస్తుంది. ప్రతి సాధకునికి వర్తిస్తుంది. మనకున్న సమస్య భగవద్గీత దగ్గరకు వెళ్ళిన మరుక్షణం మాయమైపోతుంది. కానీ మనము దాన్ని మాయమైపోనివ్వాలి.

ఒక గ్రామం ఉంది. ఒక నది ఉంది. నదికి అవతల మరొక గ్రామం ఉంది. రెండు గ్రామాలలోని యువకులు పౌర్ణిమికి పోటీలు పెట్టుకుంటారు. ఒక గ్రామంలోని యువకులు ఇంకొక గ్రామంలో పందెంలో పాల్గొవటానికి హుషారుగా బయల్దేరారు పడవెక్కి. గబగబ తెడ్లు వేస్తున్నారు. ఫుల్ స్పీడ్‌లో వేస్తున్నారుగాని, నదిని దాటలేదు. త్రాగి ఉన్నందున అలసట తెలియలేదు. సూర్యోదయమైపోయింది. తీరా చూస్తే పడవ ఎక్కాక కట్టేసి యున్న త్రాడును విప్పడం మర్చిపోయారు. అలాగ ఒక్కోసారి మనము చిన్న తప్పు చేస్తాము. అదే సీక్రెట్ భగవద్గీతలో. ఏం చెప్పాడు యిక్కడ. నేను అందరినీ చంపేశాను. నీవు చేయవలసిన దేదీలేదు పేరు తెచ్చుకో అన్నాడు. అలాగే మనము భగవద్గీతను చదివినప్పుడు మన పనిని ఆయన చేస్తాడు. పేరు మనము తెచ్చుకుంటాము.ఇది బేసిక్ సీక్రెట్.

ఒకతను నెత్తిన మూట పెట్టుకుని రైలెక్కాడు. రైల్లోకూడ మూటను క్రిందకు దించడు. ప్రక్క వ్యక్తి ఎందుకయ్యా, అనవసరంగా మూటను మోస్తావు క్రిందపెట్టు అన్నాడు. దానికి అతను అసలే రైలు నా బరువును మోస్తున్నది పాపము, నా మూట బరువు కూడ ఎలా ఇచ్చేది అన్నాడు. సాధకులు చేసే తప్పు యిది. ఒకసారి గురువు వద్దకు వెళ్ళాక, అంతా ఆయన చేస్తాడు. మనం వదిలేయాలి. అలా వదిలేస్తేనే హాయి.

భగవద్గీతలో నెక్స్ట్ పాయింట్ ఇన్ డైరెక్ట్‌గా రహస్యంగా చెప్పింది ఏమిటంటే స్థూల, సూక్ష్మ, కారణశరీరాలు. మన గురువు గారు ఎప్పుడు వీటని.గురించి చెప్తూ వుంటారు. ఇవి 6 రకాలుగా లైన్ అప్ అవుతుంటాయి. ఆరు రకాలుగా లైన్ అప్ అవటమంటే, మన ఇంద్రియాలు 5 అంటాం. కాని, భగవద్గీతలో "మనః షష్ఠ ఇంద్రియాణి" అని వుంది. అంటే మనస్సు కూడ 6వ ఇంద్రియమని చెప్పింది. స్థూల శరీరంలో 6 ఇంద్రియాలు, సూక్ష్మ శరీరంలో 6 ఇంద్రియాలు, కారణ శరీరంలో 6 ఇంద్రియాలు మొత్తం 18. ఒక్కొక్క ఇంద్రియాన్ని ఏ విధంగా డెవలప్ చేసుకోవాలి అనేది ఒక్కొక్క అధ్యాయంలో చెప్పబడింది.

ఎలా డెవలప్ చేసుకోవాలి? చెవి ద్వారా వినాలి. ఎలా వినాలో మనకు తెలుసు. ఏ ఇంద్రియాన్ని ఎలా ఉపయోగించు కోవాలో తెలుసుకుంటే చాలు. స్పెషల్ ట్రైనింగ్ ఏమీ ఇవ్వక్కర్లేదు. మన పంచేంద్రియాలకు మనం ఏం ట్రైనింగ్ ఇచ్చాం. ఉదాహరణకు టి.వి. చూడాలంటే కళ్ళు ఉపయోగించు కుంటాము. పాటలు వినాలంటే చెవులు ఉపయోగిస్తాము. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలను ఎలాగైతే మనము సృష్టించుకొనక్కరలేదో ఇంద్రియాలనుకూడ సృష్టించుకోవలసిన పని లేదు. ఇవన్నీ మనకున్నాయని గుర్తుంచుకుంటేచాలు. 'స్మృతిర్లబ్ధ్వా' ఒక ప్రొఫెసరు గారు కళ్ళజోడు కోసం యిల్లంతా వెతికాడు. గోలపెట్టాడు. కాని ఆ జోడు ఆయన కళ్ళ మీదే ఉంది. Something like that. భగవద్గీతలో ఉన్న బ్యూటీయే అది. మనము ఏ సాధన చేయనవసరము లేదు. అలాయని గాయత్రీ సాధన మానకండి.

స్థూల జగత్తులో మనకు ఏదైనా ప్రాబ్లెమ్ వస్తే మొదటి ఆరు అధ్యాయాలు చదివితే పోతాయి. సూక్ష్మజగత్తులో ప్రాబ్లెమ్స్ 7వ అధ్యాయం నుండి 12 వరకు చదివితే పోతాయి. కారణ జగత్తులో ఏవైనా అనుమానాలుంటే 13 నుండి 18 వరకు చదివితే పోతాయి. ఇవి కాకుండా తురీయ స్థితి అని యింకొకటి ఉంది. అందులో ఉన్న 6అధ్యాయాలు తురీయావస్థలో ఉన్న అనుమానాల నివృత్తికి ఉపయోగపడతాయి. కాని మనమింకా ఆస్థితికి వెళ్ళలేదు. అంచేత అవి రిలీజ్ కాలేదు. ఎక్కడ రిలీజ్ అవుతాయనేది మనకు అప్రస్తుతం.

భగవద్గీతలో మనం జాగ్రత్తగా పేర్లు కనక చూస్తే విషాద యోగం. అంటే ప్రపంచంలో స్థూల జగత్తులో స్టార్టింగ్ పాయింట్ ఏడుపుతో మొదలవుతుంది. స్థూల జగత్తులో జీవితం విషాదంతో మొదలవుతుంది. అయ్యాక మళ్ళీ విషాదమే. ఎదుటివాడికి నాకంటే ఎక్కువ సంపాదన ఉంది. వాడికి రెండు టి.వి.లు ఉన్నాయి. అంతా విషాదమే. వాడికుంది నాకు లేదు. అక్కడ సాంఖ్యయోగం. వాడికి రెండిళ్లున్నాయి. నాకు ఒక ఇల్లే ఉంది.

గురువు గారు శిష్యుడింటికి వచ్చారు. శిష్యుడు విచారంగా కూర్చొని వున్నాడు. ఏం నాయనా దిగులుగా వున్నావు, మొన్ననే కదా క్రొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశావు అని అడిగారు. దానికి శిష్యుడిలా బదులు చెప్పాడు. మీకేం తెలుసులెండి నా బాధ. ఎదురుగా చూడండి రెండంతస్తుల మేడ, మనది ఒక అంతస్తే కదా. వాళ్ళది రెండంతస్తుల మేడ, ఎదుటి వాడికి వుంది నాకు లేదు అనేదాన్ని గురించి.



పాతంజలి చాలా బాగా చెప్పారు. వాళ్ళని గురించి ఎందుకు చెపుతున్నానంటే వాళ్ళు 5000 సంవత్సరాల క్రిందట ఒకేసారి జన్మించారు. పాతంజలి యోగసూత్రాలలో ఆయనేం చెప్పాడు అంటే తనకు జోళ్ళు లేవని బాధపడే వాణ్ణి. కాని ఒకసారి ఒక కాలు లేని కుంటివాణ్ణి చూశాక నాకు ఆ బాధ పోయింది. పోనీలే నాకు రెండు కాళ్ళున్నాయికదా అని ఆనందించాడు.

సరే ఇప్పుడు మనం సాంఖ్య యోగానికి వచ్చాం. సాంఖ్య యోగం ఎప్పుడైతే మొదలవుతుందో ఆటోమాటిక్‌గా కర్మ స్టార్ట్ అవుతుంది. మరి ఇల్లు కట్టాలంటే కర్మ చేయాల్సిందే కదా. 3వ అధ్యాయంలో కర్మయోగం మొదలవుతుంది. ఎప్పుడైతే మనం కర్మ మొదలెడతామో షార్ట్ కట్స్ దొరుకుతాయి. పని చెయ్యటం మొదలుపెట్టాక, ముందు మనకి షార్ట్ కట్స్ తెలియవు. అంటే కర్మ వల్ల జ్ఞానాన్ని పొందుతాం. అంచేత 4వది జ్ఞానయోగం. జ్ఞానం వచ్చాక కర్మ చెయ్యక్కరలేదు. ఉదాహరణకి స్విచ్ వేయగానే ఫేన్ తిరుగుతుంది. మనం విసురుకోకుండానే గాలి లభిస్తుంది. అంటే అక్కడ కర్మ సన్యాసం చేస్తున్నావు. అంటే 5వది కర్మ సన్యాస యోగం. ఈ స్థితిలో మనం ఏపని చేయకుండా స్థిమితంగా, సుఖంగా కూర్చుంటాము. అలా వుండటం వల్ల సాధన చేస్తాం. ఇది ధ్యాన యోగం. అంటే ఈ ఆరు అధ్యాయాల్లోని అన్ని పాయింట్లలోను స్థూల జగత్తులో కవరవుతాం.

మనం సాధన మొదలెట్టాక మనకు డౌట్స్ వస్తాయి. అపుడు మనం సూక్ష్మ జగత్తులో ప్రవేశిస్తాము. అంటే అక్కడ జ్ఞానం, విజ్ఞాన యోగం (7వ అధ్యాయం) మొదలవుతుంది. మనకెప్పుడైతే డౌట్స్ వస్తాయో అప్పుడు మన జ్ఞానానికి పదును పెట్టి విజ్ఞానాన్ని పెంచుకుంటాము. అంటే టెక్నాలజీ డెవలప్ అయింది. ఈనాటి ప్రపంచం టెక్నాలజీ డెవలప్ అయ్యేంత వరకూ వచ్చింది. ఆ తర్వాతివి మనకింకా అర్థం కావటం లేదు. అవి కేవలం భారతీయులకు భారతీయ ఋషులకు అర్థం అయింది. 8వ అధ్యాయం అక్షర బ్రహ్మయోగం. అక్షరాల ద్వారా శబ్దాల సృష్టి జరగటం. చాలా సృష్టి శబ్దం ద్వారానే జరుగుతుంది. దాన్ని మనం గమనించం. ఏదైనా ఒక విషయాన్ని కనుక్కోవాలి అంటే దాన్ని అక్షర రూపంలో పెట్టాలి. దీని ద్వారా క్రియేటివిటి జరుగుతుంది. సౌండ్ టెక్నాలజీ డెవలప్ అయ్యాక 9వ అధ్యాయం రాజవిద్య, రాజగుహ్యం మొదలవుతుంది. 'ర' అంటే అగ్ని. 'జ' అంటే పుట్టినది. అగ్ని నుండి ఈ ప్రపంచము ఎలా పుట్టిందీ అనే రహస్యము ఈ అధ్యాయాలలో ఉంటుంది. ఇది మీరు తెలుసుకునే

ప్రయత్నం చేస్తే చుట్టూరా ఉన్న ప్రపంచములోని విభూతి మీకు దర్శనమవుతుంది.

విభూతి అనగా మనకు తెలియని ఒక క్రొత్త విషయమని అర్ధం. ఇటువంటి క్రొత్త విషయాలు (విభూతులు) భగవంతుని వద్ద చాలా ఉంటాయి. దీనిని ఎలా తెలుసుకోవాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే విషయాలు గురించి విభూతి యోగము తెలుపుతుంది. ఇదంతా సాధకుడు ఎప్పుడైతే అర్ధము చేసుకుంటాడో అప్పటినుండి అతనికి విశ్వరూప దర్శనము మొదలవుతుంది. దర్శించిన వెంటనే భక్తి పుడుతుంది. అంతేకాని దర్శనానికి ముందు భక్తి రాదు. ఈ విరాట్ స్వరూపమును సాధకుడు దర్శించి ఎప్పుడైతే 'సరెండర్' అయిపోతాడో అక్కడ నుండి భక్తి యోగము మొదలవుతుంది.

ఆ తరువాత అతను కారణ శరీరములోనికి ప్రవేశిస్తాడు. వెంటనే క్షేత్రము, క్షేత్రజ్ఞుడు బోధ పడుతుంది. అంటే చేసేవాడు ఎవరు? చెయ్యనివాడు ఎవరు? ఈ విధముగా క్షేత్రము, క్షేత్రజ్ఞుడు ఎప్పుడైతే బోధపడుతుందో అప్పుడు ఈ సంపూర్ణ సృష్టికూడా అవగతమవుతుంది. ఈ సృష్టి 3 గుణాల మీద అధారపడి ఉంది. గుణత్రయ విభాగ యోగం. సాధకుడు కారణ జగత్తులోకి ప్రవేశించాలంటే సత్వ, రజస్తమో గుణాలను దాటాలి. అపుడు సాధకుడు గుణాతీతుడు అవుతాడు. ఈ స్థితికి వెళ్తేనే తప్ప పురుషోత్తమ ప్రాప్తి ఉండదు. పురుషోత్తమ ప్రాప్తి దేవతలకి, రాక్షసులకి ఎవరికైనా దొరకవచ్చు. భగవంతుడు రాక్షసులకి ప్రత్యక్షమయి వరాలిచ్చాడు. కాని వాళ్లు ఆ వరాల్ని దుర్వినియోగము చేసుకున్నారు. అందువలన మనము విచారించుకుని, దైవాసుర సంపద్విభాగ యోగము, ఏగుణములను పెంపొందించుకోవాలో నిర్ణయించుకోవాలి. దైవగుణములను పెంపొందించుకోవటానికే ప్రయత్నించాలి.

భగవద్గీతలో కృష్ణుడు ఒక బ్యూటిఫుల్ స్టేట్మెంట్ ఇస్తాడు. మీరు భగవద్గీతని చదువుతున్నారు అంటే మీకు దైవ గుణములు ఉన్నాయన్నమాట. కాబట్టి మనలో దైవ గుణములు ఉన్నాయి. కానీ లేనిది ఒక్కటే శ్రద్ధ. ఆ శ్రద్ధను గురించి 17వ అధ్యాయంలో శ్రద్ధాత్రయ విభాగ యోగములో ఉంటుంది. ఎప్పుడైతే సాధకుడు ఈ స్థితికి చేరుకుంటాడో అపుడు అతనికి మోక్షమంటే ఏమిటో అర్ధమవుతుంది. మోక్షమనేది లేదు అని తెలుసుకోగానే మోక్షసన్యాసమును చేస్తాడు. అంటే చివరి స్టేజ అయిన మోక్ష సన్యాస యోగమునకు సాధకుడు చేరుకుంటాడు.



మనము మొదట 6 అధ్యాయములు చెప్పుకున్నాము. భగవద్గీతను 3 భాగములుగా విభజించుకుని మొదటి 6 అధ్యాయములు గురించి చెప్పుకున్నాము. వీటిని 6 చక్రములుగా మనము భావించవచ్చు. కానీ కుండలినీని గురించి భగవద్గీతలో ఎక్కడా లేదు. కారణము, కుండలినీ శరీరానికి సంబంధించినది కాదు, మనస్సుకు సంబంధించినది. అంటే మనము 6 గుణములు డెవలప్ చేసుకోగలిగితే భగవద్గీత యొక్క పూర్తి లాభాన్ని పొందుతాము.

మొట్ట మొదట డెవలప్ చేసుకోవాల్సింది సహనం. ఇది మూలాధార చక్రానికి సంబంధించినది. మనము విత్తనము నాటగానే ఫలితాన్ని ఆశించము కదా! అటువంటి విత్తనము వంటిది మూలాధారము. ఈ సహనము డెవలప్ అయితే మృదుత్వము, కోమలత్వము పెరుగుతాయి. ఇది స్వాధిష్టాన చక్రమునకు సంబంధించినది. అంటే సాధకుడు మృదు భాషణమును పెంపొందింప జేసుకోవాలి.

ప్రస్తుతము ఉన్న లోపం ప్రజలలో సృజనాత్మక శక్తి. అంటే ఏదైనా సమస్య వచ్చినపుడు చాలా త్వరగా నిర్ణయము తీసుకోవాలి. ఇదే క్రియేటివిటీ. ఇది మణిపూరక చక్రానికి సంబంధించినది. తన దగ్గర ఉన్నదానిని అందరికీ పంచి పెట్టగలిగే గుణము డెవలప్ అయింది అంటే అనాహత చక్రము మేలుకొంటుంది. అంటే మనము మన దగ్గరున్న దానిని అందరికీ సమానముగా పంచి ఇచ్చే గుణాన్ని డెవలప్ చేసుకోవాలి.

తరువాత వాక్ శక్తిని దురుపయోగము చేసుకోరాదు. ఇది విశుద్ధి చక్రానికి సంబంధించినది. వివేకము కలిగి ఉండటము, ఈశ్వరీయ ఆజ్ఞలను పాటించటము ఆజ్ఞాచక్రానికి సంబంధించినది. ఈ గుణములను మనలో పెంపొందింప జేసుకుని భగవద్గీత యొక్క పూర్తి లాభాన్ని పొందుదాం.

## విశ్వ కుండలినీ మంథన

(1996 మే నెలలో వాడరేవు నందు (చీరాలకు దగ్గరలో) గాయత్రీ నవరాత్రులలో జరిగిన 9 రోజుల విశిష్ట సాధనా శిబిరము నందు మాస్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారిచే యివ్వబడిన అతి విశిష్టమైన యుగసాధన.)

(3 సార్లు ఓం కారము, గురు ధ్యానము, 4 సార్లు గాయత్రీ మంత్రము)

ప్రపంచంలో అనేక పదార్థాలు ఉన్నాయి. ఈ అనేక పదార్థాలలో ఫండమెంటల్‌గా నాశరహితమైనటువంటి 92 ఫండమెంటల్ పదార్థాలున్నాయి. వాటిని కెమిస్ట్రీలో ఎలిమెంట్స్ అంటాం, మూలకాలంటాం. ఇవి 92. ఈ 92 కూడ 92 రకాల కుండలినీ శక్తులకి బేసిస్. కుండలినీ కరణము అని మాథమేటిక్స్‌లో అంటూ ఉంటాం మనం. అంటే ఏంటన్నమాట కుండలినీ కరణం అంటే, బ్రాకెట్టులో పెట్టాం అన్నమాట. ఇటు వైపు ఒక బ్రాకెట్టు, ఇటువైపు ఒక బ్రాకెట్టు చేస్తే దానిని కుండలినీకరణం చేశాం అంటాం "( )" అంచేత కుండలినీ శక్తి అంటే అర్థం ఏమిటంటే ప్రపంచములో ఎన్ని రకాల పదార్థాలు ఉన్నాయో వేరువేరుగా, సముద్రపు ఒడ్డున భగవంతుడికి తెలియాలి ఎన్ని కోట్ల కోట్ల కోట్ల కోట్ల అణువులుంటాయో, ఇసుక రేణువులు. ప్రతీ ఇసుక రేణువు కూడ కుండలినీ కరణము చెందినటువంటి శక్తే. ప్రతీ మనిషి కూడ కుండలినీ కరణము చెందినటు వంటి శక్తే. ఈ స్తంబం ఉంది, ఆ స్తంబము కూడ కుండలినీ కరణము చెందినటువంటి శక్తే. జుట్టుంది, ఆ జుట్టు పీకితే, ఆ జుట్టు కూడా ప్రపంచములో సంవ్యాప్తమైనటువంటి శక్తి యొక్క కుండలినీకరణము యొక్క రూపము. ఈ భావము అర్థమౌతోంది కదా!

కుండలినీ శక్తి అంటే ఒక వస్తువును ఆ వస్తువుగానే ఉంచేటటువంటిశక్తి. కారం కారంగానే ఉంటుంది. కారంగా కుండలినీ కరణం చెందింది. హైడ్రోజన్ ఆటమ్స్ అన్ని కూడ హైడ్రోజన్‌లాగే ఉంటాయి. ఎంచేత? అందులో ఉన్నటువంటి ఆటమ్స్ అన్నీ కూడ హైడ్రోజన్‌లాగే కుండలినీ కరణం చెంది ఉంటాయి. బొగ్గు బొగ్గుగానే ఉంటుంది ఎప్పుడైనా సరే. ఈ కుండలినీ కరణము చెందినటువంటి శక్తి ప్రతీ పదార్థములోను గూడా ఎంత పరిమాణంలో ఉండాలో అంతే పరిమాణంలో ఉంటుంది, ఎక్కువ అవదు. తక్కువ అవదు. కాని మనిషి శరీరంలో ఈ కుండలినీ కరణము చెందినటు వంటి శక్తిని ఎంతైనా పెంచుకోగలడువాడు. మానవ శరీరంలో ఉన్నటువంటి ఒక, ఒకానొక అద్భుతమైనటువంటి ప్రక్రియ.

ఎలాంటి ప్రక్రియ, మన ఫ్యాన్ ఉంది, రెగ్యులేటర్ ఉంది. 5,4,3,2,1, అయిదు కాకుండా ఆరు ఉన్నాయనుకోండి, ఫ్యాన్ రెగ్యులేటర్‌కి. స్విచ్ 1లో చాలా తక్కువ స్పీడులో తిరుగుతుంది. 2లో ఎక్కువ స్పీడ్‌లో తిరుగుతుంది. 3లో ఇంకా ఎక్కువ స్పీడ్‌లో తిరుగుతుంది. 4లో ఇంకా ఎక్కువ స్పీడ్‌లో తిరుగుతుంది. 5 ఇంకా ఎక్కువ స్పీడ్‌లో తిరుగుతుంది. 6లో మాగ్జిమమ్



స్పీడ్‌లో తిరుగుతుంది. ఎందువల్ల, అక్కడ కూడా కుండలినీ కరణము చెందినటువంటి వైర్లే ఉంటాయి. గుండ్రంగా త్రిప్పి ఉంటాయి. ఆ వైర్ల సంఖ్య పెరుగుతున్న కొద్ది ఆ ఫ్యాన్ యొక్క స్పీడు పెరుగుతుంది. ఆ ఫ్యాన్‌లో వెళ్ళేటటువంటి ఎలక్ట్రిక్ శక్తిధార ఎక్కువవుతుంది. అలాగే మన శరీరంలో ఉన్నటువంటి 6 చక్రాలను మనం ఉపయోగించుకోవటం లేదు. అవంతా కూడ జీరోకి, ఒకటికి మధ్యనుంటాయన్న మాట. ఒకటి కూడ టచ్ అవవు. అన్నీ కూడ జస్ట్ ఆన్‌లో ఉంటాయి.

వాసన చూడగలుగుతున్నాం. కాని కుక్క మనకంటే చాలా ఎక్కువ వాసన పసిగట్టగలదు, అంటే ఆ డెప్త్‌కోసం. సౌండ్ ఉంది, మనం వినగలుగుతున్నాం. కాని కుక్క సైలెంట్ విజిల్ అని ఉంటుంది, మనకంటే ఎక్కువ డెసిబల్స్‌లో ఉన్నటువంటి సౌండ్‌ని వినగలదు. ఈ పాయింట్ క్లియర్‌గా అర్థమయిందా మీకు. ప్రపంచములో ప్రతీ పదార్థానికి ఎంతో కొంత నిర్ధారితమైనటువంటి శక్తి ఉంటుంది. బియ్యం ఉంది, ప్రతీ బియ్యపు గింజలోను ఎంతో కొంత నిర్ధారితమైనటువంటి శక్తి ఉంటుంది. 100 గ్రామ్స్ బియ్యం కనక మనం ఉడకేసుకు తింటే బహుశా 300 కేలరీస్ శక్తి వస్తుంది. అని సైంటిస్ట్స్ చెప్తున్నారు. అంటే ప్రతీ మెతుకులో కూడ ఎంతో కొంత శక్తి ఉంది. ఆ శక్తి అంతా కలిస్తే 100 గ్రామ్స్‌లోని శక్తి 300 కేలరీస్ అవుతుంది.

అలాగే మన శరీరంలో కూడ స్పీడ్ రెగ్యులేటర్స్‌గా 6 ఉన్నాయి. లీస్ట్ రెగ్యులేషన్ అంటే లీస్ట్ వైబ్రేషన్, అతి తక్కువ శక్తి కలగటం వాసన. పృధ్వీతత్వము చాలా తక్కువ శక్తి కలది. అంతకంటే ఎక్కువ శక్తి గలది జలతత్వము. అంత కంటే ఎక్కువ శక్తి గలది అగ్ని తత్వము. అంతకంటే ఎక్కువ శక్తి కలిగింది వాయుతత్వము. అంతకంటే ఎక్కువ శక్తి కలిగింది ఆకాశ తత్వము అంతకంటే ఎక్కు శక్తి కలిగింది మనస్సు. ఈ Gradationఅర్థం చేసుకోండి. ఈ Gradation అర్థమవుతే విశ్వకుండలినీ మంథన ఎలా చేయదలుచుకున్నారో గురుదేవులు అర్థమవుతుంది మనకి.

పృధ్వీతత్వము వాసనకి సంబంధించినటువంటి తత్వము. వాసన అంటే అర్థమేంటి? పదార్థం అక్కడ లేకపోయినా ఆ పదార్థము యొక్క మిగిలిన అనుభూతి. ఇంగువుంది. ఒక గుడ్డలో కట్టాం. ఇంగువ తీసేసుకుని వాడేశాం. గుడ్డలో ఏముంటుంది, ఇంగువ యొక్క వాసన ఉంటుంది. అర్థమయింది

కదా! సెంటు ఉంది గుడ్డలో ఏం మిగులుతోంది, సెంటు యొక్క వాసన మిగులుతోంది. అంటే ఏంటన్నమాట పృధ్వీతత్వమంటే రెసిడ్యూ, శేషము, భస్మము, అవశేషము. ఏదవుతే శేషమవుతుందో దాని యొక్క అవతారాన్ని ఏమని చెప్తాం మనం, శేషావతారమంటాం. అంచేత భగవంతుడు ఎప్పుడూ దేనిమీద పవళిస్తూ ఉంటాడు? శేషము మీద పవళిస్తూ ఉంటాడు. శేషావతారం మీద నిద్ర పోతూ ఉంటాడు. ఇప్పుడు ఈ వాసన దగ్గర్నుంచి మీరు మెల్లిగా ఎక్కడికెళ్ళాలి? పృధ్వీతత్వం నుంచి పైకి జలతత్వములోకి వెళ్ళాలి. జలతత్వములోకి వెళ్ళటమంటే ఏంటో అర్థం చేసుకోండి. చాలా మందికి ఈ సాధనలో ఉన్న షటిల్ పాయింట్ మీరు ఎక్కడ మిస్ అవుతారంటే ఇదంతా మనస్సు ద్వారా చేస్తున్నాం మనం. అంటే మనస్సే ఆకాశంగా మారుతుంది. ఆకాశము వాయువుగా మారుతుంది. వాయువు అగ్నిగా మారుతుంది. అగ్ని జలముగా మారుతుంది. జలము పదార్థంగా మారుతుంది.

ఈ ప్రక్రియ మీకు అర్థమవుతే కేవలము చేతులు త్రిప్పటం ద్వారా మీకు కావలసినటువంటి పదార్థాలను మీరు సృష్టించవచ్చు. కాని ప్రాసెస మీకు అర్థం అవ్వాలి. అదీ మీరు చేయబోతున్నది. కుండలినీ శక్తి, కుండలినీ జాగరణకి ఆధాత్మికవేత్తలు అంతప్రాముఖ్యత ఎందుకిచ్చారు అంటే అది చేయగలిగినవాడు ఏదైనా చేయగలడు. కాని ఏ విధంగా అవుతే డాక్టరీ కోర్సు మొదలెట్టిందగ్గర్నుంచి కంప్లీట్ డాక్టరు అవటానికి 6,7 ఏళ్ళు పడుతుందో, దీని మీద కూడ మీరు రోజుకి కొన్ని గంటలు ప్రయత్నం చేస్తూ మననం చేస్తూ ఉంటే, ఇలాంటి వ్యక్తుల సంఖ్య ప్రపంచంలో పెరుగుతే కుండలినీ అనేటటువంటి శక్తి భూమిమీద ఆవిర్భవిస్తుంది.

'విద్యుత్తు' కుండలినీ యొక్క పృధ్వీ స్వరూపం అనుకోండి, మేడమ్ బ్లావెట్స్కి 'సీక్రెట్ డాక్ట్రిన్'లో విద్యుత్తు కుండలినీ శక్తి యొక్క అతి తుచ్ఛమైనటువంటి ఎఫెక్ట్ అంటుంది. అంటే ఆ కుండలిని శక్తి ఎంత ఎఫెక్టివ్‌గా ఉంటుందో ఊహించుకోండి. అంటే విద్యుచ్ఛక్తి మూలాధార చక్రమవుతే, ఆ విద్యుచ్ఛక్తి యొక్క సహస్రారం ఎలా ఉంటుందో అది కుండలినీశక్తి. విద్యుచ్ఛక్తి, ఇప్పుడు మన శరీరంలో కొంత శక్తి ఉంటుంది కదా! ఆ కొంత శక్తి ఎలక్ట్రిక్ పవర్‌కి ఈక్వల్ అనుకుంటే మూలధారంలో ఉన్నటువంటి శక్తి, మన సహస్రారంలో ఉండేటటువంటి శక్తి కుండలినీ శక్తి అవుతుంది. విద్యుత్తు ఫిజకల్ మానిఫెస్టేషన్ కుండలినీ శక్తికి. ఇది చాలా జాగ్రత్తగా



మనస్సులో పెట్టుకోండి, ఇక సాధనలోకి వెళదాం. సాధనలోకి వెళ్ళినపుడు మీకు ఇంకాస్త పూర్తి అవగాహన ఏర్పడుతుంది.

దీనిని పంచీకరణము అని వేదాంతంలో చెప్తూ ఉంటారు. కాని పుస్తకాలు మాత్రం వాళ్ళు తిరగేస్తూంటారు. చివరికి భగవంతుడికి తెలియాలి ఏం పంచీకరణం అవుతోందో అక్కడ. కాని మన పంచీకరణలో, మనం చేసేటటువంటి పంచీకరణములో మనస్సుని అయిదు భాగాలుగా చేస్తున్నాం. పృథ్వీ, జలము, అగ్ని, వాయువు, ఆకాశము - మనస్సు ఈ అయిదుగా మారుతుంది. ఈ అయిదుగా మారినటువంటి మనస్సు స్టెప్ బై స్టెప్, స్టెప్ బై స్టెప్ మీరు క్రిందకు తీసుకురాగలిగితే అలాగే స్టెప్ బై స్టెప్ మీరు పైకి తీసుకెళుతుంటే ఆల్టర్‌నేటింగ్ కరెంటులాంటిది డెవలప్ అవుతుంది. ఆల్టర్ నేటింగ్ కరెంటు డెవలప్ అవదు. ఆల్టర్ నేటింగ్ కరెంటు లాంటిది డెవలప్ అవుతుంది. ఆ ఆల్టర్ నేటింగ్ కరెంట్‌నే మన ఋషులు 'ప్రాణ' అన్నారు.

ప్రాణ శక్తి, ప్రాణము అని మనం చెప్పుకుంటున్నామే అది వాయువు కాదు, ఆల్టర్ నేటింగ్ కరెంటు. ఇది దేనిమీద ఆధారపడి ఉంది. కుండలినీ శక్తి మీద ఆధారపడి ఉంది. ఇప్పుడు భౌతికమైనటువంటి ఆల్టర్‌నేషన్ వల్ల ఫిజకల్ ఎలక్ట్రిసిటీ వచ్చినట్లే, ప్రాణము యొక్క ఆల్టర్‌నేషన్ వల్ల కుండలినీ శక్తి ఏర్పడుతుంది. దీనిని సైక్లిక్ ప్రాసెస్‌లో పైకి క్రిందకి పైకి క్రిందికి మథింప చేయగలుగుతే, ఎక్కడో అక్కడ నేచర్‌లో ఉన్నటువంటి కుండలినీ ఫ్రీక్వెన్సీకి మీ ఫ్రీక్వెన్సీ కలుస్తుంది. ఆటోమాటిక్‌గా కొరిలేట్ అవుతుంది. మీరేం ప్రయత్నం చేయక్కర్లా. అది సహజంగా కొరిలేట్ అవుతుంది, నీరు ఎలాగైతే పల్లం వైపు వెళుతుందో, ప్రకృతిలో అన్నీ కూడా ఈ 5 స్థితులకి వైబ్రేట్ అవుతూ ఉంటాయి. పృధ్వీతత్వంలో అయినా ఉంటాయి. జలతత్వంలో అయినా ఉంటాయి. అగ్నితత్వంలో అయినా ఉంటాయి. వాయుతత్వంలో అయినా ఉంటాయి. ఆకాశతత్వంలో ఎలాగ నాచురల్‌గా ఉంటాయో, మీరు పై నుంచి క్రిందికి, క్రింద నుంచి పైకి మెల్లిగా అలాగ మథింప గలిగితే, మథించటంతోపాటు ఆ సెన్సేషన్స్ మీకు రావాలి.

విశ్వ దర్శనము, విశ్వరూపము, భగవద్గీతలో చెప్పినపుడు ఏం చెప్తాడు, దివ్యగంధాను లేపనం. దివ్యగంధము ఎక్కడ్నుంచి ఉత్పత్తి అవుతుంది? మీ మూలాధారము యొక్క లక్షణము, గంధము. అది కుండలినీ శక్తితో Merge అయినపుడు దివ్య-గంధానులేపనం - దివ్యమైనటువంటి వాసనలు, పాట్నా

దగ్గర ఒక బాబా ఉన్నారు. ఆయన కృష్ణుడు అవతారమని ప్రతీతి. గులాబ్ బాబా అని ఆయన పేరు. ఆయన శరీరంలోంచి ఎప్పుడూ కూడ గులాబీ వాసనలే వస్తూ ఉంటాయి. చాలామంది ఋషులు వాళ్ళ దగ్గర కూడ ముఖ్యంగా ఈ అవధూతలు ఉంటారు, వాళ్ళు ఎప్పుడూ స్నానం చేయరు. కాని మీరు చూసుంటారు. ఆ అవధూతల దగ్గర ఎప్పుడూ దుర్వాసన రాదు. మనం ఒక పూట ఎండాకాలం స్నానం చేయకపోతే అంతదూరంగా ఉంచుతాం. వాళ్ళ దగ్గర మరి వాసనలు, దుర్వాసనలు ఎప్పుడూ మీరు చూశారా, కాంతమ్మగారి దగ్గర అక్కడా? చూడలేదుగా, దివ్యగంధాను లేపనం. అనులేపనం చేసినట్లు శరీరమంతా. మూలాధార చక్రం దగ్గఱ కనక ఆ కుండలినీ శక్తి ప్రస్ఫుటమవుతే ముందు సువాసనలు వెదజల్లుతాయి. సత్యసాయి, షిర్డిసాయి వాళ్ళ దగ్గర కూడ ఆ అనుభూతి చాలా మంది పొంది ఉంటారు. భజనలు చేస్తూ ఉన్నప్పుడు అప్పుడూ కూడ ఆ వాసనలు వెదజల్లబడుతున్నది, మూలాధార చక్రం యొక్క కుండలినీ టచ్ వచ్చినపుడు వస్తూ ఉంటుంది. ఆ టచ్ పోయినపుడు పోతూఉంటుంది. సముద్రపు అలలులాగ ముందు.

ఇంకాస్త పైకి వెళితే దివ్యమైనటువంటి స్పర్శ. ఇదంతా గూడ మీరు ఇవాళో రేపో ఎప్పుడైనా భగవద్గీతలో ఏకాదశోధ్యాయం చదువుతే విశ్వకుండలినీ జాగరణ గురించే చెప్పారక్కడ. దివ్యమైనటువంటి స్పర్శ. గురువు యొక్క స్పర్శ మీరు ఫీల్ అవుతారు ఫిజికల్‌గా.

మూడోదేమవుతుంది, ఇంక అగ్ని ఏం చేస్తుందీ మీరే చెప్పొచ్చు, ఇంక ఏం చేస్తుందో అది. దివ్యమైనటువంటి రూపము. ప్రతీచోటా ఆ భగవంతుడే కనిపిస్తాడు. వాసుదేవస్సర్వమితి. అరవిందో, వివేకానంద గొంతుకు వింటాడు. జైల్లో ఉన్నాడు. ఇంక ఉరిశిక్ష తప్పదు అనుకున్నారు. ఉరిశిక్ష పడుతుందనే ఇంక భగవద్గీత చదవటం మొదలెట్టాడు. కొన్ని శ్లోకాలు అర్థం కాలేదు. అరవిందో లాంటి రేషనలిస్ట్ ఎక్కడా ఉండడు. చదవలేదతను ఇండియన్ ఫిలాసఫీ అదీ కూడ. అతనికి డౌట్ వచ్చింది. వాసుదేవస్సర్వమితి అన్నిట్లోనూ ఆ వాసుదేవుడే ఉన్నాడు. ఆ రూపాన్నే చూడగలగటం ఎలా సంభవమది? పిచ్చికి పరాకాష్ఠ అన్నాడు, హిందూ Religion మొదట్లో. అలీపూర్ జైల్లో ఉన్నప్పుడు. What nonsense he says అన్ని చోట్లా వాసుదేవుడు కన్పించటమా అన్నాడు. వివేకానంద గొంతుకు విన్పించి ఒక సాధన చెప్పిందట. ఆ సాధన అక్కడ వివరించలేదు. మీరు ఊహించవచ్చు ఆ సాధన ఏమిటో ఇప్పుడు.



ఆ సాధన, ఆయన జైల్లో ఉన్నాడు. చావు తథ్యం, చేసేదేదో బాగానే చేద్దాం అనుకున్నాడు. సీరియస్‌గా చేశాడు. మూడు రోజులు, మూడు రాత్రులు. ఆ జైలు ఊచల్లో శ్రీకృష్ణుడు, జైలర్లో శ్రీకృష్ణుడు, కోర్టుకి తీసుకెళ్తారు కదా అది రిమాండరో ఏదో అంటారు. తీసుకెళ్ళి ఏదో చెప్పి వస్తూంటారు. జడ్జిలో శ్రీకృష్ణుడు. జడ్జి వెనకాతల నించొన్నవారిలో శ్రీకృష్ణుడు. చూస్తున్న మనుష్యుల్లో శ్రీకృష్ణుడు. అన్ని చోట్లా శ్రీకృష్ణుడే కనిపించాడు. అప్పుడనుకొన్నాడు There is something in Yoga నాకే కనక జీవితం ఉంటే ఖచ్చితంగా నేను నా జీవితాన్ని అంతటిని కూడ భారతీయ ఆధ్యాత్మికత కోసం, రీసెర్చి కోసం స్పెండ్ చేస్తాను అని నిర్ణయించుకున్న తర్వాత పెక్యులియర్‌గా అతనితోబాటు పట్టుబడిన మిగతావారికి ఉరిశిక్ష పడింది. ఈయన మాత్రం తప్పించుకున్నాడు. తప్పించుకున్న తర్వాత ఒక Speech ఇచ్చారు. ఉత్తరపారా స్పీచ్ అని, ఉత్తరపారా యేనా? 'కారాగృహే...' ఉత్తరపారా స్పీచ్ అని చెప్పి ఈ అనుభవం గురించి చెప్తాడు. ఎందుకు తను ఇలా మారబోతున్నాడో. తమాషా ఏంటంటే అది కూడా 1910-11 సంవత్సరమే. అక్కడేం జరుగుతుంది. దివ్య దర్శనం. అన్ని చోట్లా కూడ అదే కుండలినీ శక్తి కన్పిస్తుంది. దివ్యదర్శనం.

ఇంకాస్త పైకి హృదయంలోకి వెళితే ఏమొస్తుంది? దివ్య స్పర్శ. ఇంకాస్త పైకెళితే కంఠం దగ్గర దివ్యమైనటువంటి వాక్కు విన్పిస్తుంది. దాన్నే గాంధీ గారు Inner Voice అనేవారు. రకరకాల పేర్లతో మనుష్యులు పిలుస్తారు. దాన్ని గురువు యొక్క వాక్కనో, Inner Voice అనో, ఏదో ఒక పేరుతో స్వామి వివేకానంద Voice. అంచేత ఇది మీకు దీని వల్ల వచ్చే లాభం. సింపుల్‌గా కనిపిస్తుందీ ఎక్సర్‌సైజ్. కాని ఐన్‌స్టీన్ దగ్గరికి కొంత మంది పత్రికా విలేకరులు వెళ్ళి మేం చాలా గొప్ప రీసెర్చి చేశాం అని ఎలా తెలుస్తుంది అని అడిగారు. అంటే అతను చెప్పాడు. If it is simple, it is great అన్నాడు. మీరు కనిపెట్టినటువంటి సిద్ధాంతం కాని, మీరు కనిపెట్టినటువంటి సమ్ థియరీ అది సింపుల్‌గా ఉంటే చాలా గ్రేట్. కాంప్లెక్స్‌గా ఉంటే కన్‌ఫ్యూజన్. అంతే, అంత కంటే ఇంకేం లేదు.

అంచేత సింపుల్‌గా ఉంది కదా అని నిర్లక్ష్యం చేయకుండా, మీరు గంటలు, గంటలు దీన్ని చేయగలుగుతే, రాత్రిళ్ళు పూట ముఖ్యంగా, పడుకునే ముందర సాయంత్రం ఆరు, ఆరున్నరకి భోజనాలు చేసేసి లేకపోతే టిఫినే తీసుకుంటూ ఒక 5, 6 నెలలు మీరు దీని మీదకనక కాలం వెచ్చించ

గలిగితే ఎవరికి వాళ్ళు ఇండివిడ్యువల్‌గా, ఎవరి సాధన వారిదే. చెప్పలేం ఏమవుతుందో, ఈ 4, 5 సంవత్సరాల్లో ఏ విధమైనటువంటి రిజల్ట్సు వస్తాయో మనం చెప్పలేం. అంచేత మొదలెడదాం సాధన. కాని సాధన బ్యాక్‌గ్రౌండ్ అర్థమయిందికదా. ఎందుకు దీన్ని విశ్వకుండలినీ మంథన అన్నామో! ప్రపంచమంతా వ్యాపిస్తారు మీరు.

కళ్ళు మూసుకోండి. కళ్ళు మూసుకునే ముందు ఇంకొక మాట అర్థం చేసుకోండి. బయట నుంచి ఊపిరి లోపలికి వెళ్ళినపుడు శ్వాసగా మారుతుంది. అక్కడ్నుంచి విశుద్ధి చక్రం దగ్గరగా వచ్చినపుడు 'వాక్కు'గా మారుతుంది. మనో, వాక్కు. ఇంక ఇక్కడి కందే కిందకి దిగితే ఇంక చేతితో శరీరం చేసేటటువంటి పనుల్లోకి దిగుతాం. ఇది ఉత్తినే ఒక సిద్ధాంతంలా గుర్తుంచుకోండి. మీరు ఈ సాధనలో నిష్ణాతులు అయ్యారు అనే దానికి నిదర్శనం ఏంటి అంటే, మీ శ్వాస మీ మనస్సుగా మారటం అనేది మీ కళ్ళ ముందే కన్పిస్తుంది. మీరు స్పష్టంగా చూస్తారు. ఇది మనస్సు. ఇది శ్వాస. ఇది శ్వాస. ఇది మనస్సు అని వేరు చేయగలుగుతారు. అప్పటి వరకూ గూడా సాధన మీరు కంటిన్యూ చేస్తూ ఉండటమే. ఆ తరువాత సాధన తెలీదు మనకి. అప్పుడు ఏ గురువో వచ్చి చెప్తాడు. అంత వరకు వెళ్ళాలి కదా మనము. అర్థమయింది కదా!

నడుం నిటారుగా ఉంచుకోండి. నడుము మీద ఈ 6 చక్రాల పొజిషన్స్ మీకు స్పష్టంగా అవగాహన అయిందో, లేదో, ఇంకొకసారి చెప్తాను. మూలాధారము, పృథ్వీతత్వము. మనం ఇలా మఠం వేసుకు కూర్చున్నాం కదా! కరెక్టుగా ఏ పార్టు అవుతే, వెన్నుపూస పార్టు నేలమీద ఆనుతుందో, ఆ పార్టు మూలాధారం. లొకేషన్, ఇలా మీరు వెనక్కి వాలొచ్చు. తెలియకపోతే. ఇలా ముందుకు వంగితే స్పష్టంగా ఉండదు. ఇలా కొంచెం వెనక్కి ఉంటే వెన్నుపూస చివరి భాగం, భూమికి నొక్కబడతాం. దానికి కరెక్టుగా ఒక అంగుళం పైన స్వాధిష్ఠానం, జలతత్వం, రుచి. కరెక్టుగా బొడ్డుకి వెనకాతల వెన్నుపూస మీద మణిపూరకము, అగ్ని తత్వము. స్వరూపము. హృదయానికి దగ్గరగా వెన్నుపూస పాయింట్ చూసుకుని దానికి వెనకాతల. హృదయ చక్రము అంటాం కాని, కరెక్టుగా అది హృదయచక్రంతో సంబంధం లేదు దానికి. హృదయానికి దగ్గరగా వెన్నుపూస మీద, అది అనాహతం. కొంచెం తేడా అయినా పర్వా లేదు, ఎలాగు అదే సెట్ రైట్ చేసుకుంటుంది. విశుద్ధి,



కంఠానికి ఎగ్జాట్‌గా వెనకాతల. ఆజ్ఞ, ఇక్కడ కొంచెం బొడిపిలా ఉంటుంది. కొంత మందికి ఉండొచ్చు. కొంత మందికి ఉండదు. ఉంటే సరే ఆ బొడిపి దగ్గర. ఏమంటారు దాన్ని? దానికేదో పేరుంది. ఆఁ ముచ్చల గుంట. అక్కడ పైన ఆజ్ఞాచక్రం.

సహస్రారంతో మనకి పనిలేదు ప్రస్తుతం. సహస్రారం దగ్గర గురువు యొక్క పాదాలు ఉంటాయి. శఠగోపం పెట్టినపుడు మీరు చూసుంటారు. దాని పైన పాదుకలే వేసి ఉంటాయి. ఈ మధ్య రెండు, మూడు గుళ్ళల్లో విచిత్రమైన ఆకృతులు చూశాను. అది ఎవరికి తోచినట్లు వాళ్ళు మార్చటం వల్ల వచ్చే ప్రమాదం. గురువు పాదాలే సహస్రారం. అంచేత కళ్ళు మూసుకోండి.

ఇదిగో సుమారు ఇక్కడ ఒకసారి నా వైపు చూడండి. ఇదిగో సుమారు ఆ ప్రాంతాల్లో (శిరస్సు పైన సుమారు 4 అంగుళాలు) గురువు యొక్క ఆ పాదాలను ఊహించుకోండి. మీ కిష్టమైన గురువు పాదాలు. కళ్ళు మూసేసుకోండి. గురువు పాదాలను చూస్తూ ఉండండి. అంటే కళ్ళు ఇలా పైకి వెళ్ళతాయి. ఇక్కడ చూడాలి కదా! అంచేత ఇక్కడ చూడండి. ఒకసారి ఆర్తితో ప్రేమగా గురుస్మరణ చేసి సాధన మొదలెడదాం. ఇంక కళ్ళెవరూ తెరవకండి.

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురువేనమః

ఆజ్ఞాచక్రం దగ్గర మీరు శ్వాస పీలుస్తూ, వదులుతూ ఉండండి. డీప్ బ్రీతింగ్ చేయాల్సిన పని ఏమీ లేదు. మనస్సుతోనే ఈ సాధన అంతా చేస్తాం. మీ శ్వాస మీ ఇష్టం వచ్చినట్లు పీల్చుకోండి. నడుం తిన్నగా ఉంచుకోండి ప్రస్తుతం. ఆజ్ఞాచక్రం దగ్గర ఒక తెల్లటి బిందువు. అదే మన మనస్సు, దాన్ని స్పష్టంగా ఊహించండి. ముక్కులోంచి శ్వాస వెళుతోంది. ఆజ్ఞాచక్రం దగ్గర మనస్సుగా మారుతోంది. అదే భావన చేసుకుంటూ ఉండండి. శ్వాసను మార్చటానికి ప్రయత్నం చేయకండి. ఎక్కువ పీల్చ వద్దు. తక్కువ పీల్చ వద్దు. నాచురల్‌గా ఉండండి. శ్వాస లోపలికెళుతున్నపుడు మీ ఆజ్ఞాచక్రం దగ్గర తెల్లటి బిందువు. విసిన కర్ర పెట్టి బూడిదపై ఉన్నటువంటి నిప్పురవ్వ మీద విసిరితే, బూడిద ఎగిరిపోయి నిప్పురవ్వ ఎలా ప్రకాశిస్తుందో మీరు శ్వాస పీల్చినపుడు, ప్రకాశవంతమౌతున్నట్టు భావన.

భావన ఏకాగ్రతతో చేయండి. ఎక్కడా టెన్షన్ తెచ్చుకోకండి. రిలాక్స్‌డ్‌గా ఉండండి. ఏ అనుభూతి వచ్చినా, జరగనివ్వండి దాన్ని. కళ్ళు తెరవకండసలు. గాలి లోపలి కెళుతోంది. ఆజ్ఞాచక్రం దగ్గర తెల్లటి బిందువు. చాలా రిలాక్స్‌డ్‌గా ఉంచండి. చేతులు, చేతి వేళ్ళు. ముఖం మీద ఉన్నటువంటి కండరాలు. కనుబొమ్మల మధ్య, ఎక్కడా టెన్షన్ వద్దు. చాలా రిలాక్స్‌డ్‌గా ఉంచండి. గాలి లోపలి కెళుతోంది.

ఇంక మెల్లిగా వెన్నుపూస మీంచి ఆ బిందువును క్రిందకి జార్చండి. తెల్లటి బిందువు వెన్నుపూస మధ్యభాగం నుంచి దాన్నే సుషుమ్న అంటాం, క్రిందకి జారుతోంది, కంఠము వద్ద, వెన్నుపూస మీద 16 దళాల నీలి వర్ణపు చక్రము లేక పద్మము. తొందరవద్దు, స్ట్రెయినవ్వొద్దు. కంఠము వద్ద నీలివర్ణపు పద్మము. 16 దళాలు. ఏకాగ్రత అవసరం. మనస్సు విశుద్ధి చక్రం మీద, అంతా మర్చిపోండి. మీరొక్కరే ఉన్నారంతే ఇక్కడ. ఆ తెల్లటి బిందువు పద్మము మధ్యలో ఉంది. చుట్టూ నీలివర్ణపు దళాలు. ఆ తెల్లటి బిందువు మన గైడ్‌లైన్, మనస్సు. అలా ఏకాగ్రతతో విశుద్ధిచక్రము నుంచి వచ్చే శబ్ద ధ్వని తరంగాలు ఏవైనా పట్టుకోగలరేమో ట్రై చేయండి. స్ట్రెయిన్ అవ్వొద్దు. మీ చెవులే, బాహ్య కర్ణేంద్రియం బదులు అంతర్ కర్ణేంద్రియం ద్వారా విశుద్ధి చక్రము నుంచి ఏర్పడే శబ్దతరంగాలు ఏవైనా ఉంటే పట్టుకోండి. ఖచ్చితంగా ఏదో ఒకటి విన్పిస్తుంది మీకు చాలా లైట్‌గా అయినా. కాని స్ట్రెయిన్ అవ్వకండి. ట్రై చేయండి. నేను ఒక్కొక్క చక్రం దగ్గఱ మిమ్మల్ని 15, 16 సెకన్లు ఉంచుతున్నాన్నేను. సూక్ష్మ కర్ణేంద్రియ జాగరణ.

అలాగే సుషుమ్న అంటే వెన్నుపూస మధ్య భాగము నుంచి ఆ తెల్లటి బిందువుని క్రిందకి జారనివ్వండి. అనాహత చక్రము, ఆకుపచ్చ రంగు. 12 దళాలు, మూడు సార్లు మనస్సులో నాతో పాటే మంత్రాన్ని ఉచ్చారణ చేయండి. ఓం నమో భగవతే వాసుదేవాయ. ఓం నమో భగవతే వాసుదేవాయ. అరవిందో కూడ ఈ చక్రాన్ని పట్టుకునే వాసుదేవస్సర్వమితి అనేటటువంటి భావన తెల్పుకోగలిగేడు. బాహ్య స్పర్శ కాకుండా లోపలినుంచి ఒక స్పర్శ మీకు తగులుతుంది. ఆ లోపలి నుంచి ఆ పులకింత, తమాషా అనుభూతి, దివ్యస్పర్శ అనుభూతి చెందటానికి ప్రయత్నించండి. 12 దళాలు, ఆకుపచ్చ రంగు. ఎక్కడా స్ట్రెయిన్ అవ్వకండి. మామూలుగా చూడండి అంతే. కళ్ళ తెరుచుకుని ఎలా చూస్తామో, కళ్ళు మూసుకుని వెన్నుపూస మీద చూడటానికి



ప్రయత్నం చేస్తున్నాం మనం. ఎక్కడా స్ట్రెయినవ్వొద్దు.

ఆకుపచ్చని ఆ 12 దళాల మధ్యనున్నటువంటి తెల్లని బిందువుని క్రిందకి దింపండి. మణిపూరక చక్రము, నాభి చక్రము. పసుపు పచ్చని 10 దళాలు. దివ్య స్వరూపాలు. 7 రకాలైనటువంటి సూపర్ హ్యూమన్ బీయింగ్స్ ఉన్నాయని చెప్తూఉంటారు మన శాస్త్రాలలో, గంధర్వులు, యక్షులు, కిన్నెరులు, పురుషులు, సిద్ధులు. ఇలాంటి వాళ్ళతో దర్శనం చేయగలం. ఏమీ కంగారుపడకండి మొదటిసారి కన్పించకపోయినా. స్విచ్ ఆన్ చేస్తే కన్పించి తీరాలి. ఆ తెల్లని బిందువుని కనుక, మనస్సనే బిందువును మీరు అక్కడ జార్చగలుగుతే ఆటోమాటిక్‌గా దివ్య దర్శనం వస్తుంది. తెల్లని బిందువుగా మనస్సుని చూడండి. మణిపూరక చక్రము దగ్గర 10 దళాల పసుపు పచ్చని కమలము. ఏకాగ్రత వెన్నుపూస మీద, నాభి చక్రము. రిలాక్స్‌డ్‌గా చూడండి.

ఇంకాస్త క్రిందకి దిగుతాం మనం. ఆ తెల్లని బిందువుని. స్వాధిష్ఠాన చక్రము, కాషాయరంగు 6 దళాలు. అద్భుతమైనటువంటి రుచి. ఇది వరకు ఎప్పుడు మీరు రుచి చూడనటువంటి రుచులన్నీ కూడ నాలిక మీద స్రవిస్తాయి. దివ్యమైనటువంటి రుచులు మీకు స్రవిస్తాయి. మధురలో కృష్ణభక్తుడొకతను రాధా కృష్ణుల లీలలను చూస్తూ, కృష్ణుడికి రాధ తాంబూలం అందిస్తున్న దృశ్యం చూస్తున్నాడు. చూస్తూ ఉంటే ఇతని మనస్సులో కూడ ఆ తాంబూలం తింటే ఎలా ఉంటుంది అని అన్పించిందట. కృష్ణుడు, కేవలము మనస్సుతో చేసేటటువంటి ఊహలే. కాని ఒక క్రమ పద్ధతిలో వైజ్ఞానిక పద్ధతిలో జరుగుతున్నటువంటి ఊహ. స్వాధిష్ఠాన చక్రము దగ్గర కాషాయ రంగుగల 6 చక్రాలు.

తిన్నగా వచ్చేయండి పృథ్వీతత్వానికి, మూలాధారము, ఎరుపు రంగుగల 4 దళాలు. దివ్యమైనటువంటి గంధము, వాసనలు. మెల్లిగా కళ్ళు తెరవండి.

కావాలనే ఆపుచేయించాన్నేను. A.C. current develop కానివ్వలేదు. పై నుండి క్రిందకొచ్చారు. మళ్ళీ క్రింద నుంచి పైకి వెళ్ళండి. పై నుంచి క్రిందకి రండి. ఇదే ప్రాసెస్. ఒక సెకండు మూలాధారంలో ఉండి మళ్ళా పైకెక్కండి. మళ్ళా పైకెక్కండి. అలాగ ఆజ్ఞాచక్రము వరకు వెళ్ళండి. మళ్ళా ఆజ్ఞాచక్రము నుండి క్రిందకి రండి. ఇంక ఇదే ప్రాసెస్. ఆ ప్రాసెస్ స్టార్టింగ్ చేసేటప్పుడు

Initiationలో ఇలా చెప్తాం. ముందు మీకు లోపలికి వెళ్ళాలి కదా ఆ ప్రాసెస్. ఆ కనెక్షను ఇచ్చేశాక గురువు పాదుకలతో, ఇంక క్రింద నించి మొదలుపెడతారు.

ఎప్పుడు మీరు ఈ సాధన స్టార్ట్ చేసినా క్రింద నుంచే స్టార్ట్ చెయ్యండి. క్రిందనే ఎండ్ చేయండి. కాని Initiation లాగా గురువు పాదుకలతో స్టార్ట్ చేశాం. మరి ఆ విశ్వకుండలినీ జాగరణ మీరు, నేను ఏం చేస్తాం? ఆ గురువేదైనా అనుగ్రహిస్తే క్రిందకి దిగుతుంది అది, అంచేత గురువు అనుగ్రహం నుంచి వస్తోంది కనక ఆజ్ఞాచక్రం నుంచి మొదలెట్టాం.

(సాధకుని ప్రశ్నకు జవాబుగా, రికార్డింగ్ అంతరాయం వలన ప్రశ్న ఇవ్వలేకపోతున్నాము) మీ ఇష్టం అది. కండిషన్స్ ఏం లేవు. ఆ క్షణంలో ఆ చక్రము దగ్గర ఉన్నప్పుడు ఆ దివ్యగంధము, దివ్యరుచి, దివ్యరూపము, దివ్య స్పర్శ, దివ్యశ్రవణము, మనస్సులో లీనమయిపోవటం ఆజ్ఞాచక్రము. మళ్ళా క్రిందకి రావటము.

ఏ అనుభూతులు ఎలా వస్తాయి? మీ ఇష్టం అది. చెప్పలేమది. చాలా తమాషాగా ఉంటుంది కాని Safest Exercise ఇది. మన అంతట మనం ఏదైనా పిచ్చి పనులు చేసుకుంటే తప్ప, సేఫెస్ట్ అసలు. నాకు తెలిసిన అనేక ఆధ్యాత్మిక సాధనల్లో, మంత్ర జపం కంటే కూడ ఇది చాలా సేఫ్. ఎంచేతంటే ఏ క్షణంలో అయినా మీరు మానెయ్యొచ్చు దాన్ని. మీకు ఎప్పుడైనా ఓవర్ డోస్ అయినట్టు అన్పించినా, వద్దులే అన్పించినా లేచి పోవచ్చు. కాని లేచి పోయేటప్పుడు ఒకటి గుర్తుంచుకోండి. మూలాధారంలోకి వెళ్ళిపోండి, అప్పుడే లేవండి. కాని ఒక వేళ మీరు మర్చిపోయి లేచిపోయినా ఏం అవదు. ప్రకృతే మూలాధారంలోకి తీసుకెళ్ళిపోతుంది.

స్వస్తి

## ఎల్లప్పుడు భార్యని గౌరవించుము

చాలా మంది తాము భార్యలకంటె గొప్పవారమని భావించి గాని లేదా నిర్లక్ష్యముతోగాని తమ భార్యలతో మర్యాదగా ప్రవర్తించుట అనావశ్యకమని తలంతురు. కాని ఇది ఒక పెద్ద తప్పు. తమ దాంపత్య జీవితమును సఫలము చేయదలచినవారు ఎల్లప్పుడు తమ భార్యలపట్ల గౌరవముగా వ్యవహరించ వలెను, వారితో సంభాషించవలెను. వారిపట్ల కఠినముగ ప్రవర్తించువారు,



తమ్ము ఆశ్రయించినవారిని తిరస్కరించువారు, వారిని అవమానించువారు శీలము లేనివారు. మనస్సులో వారి భార్యలు వారిని దుష్ట రాక్షసతుల్యులుగా భావింతురు, స్త్రీని కొట్టవలయునను ఆలోచనను మనస్సులోనికి రానీయవద్దు. ఆమెను తమ ఆచరణతోను, ప్రవర్తనతోను, ప్రేమతోను నిండిన సంబోధనతో సంతృప్తిపరచవలెను.

భార్య యొక్క భావనలను కాపాడుట, ఆమె గుణములను ఆదరించుట, ఆమె శీలమును, లజ్జను, నడవడిని ప్రశంసించుట మధుర సంబంధముల మూలరహస్యము. భార్య మీ జీవిత సహచరి. మీ సత్ప్రవర్తనతో ఆమెను తృప్తిపరచుడు.

భార్య భర్తకు ప్రాణము, పురుషుని అర్ధాంగిని, భార్య కంటె మించిన మిత్రుడు మరొకడు లేడు. భార్య ధర్మము, అర్థము, కామము అను మూడు ఫలములను ఇచ్చునట్టిది. భార్య సంసార సాగరమును దాటుటలో గొప్ప సహాయకారిణి అగును. ఏ ముఖముతో మీరు ఆమెను తిరస్కరింతురు.

ఆమెతో మధురముగ మాట్లాడండి. మీ ముఖమున మధుర మందహాస ముండవలెను. హృదయములో నిష్కపటమగు ప్రేమ ఉండవలెను. మాటలలో నమ్రత, మార్దవము, సారళ్యము, ప్రేమ ఉండవలెను. స్త్రీలలో "అహము" చాలా తీక్షణముగా ఉండుననియు, వారు స్వాభిమానులనియు, ఆత్మాభిమానులనియు జ్ఞాపకముంచుకొనవలెను. ఏ మాత్రము అసభ్యత కనబడినను కోపించి, మిమ్ము ఏవగించుకొందురు. ఆమె చిన్న చిన్న కోరికలను లేదా ఆజ్ఞలను తిరస్కరించుట గాని, అవమానించుటగాని కూడదు. ఈ విషయమున చాల జాగ్రత్తగా ఉండవలెను. చిన్న చిన్న కానుకలకు సంతోషించి మీకు దాస్యము చేయుటకు సిద్ధమగు స్త్రీకి మీరు అనుకూలముగా ఉండవలెను. అందువలన భార్యను ఆదరించవలెను. ఆమె విషయమున అవమాన సూచకములగు ఏ విధమగు మాటలను నోటి నుండి వెలువరించరాదు. ఎదుట ఉన్నను, లేకపోయినను ఆమెను పరిహసించరాదు.

## ప్రజ్ఞా పురాణం

### (కర్మయోగి ప్రకరణం నుండి)

సమయ సంతులనాన్ని పాటించక పోవటంవల్ల మానవుడు సోమరిగా మారి ధూర్తుడిగా పరివర్తన చెందుతాడు. మానసిక జడత్వం, సోమరితనం ఈ

రెండింటిపట్ల అప్రమత్తంగా ఉండి, వీటి బారిని పడకుండా వ్యక్తి తనను తాను కాపాడుకోవటానికి ఏకైక మార్గంగా కాలనియమాన్ని పాటించి తీరాలి.

శారీరకంగా శక్తి ఉండి శరీర శ్రమను ఎగవేసేవారిని మానసిక జడుడు అని నిర్ధారించటం జరిగింది. మనకు అతి సమీపంగా ఉంటూ జీవన సంపదను క్షీణింప చేస్తూ కాలదేవత యొక్క అవహేళనకు గురిచేసే రెండు శత్రువులు ఎవరంటే సోమరితనం - మానసిక జడత్వమే. కాలనియమాన్ని పాటించక పోవటమే ఈ రెండు శత్రువుల ఉద్భవానికి మూల కారణంగా పేర్కొనబడింది.

సమయం యొక్క సదుపయోగం, సునిశ్చితమైన శ్రమ, నియమపాలన ఈ రెండింటి ద్వారానే సాధ్యమవుతుంది.

**కథ 26 :** "సోమరితనం" అనేది ఏకైక సంతానం కాదు. దానికి సోదరులు సోదరీమణులు అనేక మంది ఉన్నారు.

ఒకసారి సైతాన్‌కి సన్యసించాలనిపించింది. తన సమస్త సంపదను అమ్మి వేయనారంభించేడు. గుంపులు గుంపులుగా జనం వచ్చి బజారులో సైతాన్ అమ్ముతున్న వస్తువులను కొనసాగేరు. అవిశ్వాసం, ఈర్ష్య, కృతఘ్నత, భోగలాలస, హడావుడి, చాడీలు, రగిలే క్రోధం, విషయాశక్తి, తప్పుదారి పట్టించటం ఈ వస్తువులు ప్రజలను బాగా ఆకర్షించేయి. ఎంత ధర అందే అంత ధర చెల్లించి యధేచ్ఛగా కొనసాగేరు. చూస్తూ ఉండగా సైతాన్ వద్ద వస్తువులన్నీ అమ్మి వేయబడ్డాయి. ఒక్క వస్తువుని మాత్రం సైతాన్ అమ్మకుండా దాచి పెట్టుకొంటాడు. ఎంత ధర చెల్లించినా దీనిని మాత్రం అమ్మననీ, ఒక వేళ సన్యాసంలో తన మనసు లగ్నం కాని పక్షంలో తిరిగి వచ్చి ఈ ఒక్క వస్తువుతోను అమ్మినవన్నీ కొనగల విలువైనది ఈ వస్తువనీ తెలియ జేస్తాడు. కుతూహలంతో కొందరు ఆ వస్తువు పేరు ఏమిటని ప్రశ్నించగా 'సోమరితనం' అంటూ సైతాన్ గర్వంగా తెలియ జేస్తాతు.

> *సాధన, జ్ఞానం, ధనం, వైభవం, గుణకర్మ రూపాల్లో మానవునకు తన తండ్రియైన పరమాత్మ ద్వారా లభించినవి ఏవీ కూడా దాచి పెట్టకుండా నిరంతరం పంచుతూ ఉండాలి. శ్రేష్ఠుడు కావటానికి మొదటి షరతు ఇదే.*
>
> *- పండిత శ్రీరామశర్మ ఆచార్య*



# విజ్ఞాపన

## పరిజనులకు నమస్కారములు,

ప్రస్తుతము మీ చేతులలో ఉన్న 7వ సంచికతో బాటు గత 6 సంచికలలోను, పూజ్య గురుదేవులు పండిత శ్రీ రామశర్మ ఆచార్య గారి ద్వారా అందివ్వబడిన ప్రస్తుతపు మానవసమాజపు సమస్యల యొక్క విశ్లేషణ. వాటి నివారణోపాయాలు, మానవజాతి యొక్క లక్ష్యములపై వ్యాసాలు. మరియు వీటిని సాధించటానికి భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానం అందిస్తున్నటువంటి వివిధ సాధనా విధానాలు మాష్టారు, డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి ద్వారా అందజేయబడ్డాయి. ఇవి సులభమైన రీతిలో ఉండటమే కాకుండా సామాన్య మానవుడు కూడా నేడున్న సామాజిక పరిస్థితులలో ఆలోచించటానికి, ఆచరించటానికి వీలుగా ఉన్న విషయాన్ని మీరు గమనించి ఉంటారు. కాబట్టి ఈ విధమైన సాహిత్యాన్ని వ్యక్తి, వ్యక్తికి ముఖ్యంగా యువతరానికి అందించటం వలన మన భారతీయ సంస్కృతి యొక్క గొప్పతనాన్ని వారు అనుభూతి చెందటంతోపాటు నేడున్న అవాంఛనీయ పరిస్థితులను రూపుమాపటానికి తోడ్పడేటట్లు చేస్తుంది. కావున ఈ సాహిత్యమును మీ కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు, పరిచయస్తులకు అందజేయవలసినదిగా వినమ్రతతో కోరుకుంటున్నాం. కేవలము ఇంకొక రెండు సంవత్సరాలలో విశ్వవ్యాప్తము కాబోవుచున్న భారతీయ సంస్కృతి దిగ్విజయయాత్రలో పాలుపంచుకొనవలసినదిగా మిమ్ములను కోరుకొను చున్నాము. ఆధ్యాత్మిక చమత్కారాల దృష్టితో కాకపోయినా, నేడున్న ప్రచార, ప్రసార సౌకర్యాలను దృష్టిలో పెట్టుకున్నా మన ప్రయత్నాలు గురుసత్తా (గురువులందరూ) నిర్దేశిస్తున్నటువంటి బాటలో సాగితే ఇది వాస్తవదూరం కాదు అనే విషయాన్ని గమనించవచ్చు. ఇప్పటికైనా మన ఆత్మన్యూనతాభావాన్ని వదలిపెట్టి ముందుకు కదులుదాం. మనందరము కలసి రోజుకు ఒక గంట సమయదానాన్ని, ఒక రూపాయి అంశదానాన్ని ఇందుకు కేటాయించగలిగితే మన లక్ష్యాన్ని (భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయటం) చాలా వరకు సాధించగలం. ఈ దిశలో అందరినీ ఆలోచింపజేయవలసినదిగా కోరుకుంటున్నాము.